హైదరాబాదు ఎడిషన్

HYDERABAD EDITION

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

ఉదయం • హైదరాబాదు • మంగళవారం 21-12-1976

THE ANDHRA PATRIKA
Regd No H/HD 231
Licenced to Post Without Prepayment

సంపుటం : 63
సంచిక : 256
పుటలు : 8
వెల : 30 పైసలు

మీకుటుంబ ఆరోగ్య రక్షణి
ఏమ సైద్యవిధానాలు అవే పత్రికలలో 500 రోగాలుకు రోగ లక్షణాలు, వాటి నివారణకు, ఇంగ్లీషు, ఆయుర్వేద, ప్రకృతి, మూలిక, హోమియోపాథి ఇను 5 విధానాల మందులు, అర్థం అనుభవంగల డాక్టర్లు చివరించారు. మందులు తయారుచేయుటకు తేనెపట్టు యిట్టోపారికి అల్లం, జీలకర్ర, వెల్లుల్లి, మిరియాలు, యింగువలాంటి వాటితో పోలులు కయం చేసుకొని పద్ధతులు మీరు వివరించారు. గృహస్థులకు, ఇదుద్యోగులకు ఉపయోగం ఇతిమీ వస్తువులు పోలు కంగారు పడకుండా మీ ఇంట్లో 5 పెద్దబాట్లు ఉన్నట్లుగా రక్షణ ఇస్తుంది దీని ఉపయోగం తెలుసుకోవడానికి మీ పుస్తకం ధర రూ. 20, లియ్యా వెంటనే వ్రాసి పెట్టండి కాపీ వారి తగ్గింపు ధరలోనూ 15, లభించబడుతుంది. ఈ తగ్గింపు పుస్తకాలు ఉన్నంతవరకే. మీ పుస్తకం కాపీకు దేశసేవ ప్రచురణలు, 5/3 ఆర్టీ, పంజాగుట్ట కాలనీ, హైదరాబాద - 4. లి. వెంటనే వ్రాయండి!

ఆంధ్రసచిత్రవారపత్రిక
ప్రతి శుక్రవారం
గొప్ప సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది.
తప్పక చదవండి!

ఐదు చిన్న నీటి పథకాల ద్వారా మరో 45 వేల ఎకరాలకు నీరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 21 : వచ్చే జూన్‌లో 5 కొత్త మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి కావడం ద్వారా 45 వేల ఎకరాలకు నీటి వసతి లభిస్తుంది.

మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు సోమవారం ఉదయం సచివాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ జూన్ నాటికి అందలాము (శ్రీకాకుళం జిల్లా) కోనాము (విశాఖజిల్లా) పెద్దవాగు (ఖమ్మం జిల్లా) కుబుపూరు కాల్వ విస్తరణ, (నెల్లూరు జిల్లా) గండిపాలెం కాల్వ (నెల్లూరు జిల్లా) పూర్తి అవుతాయని ఈ మధ్యతరహా ప్రాజెక్టుల నిర్మాణానికి దాదాపు రు. 9 కోట్లు ఖర్చు అయిందని తెల్పారు.

1977 డిసెంబరు నాటికి మరో 4 మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి కాగలదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో గత ఏడాది 6, వర్తమాన సంవత్సరంలో 14 మధ్యతరహా నీటిపారుదల కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. వచ్చే ఏడాది బడ్జెట్‌లో మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులకు రు. 18 కోట్లకు తగ్గకుండా నిధులు కేటాయించడం జరుగుతుందని శ్రీ కృష్ణమూర్తినాయుడు తెలియజేశారు.

శ్రీకాకుళం జిల్లాలో నంశధార ప్రాజెక్టు ఎడమ కాల్వ నుండి వచ్చే జూన్‌లో 50 వేల ఎకరాల ఆయకట్టుకు నీటిపారుదల వసతి కలిగించబడుతుందని మంత్రి చెప్పారు. నంశధార ప్రాజెక్టు ప్రథమదశ 1979 జూన్‌కు పూర్తి కాగలదని ఆయన అన్నారు. తొలి దశ పూర్తి అయ్యేనాటికి 150 వేల ఎకరాలకు నీటివసతి లభిస్తుంది. 1978 జూన్‌లో మరో 50 వేల ఎకరాలకు నీటివసతి లభించగలదని ఆయన వివరించారు. నంశధార ప్రాజెక్టు తొలి దశ పూర్తి చేయడానికి రు. 20 కోట్లు ఖర్చు కాగలదని అంచనా. ఈ ప్రాజెక్టుకు వచ్చే ఏడాది రు. 5 కోట్లు కేటాయించనున్నట్లు శ్రీ కృష్ణమూర్తి నాయుడు తెల్పారు.

గోదావరి కాఫర్ డామ్

ధవళేశ్వరం వద్ద గోదావరిపై కాఫర్ డాము నిర్మాణం ఈనెల 25వ తేదీకి పూర్తి కాగలదని మంత్రి చెప్పారు. గోదావరి ఆనకట్టకు గత ఆగస్టులో పడిన గండి పూడ్చి వేసే కార్యక్రమం 2, 3 నెలలో పూర్తి అవుతుందని ఆయన అన్నారు. జూన్ నాటికి గోదావరి బరాజ్ ధవళేశ్వరం పాయ పూర్తి చేయడానికి ముమ్మరంగా పని జరగడానికి వీలుగా, గండి పూడ్చే పని వీరికగా చేస్తున్నట్లు ఆయన చెప్పారు. గండి పూడ్చే కార్యక్రమం వల్ల నీరు నిలిచిపోయి, బరాజ్ నిర్మాణానికి అంతరాయం కలుగుతుందని, అందువల్ల గండి పని ఆలస్యం చేస్తున్నట్లు శ్రీ కృష్ణమూర్తినాయుడు వివరించారు.

కాఫర్ డాము 3, 4 లోజల్ పూర్తి అవుతున్నందున, గోదావరి పశ్చిమ, సెంట్రల్ డెల్టాలకు రెండవ పంటకు నిరాటంకంగా నీరు సరఫరాకు ఎట్టి ఇబ్బంది లేదని మంత్రి అన్నారు.

గోదావరి తూర్పు డెల్టాలో కాల్వలకు మరమ్మతు జరుగుతోందని మంత్రి చెప్పారు. తూర్పు డెల్టాలో మాత్రం రెండవ పంట వుండదని, మంచినీటి సరఫరా తీర్చడానికు మాత్రం నీరు యివ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు. పశ్చిమ, సెంట్రల్ డెల్టాలకు మాత్రం రెండవ పంట సీజన్ మిరి లోజ వరకు నీటి సరఫరా జరుగుతుందని ఆయన సోమవారం ఛెప్పారు.

గోదావరి పశ్చిమ, సెంట్రల్ డెల్టాల్లో నామూలుగా 3—6 లక్షల ఎకరాలకు రెండవ పంటకు నీటిసరఫరా జరిగేదని, ఈ ఏడాది లక్షనరం 130 వేల ఎకరాలకు నీటిసరఫరా చేస్తున్నట్లు, శ్రీ కృష్ణమూర్తినాయుడు వివరించారు.

రాష్ట్రంలో పూర్తిగా గోవధ నిషేధిస్తూ ఆర్డినెన్స్

హైదరాబాద్, డిశంబరు 21 : 1976వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధం, పశువుల పరిరక్షణ ఆర్డినెన్సును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసింది. ఈ ఆర్డినెన్సు ఈనెల 19వ తేదీనుండి అమలులోకి వచ్చింది.

రాష్ట్రంలో గోవులు, అవుదూడలు, గేదె దూడల వధ పూర్తిగా నిషేధం, పాడికి, సంతతికి, లాగుడుకు లేక వ్యవసాయ ప్రయోజనాలకు ఉత్పాదక పైన నిషయాలకు పనికివచ్చే కొన్ని యితర పశువుల పరిరక్షణ లూ ఆర్డినెన్సులోని ప్రధానాంశాలు. ఈ ఆర్డినెన్సును అనుసరించి ఆవులు, పెయ్యలు, అవుదూడలు, గేదె దూడల వధను పూర్తిగా నిషేధించారు.

ఆర్డినెన్సు (4) ఎ. సెక్షన్ క్రింద ఆయా ప్రాంతాలకు నియమితులైన అర్హత గల అధికారులనుండి ఆయా జంతువులకు సంబంధించి వ్రాతమూలక పైన సర్టిఫికేటు పొందకుండా ఏ వ్యక్తీ ఎద్దు, కోడెదూడ, దున్నలు, గేదెలను వధకు యివ్వరాదు. వధించ చేయరాదు.

ఈ ఆర్డినెన్సును అనుసరించి యిటువంటి నేరాలు వ్యాయ విచారణ జరిపి, శిక్షించ దగ్గవి. ఈ నేరాలు చేసిన వారికి ఆరు నెలల వరకు జైలు శిక్ష గాని, రు. 1000—ల మేరకు జరిమానా గాని, రెండూగానీ విధించవచ్చు.

వెనుకబడిన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి పరిశ్రమల స్థాపన: శ్రీ పయి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 21 : ప్రాంతీయ అసమానతలను తొలగించడంలోను, వెనుకబడిన ప్రాంతాలలో క్రమానుగతమైన అభివృద్ధి సాధించడంలోను చెప్పుకోతగిన ప్రగతిని సాధించలేదని, కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పయి సోమవారం సాయంత్రం ఇక్కడ పేర్కొన్నారు.

'ఎడ్మి స్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి ఆఫ్ ఇండియా' 10వ వ్యవస్థాపక దినోత్సవంలో శ్రీ పయి ప్రసంగిస్తూ, గ్రామీణ ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఛప్పుడూ వ్యూహం రూపొందించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల పురోభివృద్ధికి చిన్న తరహా, కుటీర, గ్రామీణ పరిశ్రమల స్థాపన దోహదం చేయగలదని ఆయన వివరించారు.

తొలుత ఎడ్మిన్‌స్ట్రేటివ్ స్టాఫ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. పి. సేన్ స్వాగతం చెప్పారు.

శ్రీ పయి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ 5వ ప్రణాళిక మిగిలిన రెండు సంవత్సరాల్లో ప్రభుత్వరంగం పరిశ్రమల్లో రు. 20 వేల కోట్లు పెట్టుబడి పెట్టాలని సంకల్పించినట్లు తెల్పారు. పొదుపు, పెట్టుబడులు పెంచడానికి సకల చర్యలు తీసుకోవాలని, ఇటీవల గౌహతిలో జరిగిన వి. ద. సి. సి. సమావేశం గట్టిగా కోరిందని ఆయన వివరించారు.

ప్రతి 6 నెలలకు ఒక మేనేజ్ తర్మల్ కేంద్రం నెలకొల్పాలని సంతుకు అమిత వ్యయం అవుతుందని, అలాగే బొంబే హైలో చమురు ఉత్పత్తులను, జరుటకు సరఫరా చేసే గొట్టపు లైనుల నిర్మాణానికి రు. 600 కోట్లు ఖర్చు కాగలదని శ్రీ పయి వివరించారు. గృహ నిర్మాణాన్ని కూడా పరిశ్రమవలె భారీ ఎత్తున చేపట్టవలసిన అవసరం కలదని ఆయన వక్కాణించారు.

మనం నెలకొల్పదలచిన ఆర్థిక, సాంఘిక వ్యవస్థకు అనుగుణంగా ఈ సందర్భంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు నిర్వహించవలసిన పాత్ర గురుతరమైనదని శ్రీ పయి పేర్కొన్నారు. ప్రైవేట్‌రంగం ప్రభుత్వ ధానాలు, జాతీయ ప్రాధాన్యతల నమనరించి నడుచుకోవాలని ఆయన ఉద్బోధించారు.

గ్రామీణ సర్వతోముఖాభివృద్ధి గురించి శ్రీ పయి ప్రస్తావించి, రోళ్లు, నూనె, టుకలు, పెంకులు, గృహనిర్మాణానికి వలసిన ముడి వస్తువుల, పడ్డంగం, లోక్ పరిశ్రమ ఉత్పత్తి మొదలైన కార్యక్రమాలు, భాది, గ్రామోద్యోగ సంస్థ సహకారంతో వెంటనే చేపట్టాలని ఆయన సూచించారు. ఈ విషయంలో తాత్సారం తగదని ఆయన హెచ్చరించారు. అయితే వివిధ పథకాల ద్వారా నడుచు ఈ గ్రామీణ పరిశ్రమలు ఆధునిక రీతులో చేపట్టబడాలని ఆయన కోరారు.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రస్తుతం వ్యవసాయ ప్రాధాన్యతమైన పరిశ్రమలను అభివృద్ధి పరచి, పటిష్టం చేయడమేగాక సుసంపన్నమైన వస్తువుల ఉత్పత్తి కూడా వికేంద్రీకరణ జరగాలని, వాటి ఉత్పత్తిని కూడా గ్రామాలకు తరలించాలి ఆయన అన్నారు. అల్పాదాయ వర్గాల కొనుగోలు శక్తిని పెంచేవిధంగా ఉపాధి సౌకర్యాలను విస్తృతంగా కల్పించాలని ఆయన చెప్పారు.

బలహీనవర్గ పరిశ్రమలు రూపజమాన్యాయ గట్టి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఆ యా పరిశ్రమలలో ధనం దుర్వినియోగం చేసే పాలక వర్గం చేసే పాలకవర్గం డైరెక్టర్లు, అధ్యక్షులను తొలగించి, వారిస్థానే కొత్త వారిని నియమించడానికి వీలుగా, పరిశ్రమల అభివృద్ధి, క్రమబద్ధం చట్టాన్ని సవరించాలని యోచిస్తున్నట్లు శ్రీ పయి వెల్లడించారు.

పారిశ్రామికోత్పత్తిలో ఛప్పుడు అభివృద్ధి నమోదవుతున్న పలితాలు 1977—78 లో కూడా కొనసాగగలవని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు. వర్తమాన సంవత్సరంలో పారిశ్రామిక ఉత్పత్తులలో 9 నుండి 10 శాతం పెరుగుదల వుండగలదని అంచనా వేస్తున్నట్లు, ఆయన తెల్పారు.

నీళ్లగాబులో పడి చిన్నారి పాప దుర్మరణం

మిర్యాలగూడ, డిసెంబరు 21: చేతులు కడుక్కోవడానికి నీళ్ళ గాబు దగ్గరికి వెళ్ళిన ఒక చిన్నారి పాపలు గాబులో పడి ప్రాణాలు విడిచిన విషాద సంఘటన ఒకటి ఇక్కడ జరిగింది.

ఈ పాప వల్లూరు మూడు సంవత్సరాలు. పేరు సుల్తానా బేగం. స్థానిక వాగార్జున డిగ్రీ కాలేజ్‌లో ఆర్టిస్టుగా పని చేస్తున్న ఎం.డి. యూసఫ్ కుమార్తె.

పాపకు అన్నం తినిపించి మూతి, చేతులు కడుక్కుర్మన్ని తల్లిదండ్రులు నీళ్ళ గాబు దగ్గరికి పంపించారు. పాప అలవాటు ప్రకారం గాబు దగ్గరికి వెళ్లింది. అలవాటే అందులో లోతుగా నీళ్ళు వింటుగా లేవు. చాలా అడుగున్నాయి. నీళ్ళు అందక కాళ్ళు ఎత్తి పెట్టి లోపలి కంటూ వారిని చూసింది. అంతే. కాళ్ళు జారిపోయి తల గాబులో పడింది. నీళ్లలో పూడిపోయి కన్నుమూసింది.

ప్రాణాలు పోయిన తర్వాత తల్లిదండ్రులు పోగుపడ్డారు. న. వి.

చిన్న రైతులకు సహకార పరపతి: షానవాజ్ సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 21 : సమాజంలో బలహీనవర్గాల ముఖ్యంగా చిన్నరైతుల పరపతి అవసరాలు తీర్చడంలో సహకార రంగం తమ వ్యవసాయ సన్నద్ధం గావించాలని వ్యవసాయశాఖ సహాయమంత్రి షానవాజ్ ఖాన్ సోమవారం ఇక్కడ చెప్పారు.

సహకార వ్యవసాయ పరపతి గురించిన సమావేశం ప్రారంభిస్తూ, సహకార రంగంలో లభించే సౌలభ్యాలను న్యాయంగా పేద రైతులకు వారి ఆధీనంలో వున్న భూమిని బట్టి ఒక విస్తృత ప్రకారం పంపిణీ చేయాలని సూచించారు. జాతీయ సహకార యూనియన్ ఈ సమావేశం ఏర్పాటు చేసింది.

"పెద్దరైతులతో పోస్తే చిన్నరైతులకు పంపిణీ అయిన సహకార నిధులు చాలా కొద్ది శాతమేనని రిజర్వు బాంకు పరిశీలనలో తేలింది. సన్నధారణ తీసుకోడానికి ఎడల ధనం— పేద స్వాధీనాన్ని లగ్గించడం సాధ్యం కాదు. 1975 లో రాష్ట్ర మంత్రులు చేసిన సిఫార్సుల మేరకు పెక్కు రాష్ట్రాలు శాసనాలు చేశాయి. రైతులందరూ విధిగా పాలకవర్గ సంఘాలలో చేరేట్లు చూడడం జరిగింది. నిగిలిన రాష్ట్రాలు కూడా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఇట్టి శాసనాలు చేయగలవని ఆశిస్తాను.

"72 వేల సహకార సంఘాలు పటిష్టం గావించబడినవి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రైతులు అవసరాలను అధిగమించే స్థితిలో వుంటాయి. గ్రామీణ ఋణ భారం తొలగింపు చాలా అవసరం. ఈ విషయంలో ఇతర ఆధారాలు పారదర్శిపోయినందున సహకార వ్యవస్థ ఈ పరపతి రంగంలో ప్రవేశించి తోటును పూడ్చాలి."

భారతీయ మహిళా క్రికెట్ జట్టుకు 4వ విజయం

పాల్‌మర్‌స్టన్‌నార్త్ (న్యూజిలాండ్), డిసెంబరు 21: ఈ దేశంలో పర్యటిస్తున్న భారత మహిళల క్రికెట్‌జట్టు, మానాటు—హోస్ జలసంధి నమిష్ట జట్టును 50 పరుగుల వ్యాపారీ వోడించింది. దీనితో భారతజట్టుకు వ్యాన్ విజయం లభించింది.

స్కోరు వివరాలు: భారత్ (222 పరుగులు: శాంత రంగస్వామి 77, ఛబ్బనీకం 40 పరుగులు, మానాటర్—హోస్ జలసంధి జట్టు. 102 పరుగులు (శాంతరంగస్వామి 41. శాంతరంగస్వామి 3 వికెట్లకు 24 పరుగులు.)

వాతావరణం

హైదరాబాదు డిసెంబర్ 21: నగరంలో నిన్నటి వాతావరణ వివరాలు

గరిష్ఠ ఉష్ణోగ్రత	27	డి.
కనిష్ఠ ఉష్ణోగ్రత	15	డి.
గాలిలో తేమ	46	శాతం

భూముల దురాక్రమణ: భూస్వాములకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు హెచ్చరిక

మహబూబ్‌నగర్, డిశంబరు 21: లక్షమంగా అక్రమించుకున్న భూముల నుంచి భూస్వాములను తొలగించడానికి 'సైస్' నిబంధనలు ఉపయోగించడానికి ప్రభుత్వం వెనుకాడదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు హెచ్చరించారు. అచ్చం పేటలో బలహీన వర్గాల వారు, చిన్నసన్నకారురైతుల సమావేశంలో సోమవారనాడు ప్రసంగిస్తూ ఆయన ఈ హెచ్చరిక చేశారు.

అలా భూస్వాములు ఖాళీ చేసిన భూములను భూములు లేని పేదలకు కేటాయిస్తాం అన్నారాయన. పేదవారిని సంపన్నుల భూస్వాములు పీడించడం, బెదిరించడం, ముందు సహించబోము. అలాంటి ఫిర్యాదులేవైనా వస్తే వాటినిగురించి కలక్టరు, పోలీసు సూపరింటెండెంటు లాంటి వారు స్వయంగా విచారించాలే గాని, క్రింది అధికారులకు ఆ పని అప్పగించరాదని ప్రభుత్వం ఇటీవల ఉత్తరువులు జారీ చేసిందని ఆయన చెప్పారు.

అదనపు పోలీసు సూపరింటెండెంటు ఆధ్వర్యంలో ఇలాంటి కేసుల పరిశీలనకు స్వయంగా ముఖ్యమంత్రి సెంట్రల్లో పని చేసే ప్రత్యేక పోలీసు బృందం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియ చేశారు.

పేదరికాన్ని తొలగించడమే 20 అంశాల ఆర్థిక కార్యక్రమం లక్ష్యం. దీని ప్రయోజనాలు గుడిసెవాసులకు లభించాలని ప్రభుత్వ పట్టాదారులో కృషి చేస్తోంది. ఈ కార్యక్రమం అమలు సమీక్షించేందుకు జిల్లాకొక సంస్థాన్ని ఒకమంత్రి అధ్యక్షతన ఏర్పాటైంది అన్నారాయన.

మహబూబ్ నగర్ జిల్లాలో సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం అమలుకు అన్ని విధాలా కృషి జరుగుతోంది అని అన్నారు. జిల్లాలో పేదలకు 1.55 లక్షల బంజరు భూమిని పంపిణీ చేసినందుకు ఆయన సంతృప్తి వెల్లడించారు. వాణిజ్య బాంకులు, ఇతర సంస్థలు తెప్పే ఋణాలతో ఈభూమి అంతా సాగులోకి రావాలని కోరారు.

హరిజన సంక్షేమ శాఖమంత్రి శ్రీ సి. మహేంద్రనాథ్ సమావేశానికి అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ చెంచు, ఎరుకల, లంబాడీ, వడ్డెర కులాలవారిని షెడ్యూలు జాతుల జాబితాలో చేర్చవలసిని అర్థించారు. జిల్లాలో బలహీన వర్గాల సమున్నతరణకు కాంక్రీట్ పథకం అమలు జరుపాలన్నారు. అచ్చం పేటలో పాలశీతలీకరణ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు.

ప్రారంభంలో ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ బి. దామోదర రెడ్డి ముఖ్యమంత్రికి స్వాగత పత్రం సమర్పించారు. శ్రీయుతులు కె. సుబ్రమణ్యం నాయుడు, ఎం. రామదేవ్‌రెడ్డి, పి. హనుమంతరావు, ఎం. బి. గౌతమ్, శాసన సభ్యులు ఎస్. నరసప్ప, కె. రంగదాసు కూడా మాట్లాడారు. శ్రీ ఎం. గోపాల రెడ్డి వందన సమర్పణ చేశారు.

అంతకుముందు ముఖ్యమంత్రి 33—11 కె. వి. సబ్‌స్టేషన్ ప్రారంభించారు. మార్కెటింగ్ యార్డులో రైతుల విశ్రాంతి గృహానికి శంకుస్థాపన చేశారు. బలహీన వర్గాలకు స్టేట్‌బాంక్ ఆఫ్ హైదరాబాదు సమకూర్చిన రు. 65, 500లను పంపిణీ చేశారు.

వ్యవసాయ పరికరాల స్థాయిని పెంచాలి: ఉపరాష్ట్రపతి శ్రీ జత్తి సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 21 : గ్రామీణ వార్తాపత్రికలు, సేద్యపు విషయాల పత్రికలు రైతులకు బాగా ఉపయోగపడేట్టు చూడవలసిన బాధ్యత ఉన్నదని ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జత్తి విజ్ఞప్తి చేశారు.

దేశంలో ప్రచురింపబడుతున్న సేద్యపు విషయాల పత్రికల సెక్రటరీలతో రైతుల కొరకు వ్రాయబడే సాంకేతిక విషయాలను సమర్థంగా వ్రాయడంలో నైపుణ్యం కొరవడుతున్నదని ఆయన తెల్పారు.

రైతులలో పాలం పనులకు సంబంధించిన విజ్ఞానాన్ని విస్తృతమైన స్థాయిలో వ్యాపింపజేయడం, సేద్యపు విషయాల పత్రికా రచనను అభివృద్ధి పరచడం అనే ద్వివిధ వ్యూహాన్ని రూపొందించుకోవాలని ఆయన సూచించారు. సేద్యపుసమాచారాన్ని అందజేసే జర్నలిస్టులకు ఉద్దేశించబడిన ఎరు రోజుల జాతీయ వర్క్‌షాపుకు ఆయన ప్రారంభోత్సవం జరిపారు. సేద్యపు విషయాల రచనా పద్ధతులు, వ్యవసాయ సాంకేతిక విజ్ఞానాన్ని అందజేయడంలో ఈ జర్నలిజం యొక్క భూమికను గురించి చర్చించడానికి ఈ వర్క్‌షాపు ఏర్పాటు చేయబడింది.

ప్రాంతీయ భాషలలో ఛటువంటి పత్రికలు తగినంతగా లేవని శ్రీ జత్తి తెల్పారు. గ్రామీణాభివృద్ధిలో సేద్యపు సమాచారాన్ని అందించే పత్రికలయొక్క సంపాదకులకు ముఖ్యమైన భూమి ఉన్నదని ఆయన పేర్కొన్నారు. సంపాదకులు వ్యవసాయం, పశుగణాభివృద్ధి గ్రామీణ పరిశ్రమలు రంగాలలో జరుగుతున్న పరిశోధనలను గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని ఆయన తెల్పారు.

పరిశోధనా కేంద్రాలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో పనిచేసే శాస్త్రజ్ఞులతో సంపాదకులు సన్నిహిత సంబంధాలను పెట్టుకోవాలని, రైతుల ఉద్దేశాలు, అవసరాలను గురించి శాస్త్రజ్ఞులు, విధాన నిర్ణేతలకు వారికి తెలియజేస్తూ ఉండాలని శ్రీ జత్తి వివరించారు.

దారికాచి మోటారు సైకిళ్లపై వచ్చేపోయేవారి దోపిడీ

(స్వకీయ విలేఖరి)

సిద్దిపేట, డిసెంబరు 21 ఇక్కడకు రెండు కి.లో మీటర్ల దూరంలోవున్న చక్కెర ఫాక్టరీ సమీపంలో అర్ధరాత్రి దారికాచి సుమారు రు. 3 వేల విలువగల సొత్తును ఒక ముఠా అపహరించినట్లు తెలిసింది.

రోడ్డుకు అడ్డంగా ఒక వస్త్రాన్ని కట్టి దారిపై వచ్చి పోయే వారిని దోచుకోవడం ఈ ముఠా అలవాటుగా తెలుస్తున్నది. ముఠాలో 11 మంది వరకు వున్నారని, అందా 30—40 సంవత్సరాల మధ్య వయసువాళ్లని చూసినవారు చెప్పారు.

బందారం సర్పంచ్ శ్రీ కేశవరెడ్డి, ఒక ఉపాధ్యాయుడు కలసి స్కైలైట్‌మోటారుపై సిద్దిపేటకు వస్తుండగా ఈ ముఠా దోచుకున్నది.

ఆదేరోజున కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ ఆర్. జాన్‌బాబు, ఎం. డి. పాషాజాన్ దుద్దెడనుంచి స్కైలైట్‌మోటారుపై వస్తుండగా దోచుకున్నారు.

దుద్దెడనుంచి స్కైలైట్ మోటారుపై సిద్దిపేట వస్తున్న శ్రీ బాలకృష్ణ రెడ్డిని దోచుకోవడమేకాకుండా, రోడ్డు వద్దకు ఈడ్చి కొట్టినట్లు, కత్తులు చూపి బెదిరించినట్లు కూడా తెలిసింది.

వాచీలు, ఉంగరాలు, డబ్బు సమస్తం ఈ ముఠా దోచుకున్నారు.

ఈ సంగతి తెలియగానే సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. వీరేశలింగం, సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ సత్యనారాయణ పోలీస్ సిబ్బందితో హుటాహుటి ఆ ప్రాంతానికి వెళ్లి పరిశోధించారు. కేసు దర్యాప్తు జరుగుతున్నది. (స్వ. వి.)

బాణంతో పొడిచి తీసిన చెంచు అరెస్టు

ఆత్మకూరు, డిసెంబరు 21 : భార్య శీలాన్ని శంకించి, అక్రమ సంబంధం వున్నదని అనుమానించి ఒక వ్యక్తిని హత్య చేసిన సంఘటన ఒకటి కొత్తపల్లిగూడెంలో జరిగింది. కొత్తపల్లిగూడెం ఇక్కడకు 10 కిలోమీటర్ల దూరంలో వుంది. ఇది చెంచుగూడెం. ఇక్కడ నివసించే లక్ష్మన్న అనే చెంచు భార్య శీలాన్ని శంకించాడు. అమెకు గుడ్డోడు అనే మరో చెంచువ్యక్తి అక్రమ సంబంధం వున్నదని అనుమానించాడు. వెంటనే విల్లు మ్ములు ధరించి గుడ్డోడిపై బాణం వేశాడు. గుడ్డోడు ప్రాణం వదిలాడు.

1.5 కోట్ల డాలర్ల ఇంజనీరింగ్ సరకుల ఎగుమతికి ఇటలీతో ఒప్పందం

న్యూఢిల్లీ, డిశంబరు 21 : సంప్రదాయ సంస్థతో ప్రభుత్వ వాణిజ్య సంస్థ మైనవి గాక కొత్తతరహా ఇంజనీరింగ్ (ఎస్. టి. సి.) ఒప్పందం కుదుర్చుకున్నది. సరుకులు 150 లక్షల డాలర్ల విలువ గలవి. ఈ సొమ్ము గుజరాత్ ప్రభుత్వ ఎరువుల సంస్థ నెలకొల్పనున్న యూరియా ఇటలీకి ఎగుమతి చేసేందుకు గాను ఆ దేశంలోని స్నాంప్రాగెటీ అనే ప్రభుత్వ కర్మాగారానికి విదేశాలనుంచి దిగుమతి చేసుకునే విడి భాగాలకు సరిపోతుంది. ఈ కొత్త కర్మాగారం రోజుకు 1800 టన్నుల యూరియా ఉత్పత్తి చేయగలదు. ఎస్. టి. సి. గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ బి. ఆర్. భండారీ ఈ విషయం తెలియ చేశారు. విదేశాలకు భారీ ఇంజనీరింగ్ ప్రాజెక్టుల కవసరమైన యంత్రాలు, పరికరాలు ఎగుమతికి కొత్త అవకాశాన్ని ఈఒప్పందం కలిగించగలదని ఆయన అన్నారు.

ట్రాంబే విస్తరణ పథకం క్రింద భారత ఎరువుల సంస్థ నెలకొల్పనున్న అమ్మోనియా, యూరియా కర్మాగారాలకు సంబంధించిన కాంట్రాక్టుల విషయంలో కూడా స్నాంప్రాగెటీతో లాంటి ఒప్పందం మరొకదానిపై త్వరలో సంతకాలు చేయగలమని ఆయన చెప్పారు.

ఇప్పుడు కుదిరిన ఒప్పందం ద్వారా భారతదేశం వెయ్యి నెలకొల్పే నూనె శుద్ధి కర్మాగారాలు, నూనె సైపు రైస్లు, సముద్రపు లైనులు, పెట్రోకెమికల్ కర్మాగారాలు, ఎరువుల తదితర కర్మాగారాలకు సాంకేతిక, సలహా సేవలను, ఇతర యంత్రాలు పరికరాలను దుసనుంచి స్కాంప్రాగెటీ తీరదు చేస్తుందని శ్రీ భండారీ అన్నారు.

హంతకునికి యావజ్జీవ శిక్ష

మహబూబ్ నగర్ డిసెంబరు 21 అప్పు తీర్చనని అడిగిన ఒ వ్యక్తిని దుడ్డుకర్రతో కొట్టి చంపిన నేరంపై పట్వారి వెంకటరెడ్డికి సానిక సెషన్స్ జడ్జి (ఎస్.) శ్రీ రామారావు జీవిత ఖైదు విధించారు.

వెంకటరెడ్డి ఆలంపురం తాలూకా లింగం వాయి గ్రామానికి పట్వారీ. కోనేరు గ్రామానికి చెందిన ఈశ్వరరెడ్డి వద్ద అతను కొంత సొమ్ము అప్పుగా తీసుకున్నాడు. అప్పు తీర్చమని ఒత్తిడి చేసినందున ఈశ్వరరెడ్డిని దుడ్డుకర్రతో కొట్టాడు. ఆ దెబ్బకు ఈశ్వరరెడ్డి ఆస్పత్రిలో మరణించాడు. (స్వ. వి)

గ్రామాలకు దేశీయ వైద్య సౌకర్యాలు: రాజమల్లు సూచన

హైదరాబాద్, డిసెంబరు 21: భారతీయ వైద్యమైన హోమియోపతి, ఆయుర్వేదం వృద్ధి చేసే వైద్యులు వైద్య సౌకర్యం తక్కువగా వున్నటువంటి గ్రామీణ ప్రాంతాలలో సిరిపడి అక్కడ ప్రజలకు వైద్య సేవ చేయాలని ఆరోగ్యమంత్రి శ్రీ కె. రాజమల్లు సోమవారం ఛక్కగా కోరారు. వారు కనుక అక్కడ స్థిర నడుపుతే వారి మందులు ప్రజాదరణ పొందగలవన్నారు.

భారతీయ హోమియోపతి సంస్థ (గుడివాడ) ఇక్కడ ఏర్పాటు చేసిన పరిశోధన చికిత్సా కేంద్రానికి రాజమల్లు ప్రారంభోత్సవం చేశారు.

గుడివాడలోని ప్రభుత్వం హోమియోపతి కళాశాల లెక్చరర్‌గా పని చేసిన డా: టి. శివరామ కృష్ణయ్య తయారు చేసిన పరిశోధన మందు బాగా పనిచేసే పక్షంలో ఈ కేంద్రం సర్వజనులకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరించాలని ఆయన హామీ ఇచ్చారు.

ఈ అధ్యక్షత వహించిన పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ చనమోలు వెంకట్రావు పరిశోధనందు తయారు చేసిన డా: శివరామ ఈ విషయాలు సూచించారు.

కృష్ణయ్య కృషిని ప్రశంసించారు.

కృష్ణా జిల్లా పరిషత్తు అధ్యక్షులు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

భారత్‌కు 55 లక్షల టన్నుల ఎరువులు

న్యూఢిల్లీ, డిశంబరు 21: 1977 తొలి ప్రారంభించి నాలుగు సంవత్సరాలలో భారత్‌కు 55 లక్షల టన్నుల ముడి పదార్థాలు సరఫరా చేసే విషయాన్ని రష్యా పరిశీలించనుంది. 1977 లో 10 లక్షల టన్నులు, తరువాత మూడేండ్లలో దేనా 15 లక్షల టన్నుల సమురు సరఫరా చేయడానికి రష్యా ప్రయత్నిస్తుంది.

1977 లో భారత్—రష్యాల మధ్య వాణిజ్యం గురించి సోమవారం ఇక్కడ ప్రారంభమైన చర్చలలో రష్యా విదేశీ వాణిజ్య రాష్ట్

విద్యా విషయము

5వ తరగతి కామన్ పరీక్షకు హాజరు పేపర్లు జవాబులతో ఇంగ్లీషు, తెలుగు, లెక్కలు, సైన్సు సోషల్ వెం. 6—60 7వ తరగతి అన్ని సబ్జక్టులకు SCERT మోడల్ పేపర్లు జవాబులతో గలవు. ఒక్కొక్క సబ్జక్టు రు 2—00 ఉపాధ్యాయులకు పర్చుకునుటకు 50% కమీషన్. స్టూడెంట్ బుక్ డిపో, రాజమండ్రి—1.

రాజంపేటలో రు. 52 వేల రక్తచందనం పట్టివేత

రాజంపేట, డిసెంబరు 20: రాయచోటి ఫారెస్ట్ రేంజి ఆఫీసరు శ్రీ కె. రమేంద్రబాబు ఆధ్వర్యంలో కడపజిల్లా రాజంపేట తాలూకాలో పలుచోట్ల దాడిచేసి రు 52 వేల విలువచేసే 3వ్వర టన్నుల ఎర్రచందనం పట్టుకున్నారు.

మధ్యప్రదేశ్ స్టేట్ లాటరీస్

యొక్క మిడ్ డ్రా విజేతలకు అభినందనలు!

తేది 17 డిశంబరు 76 నాడు జరిగిన మిడ్ డ్రా ఫలితములు.

మొదటి బహుమతి: రు. 10,000 లోఖము లేక విజేతల యిష్టానుసారంగా ఈ బహుమతి మొత్తంనకు మించని మరియేదైన వస్తువు. ఒకటి(అన్ని సీరీస్‌లకు చేరి).
సి 101209.

రెండవ బహుమతి (5) రు. 1,000 లోఖము ప్రతి సీరీసునందు ఒకటి,
సి 156938 బి 237569 సి 177699 డి 280701 ఇ 206628

మూడవ బహుమతి (5) రూ. 500 లోఖము ప్రతి సీరీసులో ఒకటి
సి 278904 బి 117691 సి 200886 డి 152215 ఇ 179417

నాలుగవ బహుమతులు (15) రూ. 100 నగదు. ప్రతి సీరీసులో మూడు
సి 257450 బి 250196 సి 115921 డి 276378 ఇ 265177
సి 126775 బి 170519 సి 119733 డి 171516 ఇ 227366
సి 184057 బి 112999 సి 118407 డి 150838 ఇ 152287

పరునటి మిడ్ డ్రా:— తేదీ 27, డిశంబరు 1976.
ప్రధాన డ్రా:— తేదీ 7, జనవరి 1977.

ASIAN

అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ, పులివెందుల

Roc. 166/0V/76. తేదీ: 17—12—76.

టెండరు నోటీసు - కాటేషన్లు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా వ్యవసాయమార్కెట్టు కమిటి, పులివెందుల మార్కెట్టుయార్డునందు నిర్మించు ఈ క్రిందకనపరిచిన పనులకుగాను వాటికెదురుగా తెలియపరచిన మేరకు కావలసిన సామానులు సరఫరాచేయుటకు మరియు బిగించుటకు సీలువేసిన టెండర్ కొటేషన్లను కోరడమైనది. ఇందు విషయమై ఆసక్తిగలవారందరూ సదరు టెండరు కొటేషన్లను సీలువేసిన కవరులలో సహాయ కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్టు కమిటి, పులివెందుల వారిట తేదీ: 3—1—77 సాయంత్రము 3 గం. ల లోపల చేరునటు పంపవలసినదిగా కోరడమైనది. సదరు కొటేషన్లను ఆమోదించుటకు లేదా తిరస్కరించుటకు ఎట్టి కారణములులేకయేయేయు అధికారము మార్కెటింగుడైరెక్టరు, హైదరాబాదువారు కలిగియుందురు.

వరుస నెం.	పని వివరము	కావలసిన సంఖ్య
1.	మార్కెట్టుయార్డునందుభాగమున ప్రవేశద్వార నిర్మాణము నుకుగాను (రెండు రెక్కలుగల) 18'.0" 5'.6" కొలతలు గల గేట్లను సరఫరా చేయుట.	2 నంబర్లు.

పై పనులకు సంబంధించిన వివరములు మరియు గేటు డిజైను మార్కెట్టు కమిటీ, కార్యాలయము, పులివెందుల పనిచేయువేళలలో తెలుసుకొనవచ్చును.

(సం) వి. పాపిరెడ్డి
అధ్యక్షుడు,
వ్యవసాయ క్రయవిక్రయముల మార్కెట్టు సంఘము,
పులివెందుల.

(సం) యన్. గుండయ్య పెట్టి
సహాయ కార్యదర్శి,
వ్యవసాయ క్రయ విక్రయముల మార్కెట్టు సంఘము,
పులివెందుల.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు

1. నాయుడుపేట 66/33/11 కె. వి. సబ్ స్టేషన్, వెంకటగిరి 33/11 కె. వి. సబ్ స్టేషన్‌ల వద్ద 7.32 మీటరు (24'—0") పొడవుగల ఆర్. సి. సి. స్థంభములు తయారు చేయుటకై సీలు వేసిన టెండర్లు నిర్ణీత ఫారములో తేది 31—12—76నాడు మ: 3—00 గంటల వరకు యీ క్రింది పంతకము దారువిధి అందుకొనబడును. టెండర్లు అదేరోజున మ. 3.30 గం. లకు తెరువబడును.
2. నాయుడుపేట 66/33/11 కె. వి. సబ్ స్టేషన్ వద్ద 7.32 మీటర్ల 24'—0" పొడవుగల ఆర్. సి. సి. స్థంభములు తయారు చేయుటకై స్పెసిఫికేషన్ నెం. 7/76—77. పనియొక్క షుమారు విలువ రు. 14,000/—. చెల్లించవలసిన ధరావత్తు రు. 350/—.
2. వెంకటగిరి 33/11 కె. వి. సబ్ స్టేషన్ వద్ద 7.32 మీటర్ల (24'—0") పొడవుగల ఆర్. సి. సి. స్థంభములు తయారు చేయుటకై స్పెసిఫికేషన్ నెం. 8/76—77. పని షుమారు విలువ రు 13,500. చెల్లించవలసిన ధరావత్తు రు. 338/—
4. నిర్ణీత టెండరు షెడ్యూళ్ళు డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీరు, ఆపరేషన్, నెల్లూరు, కోటమిట్టవారి కార్యాలయమునందు అమ్మకమునకు లభించును. ఒక్కొక్క స్పెసిఫికేషన్ ఖరీదు రు. 5.15.
ప్రతివానికి వేరువేరు స్పెసిఫికేషన్ కొనుగోలు చేయవలెను. ఒక్కొక్క టెండరు స్పెసిఫికేషన్ ఖరీదు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో పే ఆఫీసర్, హైదరాబాద్ వారిపేర్ల స్టేట్‌బ్యాంక్ ఆఫ్‌ఇండియాలో నెల్లూరునందు చెల్లించబడునట్లు చెల్లించవలెను
టెండరు షెడ్యూళ్ళు ఖరీదు క్రింద మనియార్డరు అంగీకరింపబడవు.
5. స్పెసిఫికేషన్‌లు తేదీ 30—12—76 నాడు సా: 5.00 గం.లవరకు అమ్మబడును.
6. షరతులు మరియు వివరణలు టెండరు ఫారమునందు లభించ గలవు.

ఆర్. మనోహరరావు,
డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్.
ఆపరేషన్, నెల్లూరు.

LR. No. 3055/76-1

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

డివిజనల్ ఎలెక్ట్రికల్ ఇంజనీరు (ఆపరేషన్, రూరల్) విజయవాడ-1.

టెండరు నోటీసు నెం. 12/1976-77

స్పెసిఫికేషను నెం.	పని పేరు	షుమారుగా కావలసినవరిసిరి మరియు సప్లై చేయ వలసిన కాలము.	టెండరుస్పెసిఫికేషను కొనే తేదీ, టైము.	చెల్లించ వలసిన ఎర్నెస్టు మనీ డిపాజిట్టు.	టెండర్లువంప వలసిన తేదీ, టైము.	టెండర్ షెడ్యూలు ఖరీదు.
1. 13/76—77	దొనబండ క్వారీ నుండి విజయవాడ దగ్గర గుణదల పి. యస్.సి. పి. పోల్సు సెంటరుకు 10 మి. మీ. నుంచి 12 మి. మీ. హెచ్.బి.జి.మెటలు సప్లయి	1100 ఘ. మీ. 1.2.77నుంచి 30.6.77 వరకు	3.1.77నుంచి 19.1.77 వరకు ప్రతిరోజు ఉ.10.30 నుంచిసా.5,00 గం. మధ్య.	టెండరు విలువలో 2½%	20.1.77 మధ్యాహ్నం 3.00 గంటల లోపల.	రు. 5.20
2. 14/76—77	దొనబండ క్వారీనుండి విజయవాడ దగ్గర గుణదల పక్కుపాపు సెంటరుకు 12 మి. మీ.నుంచి 13 మి. మీ. హెచ్. బి. జి. మెటలు సప్లయి.	1100 ఘ. మీ. 1.2.77 నుంచి 30.6.77 వరకు	3.1.77నుంచి 19.1.77 వరకు ప్రతిరోజు ఉ.10.30 నుంచిసా.5.00 గం. మధ్య	టెండరు విలువలో 2½%	20.1.77 మధ్యాహ్నం 3 00 గంటల లోపల	రు. 5.20

ప్రతి స్పెసిఫికేషను వ్యక్తిగతముగాగాని, పోస్టల్‌ద్వారాగాని తగిన రుసుముచెల్లించి ఈ ఆఫీసు నుండి పొందవచ్చును.

కె. వి. కుమార దత్తు,
డివిజనల్ ఎలక్ట్రికల్ యింజినీరు (ఆ. సి)
ఆపరేషన్, రూరల్, విజయవాడ—1.

LR. No. 3013

ఆకాశవాణి

మంగళవారం 21-12-76

హైదరాబాదు-ఎ

ఉ: 6—10 భక్తిరంజని సంప్రదాయ కీర్తనలు 6—55 నిజామాబాద్ జిల్లాసమాచార లేఖ 8—30 ఎస్.వి. గోవిందాచార్యులు: గానం.

మ: 11—45 ఉన్నత పాఠశాలలకు: జీవనజ్యోతి 9వ తరగతి విద్యార్థులకు విజ్ఞాన శాస్త్ర పాఠం 12—05 ప్రాథమిక పాఠశాలలకు: ఏకాని నిర్మాణసకథ12.40 కార్మికుల కార్యక్రమం 1—20 పాడి—పంట 1—30 పనితావాణి

సా:5—15 కర్ణాటక సంగీతం6—25 గ్రామసీమలు డిప్లోమా — నిరోధకవర్యలు పరిచయం 7—15 ఇట్లు—వాకిటి 8.00 మంచి రోజు లొచ్చాయి. నాటకం 8—45 తాత్కాలిక కుటుంబ సంక్షేమ పద్ధతులు—డా: కె. సత్యవతితో పరిచయం

హైదరాబాదు-బి

ఉ:9—05, రా.9—00 బనవరజాజరాజు గురు: గానం.

మ: 1—45, రా 8—25 వాద్యసంగీత 2—00 ఫిల్మిగానె 2—30 స్త్రీల కార్యక్రమం (హిందీ)

రా:8—05 రా: ఎల్. కె. పరీక్ హిందీ ప్రసంగం 8—35 నుక్‌సంగీత్ 9—30 నైరంగ్

యువవాణి

ఉ:7—05 కర్ణాటక సంగీతం7.50 రేడియో కళాశాల చిత్రసీమ 8—30 ఖిరత్ కలాసు పాక్

సా:5—30 సాహిత్య పత్రికా కార్యక్రమం (ఉర్దూ) 6—10 హిందూ స్థానీ సంగీతం 6—25 పాశ్చాత్య సంగీతం 7—05 రంగులతెర శ్రీ మాతా మందిర్ అసోసియేషన్ సభ్యులు సమర్పణ చిత్రసీమ, కొత్త వెలుగులు.

విజయవాడ

ఉ:6—15 భక్తిరంజని శ్రీ రామదాసు కీర్తనలు హనుమాన్ చాలీసా 7—45 ఒక్కొక్కమెట్టు— సమర్పణ ఎస్. వి. ఎస్. ప్రసాద్ 8—30 12—05 సీతామహాలక్ష్మి: వయోలిన్.

మ: 1—20 పసిడి—పంటలు 1—30 పనితావాణి మనలో చైతన్యానికి అవరోధాలు మూడ నమ్మకాలు: డా: పి. చిరంజీవినీకుమారి ప్రసంగం. చెట్టు చెప్పే పాఠాలు—వి.ఎస్. లక్ష్మీరావు ప్రసంగం

సా: 5—15, 6—30 యువవాణి 5—30 సంగీత శిక్షణ (దేశభక్తి గీతం) 7—15 పంటపీమలు 8—00 మంచి రోజులు వచ్చాయి— నాటకం, రచన: పోలా ప్రగడ సత్యనారాయణమూర్తి 8—30 అద్భుత ప్రతిభాశాలి బెల్లంకొండ రామారావు డి. శేషాద్రిశర్మ ప్రసంగం.

కడప

ఉ:6—10 భక్తిరంజని: శ్రీ ఆంజనేయ మహిమామృతం, రామదాసు కీర్తనలు 6.40 సుభాషితాలు జి. రామకృష్ణశాస్త్రి 7—30 కర్ణాటక సంగీతం దేవనూరు వెంకటస్వామి బృందం: నాదస్వరం 8—30 చిత్రమంజరి

మ: 12 — 05 సంగీతామృతం తిరువెంగాడు పి.సుబ్రహ్మణ్యపిళ్లై: నాదస్వరం 1—00 చిత్రతారి

సా: 5—45 చిత్రమాల ఆత్మబలంనుండి 6—05స్థానిక ప్రకటనలు 6—50 రాయలసీమ ధరలు వాతావరణం

(మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

మద్రాసు-ఎ

రా: 8—00, 9—00 సంగీతోత్సవం

మద్రాసు-బి

మ: 1—30 తెలుగు కార్యక్రమం

యూనిట్ ట్రస్ట్

బొంబాయి, డిసెంబరు 20: యూనిట్ ట్రస్ట్ యూనిట్ల అమ్మకం వెల డిసెంబర్ 21న రు. 10.75గా వుంటుంది. కొనుగోలు వెల రు. 10.40.

కాపిటల్ యూనిట్ల అమ్మకం వెల రు 120.20 గా, కొనుగోలు వెల 112.30గా వుంటుంది. అమ్మకాలు తాత్కాలికంగా ఆపేశారు.

రష్యా అసమ్మతివర్గ రచయిత విడుదల: చిలీ కమ్యూనిస్టునాయకునితో మార్పిడి

జ్యూరిచ్, డిసెంబరు 19: చిలీ కమ్యూనిస్టు నాయకుడు లూయీ కార్వాలన్, సోవియట్ అసమ్మతి వర్గ రచయిత వ్లాడిమిర్ బుకొవ్‌స్కీల మార్పిడి నిన్న ఇక్కడ క్లోటెన్ విమానాశ్రయం వద్ద జరిగినట్లు జ్యూరిచ్ పోలీసులు తెలియజేశారు.

అధికార సంబంధమైన ఒక కారులో శ్రీ కార్వాలన్‌ను ఆయన సతీమణిని సోవియట్ విమానం దగ్గరకు తీసుకుని వెళ్లుచుండగా అధికార సంబంధమైన కారులో శ్రీబుకొవ్‌స్కీ విమానాశ్రయ భవనానికి కొనిరాబడ్డారు.

సోవియట్ అసమ్మతి నర్తకియునితోపాటు ఆయన తల్లి నీనాబుకొవ్‌స్కీ, ఆయనసోదరి ఒల్గాఇవనోవా, ఆమె కుమారుడు కూడా వున్నారు.

ఎట్టకేలకు స్వేచ్ఛ పొందినందుకు తమకు ఆనందంగా వుందని వేచివున్న విలేకరుల బృందంలో బుకొవ్‌స్కీ చెప్పారు.

తమ విడుదల విషయం నిన్న ఉదయాన్నే తమకి తెలియచేయబడిందని శ్రీ బుకొవ్‌స్కీ తెలిపారు.

శ్రీ కార్వాలన్ వయసు 60 సంవత్సరాలు. శ్రీ కార్వాలన్‌తోపాటు ఆయన సతీమణి వున్నారు. నేడు సోవియట్ నాయకుడు లియోనిడ్ బ్రెజ్నేవ్ 70వ జన్మదినోత్సవం కార్యక్రమాలలో శ్రీ కార్వాలన్ గౌరవ అతిథిగా పాల్గొనగలరని తెలుస్తున్నది.

మార్కెట్ ధరలు

బంగారం-వెండి ధరలు

హైదరాబాద్‌లో

హైదరాబాదు, డిశంబరు 20 :— వెండి తీరు

కొనుగోలు ధర	రు. 1165—00
అమ్మకపు ధర	1200—00
„ 10 గ్రాములు ధర	12—50

బంగారం తులం

కొనుగోలు ధర	రు. 632—00
అమ్మకపు ధర	రు. 638—00

బొంబాయి, కలకత్తాలలో

బొంబాయి, డిసెంబరు 20: ఈ రోజు హాజరైన ధరలు ఇట్లా వున్నాయి:

స్టాండర్డ్ బంగారం(రెడి)	రూ. 557—00
వెండి (రెడి)	రూ. 1180—00
కలకత్తా—వెండి(రెడి)	రూ. 1170—00

నూనెగింజల మార్కెట్ బొంబాయిలో

ఆముదపు గింజలు— ఏప్రిల్	252—00
అవిశె గింజలు — ఏప్రిల్	263—50

హైదరాబాదులో

హైదరాబాద్, డిశంబర్ 20 : నూనె గింజల మార్కెట్టులో ఈ రోజు క్లోజింగ్ ధరలు ఇట్లా వున్నాయి:

ఆముదపు గింజలు	100కి. రు.	266—00
„ నూనె	10 కి. రు.	61—00
„ పిట్టా	70 కి. రు.	41—50
వేరుశనగ గింజలు	80 కి. రు.	300—00
„ నూనె	10 కి. రు.	75—00
„ పిట్టా	70 కి. రు.	100—00

'క్రికెట్' వ్యాఖ్యాత జర్నలిస్టు బెర్రి సర్వాధికారి మృతి

బొంబాయి, డిసెంబరు 20 : వెటరన్ స్పోర్ట్స్ జర్నలిస్టు 'క్రికెట్' వ్యాఖ్యాతయైన బెర్రి శ్రీసర్వాధికారి ఆదివారంనాడు ఇక్కడ విషాద పరిస్థితులలో మృతి చెందారు. ఆయన వయసు 65 సంవత్సరాలు. ఆయనకు భార్య ఒక కుమార్తె కలరు.

క్రికెట్ క్రీడాభిమానులలో 'బెర్రి' పేరు వినని వారుండరనేది నిస్సందేహం. క్రికెట్ కామెంటరీ చెప్పేవారిలో ప్రపంచం మొత్తం మీద ఎక్కువ వేతనంతో కామెంటరీ ఇచ్చిన ఘనత ఆయనకే దక్కింది. దక్షిణాఫ్రికా మినహా మిగతా అన్నిదేశాల పర్యటించారు. మొత్తం 140 క్రికెట్ టెస్టు మాచ్‌లకు కామెంటరీ ఇచ్చారు. ఆయన క్రికెట్ క్రీడ కాకుండా ఒలింపిక్ క్రీడలు, అంతర్జాతీయ టెన్నిస్ టోర్నమెంటులకు కూడా ప్రత్యక్ష వ్యాఖ్యానం చెప్పారు.

శ్రీసర్వాధికారి ప్రచురించిన పుస్తకాలలో 'ఇండియన్ క్రికెట్ అవార్డ్' వరల్డ్ ఆఫ్ క్రికెట్' పుస్తకాలు పేర్కొనదగినవి.

అర్థికపరమైన ఒడిదుడుకులు, అనారోగ్యంతో విసిగి వేసారి ఆయన ఆత్మహత్య చేసుకున్నాడు. విలాసంగా డిపిన ఆయన జీవితం తుదకు ఈ విధంగా ముగియటం క్రీడాభిమానులందరి వివరించిన వలసిన విషయమే.

బొంబాయిలోని ఒక లాడీలో జరిగిన ఆయన మూడవ ఫ్లోర్‌లో మండి కింద కుదుకివడి మరణించినట్లు లాడ్జీ వారు చెప్పిన దాన్నిబట్టి తెలుస్తుంది. చనిపోయిన వాటికి ఆయన జేబులో కాని, లాడ్జీ గదిలో కాని చిల్లిగవ్వయైన లేదు.

సర్వాధికారి శవాన్ని మూడు, నాలుగు రోజుల పాటు శవపేటికలో ఉంచుతారు. అప్పటికి ఎవరైన తీసుకువెళ్లనిచో మరో ఐదు రోజులుంచుతామని శ్రీతీసులు చెప్పారు.

హైదరాబాద్ టీముకు నేషనల్ బ్రిడ్జి ట్రాఫీ

బొంబాయి, డిసెంబరు 20: ఇక్కడ జరిగిన నేషనల్ బ్రిడ్జి టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ బ్రిడ్జి అసోసియేషన్ (హైదరాబాద్ జట్టు, గత ఏడేళ్లైన భవానీపూర్ (కలకత్తా) జట్టును వోడించి ట్రాఫీని తిరిగి కైవసం చేసుకుంది. హైదరాబాద్ జట్టు 156 పాయింట్లు రాగా భవానీపూర్‌కు 98 పాయింట్లు వచ్చాయి. హైదరాబాద్ జట్టులో ఎన్. ఎం. బాద్రి, బి. ఎస్. మళిక్, మీనాజ ఉల్‌హసన్, మస్తఫా హుసేన్, కె. వి. కృష్ణవర్మా, ఆశోక్ కుమార్లు పాల్గొన్నారు.

మహిళల విభాగంలో మహారాష్ట్రకు చెందిన శ్రీమతి కనెక్‌కర్ జట్టు, శ్రీమతి సత్నా (మధ్యప్రదేశ్) జట్టును వోడించి నేషనల్ ట్రాఫీ గెలుచుకుంది. ఇరు జట్లకు చెరి 77 పాయింట్లు వచ్చాయి.

బాలికను అపహరించి వివాహం చేసుకొన్న యువకునికి ఏడాది కఠినశిక్ష

రామచంద్రపురం, డిశంబరు 19 : ఎస్. భద్రకాళి అనే 15 ఏండ్ల బాలికను అపహరించి ఆమె తల్లిదండ్రులకు తెలియకుండా, వారి సమ్మతి పొందకుండా పెళ్లి చేసుకున్నందుకు బి. పాండురంగారావు అనే 22 సంవత్సరాల యువకుడు గల విద్యార్థికి రామచంద్రపురం అసిస్టెంటు సెషన్స్ జడ్జీ శ్రీ ఎం. శ్రీరాములు ఆ నేరాన్ని రుజువుపరిచి తగిన శిక్షాన్యాయతి 366వ సెక్షను క్రింద ఒక సంవత్సరం కఠిన జైలు శిక్ష విధించారు.

పాండురంగారావు యీ నేరం చేయటంలో తోడ్పడిన మరో ఆర్యుడిని నిర్దోషులని అసిస్టెంటు సెషన్స్ జడ్జీ నిర్ధారించారు.

ప్రాసిక్యూషన్ కథనం ఇట్లా ఉన్నది: బి. పాండురంగారావు, ఆయన మిత్రులు ఆరుగురూ 76 జనవరి 31న రాజమండ్రికి చెందిన ఎస్. భద్రకాళిని ఆమె తల్లిదండ్రుల వద్ద నుంచి అపహరించారు. బలవంతంగా టాక్సీలో తీసుకుపోయి మరునాడు పాండురంగారావుకు ఆమెకు వివాహం జరిపారు. వాడపల్లిలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో యీ పెండ్లి జరిపించారు అని ప్రాసిక్యూషన్ కథనం.

స్కూలు రికార్డుల ద్వారా బాలిక వయస్సు 15 సంవత్సరాలని నిర్ధారణ జరిగింది.

పాండురంగారావు నేరం చేసినట్లు ఆ సిస్టెంటు సెషన్స్ జడ్జి గ్రహించారు. మిగిలిన ఆరుగురూ నిర్దోషులని తీర్పు చెప్పారు. అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గురుదాసారావు ప్రాసిక్యూషన్ నిర్వహించారు. నిందితుల తరపున శ్రీ కె. వి. విశ్వేశ్వరరావు, శ్రీ వి. ఎస్. చక్రపాణి, శ్రీ టి. సత్యనారాయణరెడ్డి వాదించారు. [వ్రా.వి]

జెరూసలెం, డిసెంబరు 20: ముగ్గురు మంత్రులున్న ప్రధాన మంత్రి శ్రీ యిజాక్ రాబిన్ జర్నలిస్టు సేకరించిన వెంటనే లికుడ్ ప్రతిపక్షం విశ్వాస రాహిత్య తీర్మానం ప్రతిపాదనకు వోటు నిచ్చింది. ఇది నెగ్గితే ఆ యన ప్రభుత్వం పడిపోవచ్చు.

జర్నలిస్టు అలుపన ముగ్గురు జాతీయ మత పక్షానికి చెందినవారు. ఆ పార్టీలో కార్మిక పక్షం విశ్రమ ప్రభుత్వం సాగిస్తూ వచ్చింది. రాబిన్ కార్మిక పక్షనాయకుడు.

మంగళవారం నాడు ఈ రీతా సంచర్చకు వస్తుంది, దానిని తాము సమర్థిస్తామని మత పక్షం ప్రకటించింది. 120 సంధి సభ్యులలో 57 స్థానాలు కార్మిక పక్షానివి.

మద్రాసు, డిశంబరు 19 : పిజిపి ఎస్కీ పోటు పెక్కు కీపాలలో కాపీ డికేషన్ సిపి కార్యరంగంలో స్వీకరించడం జరిగిందని పోలీసు కమీషనరు శ్రీ కె. తంతామర్రై తెలియజేశారు.

పేరుమోసిన పిట్టుకొట్టాలికి కృషి జరుగుతున్నది.

నేషనల్ లాన్ టెన్నిస్‌లో సుసాన్ దాన్ పై నిరుపమ విజయం

బొంబాయి, డిశంబరు 20 : ఇక్కడ జరిగిన నేషనల్ లాన్‌టెన్నిస్ పోటీలో సుసాన్ సింగిల్స్ ఫైనల్‌లో నిరుపమ సుసాన్ కడ్, సుసాన్‌దాన్ పై ప్రతీకారం తీర్చుకొంది. నిరుపమ హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన ఆరిండియా హార్డ్ కోర్టు టెన్నిస్‌లో పరాజయం పొందిన విషయం వింతమే. నిరుపమ ప్రతిభావంతంగా ఆడి 6—4, 6—3 లో సుసాన్ దాన్‌ను ముఖాముఖిగా వోడించింది.

నిరుపమ మిక్స్‌డ్, ఉదయ కుమారి జతగా ఆడి సుసాన్ దాన్, జిరన్ జేడినిలో డించి, 'డబుల్స్' పైటిల్ కూడా గెలుచుకొన్నారు. స్కోరు1—3 వున్నపుడు, సుసాన్, కిరన్‌లు ప్రత్యర్థులకు 'వాక్ వోవర్' ఇచ్చారు.

18 ఏండ్ల లోపు బాలురసింగిల్స్‌లో నందన్ బాల్ 6—4, 6—2తో హనుమాన్ సింగ్‌పై గెలుపొందాడు. డబుల్స్‌లో శంకర్, రమేష్ కృష్ణన్ 6—3,7—6తో నందన్ బాల్, చేతన్ దేశాయ్‌పై విజయం సాధించారు.

కావలెను

ఈ క్రింది వూళ్లలో ఆంధ్రపత్రిక, ఆంధ్రజ్యోతి పత్రికలు, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్ వెండర్లు కావలెను.

వూరు	జిల్లా
నూర్యాపేట	నల్గొండ
వార్కాట్‌పల్లి	„
తుంగతుర్తి	„
జాగిపేట	మెదక్

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

ప్రకటన

శ్రీనివాసా శ్రీనివాస ఫైనాన్స్ కార్పొరేషన్, పులివెందుల. 20వ (డా: 16.12.76. నెం. 26 పి. కేశవరెడ్డి, S/o చిన్నపరెడ్డి:—బిదినంచెర్ల. నెం. 1031. వై. వెంకట మహేశ్వరరెడ్డి,S/o రుద్రారెడ్డి,నంద్యాలపల్లె. నెం. 1488. పోతిరెడ్డి రామిరెడ్డి, కామనముద్రం. నెం. 364. భన్యపల్లె. వెంకట నారాయణరెడ్డి, కాంబల్లె.

ప్రకటన

శేఖర్ ఫైనాన్స్ కార్పొరేషన్. 52వ (డా. 1.12.76. మొదటి ప్రైజు:నెం.765ఎస్. పెద్దనాగిరెడ్డి రు.600. రెండవ ప్రైజు నెం. 718. ఆర్. రత్నమ్మ: రూ. 400.

సూపర్ విశాల్ 4 బ్యాండ్

ఆల్ వరల్డ్ టూన్‌సిస్టర్, సరికొత్తనమూనాలో,శక్తివంతమైన రిసెప్షన్‌తో రు. 125 లకే వస్తుంది. ప్రతి ఊరికి పోస్టు ద్వారా పంపవచ్చు. ప్రతిసెట్టుతో కొత్త యేడాది డైరీ ఉచితం. నేడే ఆర్డరు పంపండి.

VISHAL ENTERPRISES
11/286, Geeta Colony, Delhi-110031.

అన్ని ప్రాంతాలకు యేజెంట్లు కావాలి. ఇంగ్లీషు హిందీలో మాత్రమే వ్రాయండి.

నేటినుండి రోజూ 2 ఆటలు:
మ. 3.30 & సా. 6.30 గం. లకు.
ప్రతి ఆదివారం ఉదయం 10.30 గం.లకు ప్రత్యేక ఆట గలదు.
మీరు ఇదివరకెన్నడు తిలకించని ఆసక్తికరమైన అంశములు ప్రవేశపెట్టబడుతున్నవి.

గ్రేట్ ఓరియంటల్ సర్కస్
పెరేడ్‌గ్రౌండ్-సికింద్రాబాద్
ఫోన్: 77545.

"హా" చిత్రంలో గం పైగర్ బోనీ యొక్క పైర్‌డైన్, జ్యువల్ స్ప్రింగ్‌బోర్డ్ దాటములు. జేర్‌బఫుల్ గుర్రస్వారీ. సుందరాంగనల ట్రాపీజ్ విన్యాసాలు, స్త్రీదారుల భుజములపై నువండర్ పైర్ బాలన్సింగ్ పగ్గైరా, పగ్గైరా. దయచేసి గమనించండి. సికింద్రాబాద్‌నందు కొన్ని రోజులమాత్రమే ప్రదర్శింపబడును. అటు అనంతరం అన్ని ముఖ్యమార్గాలు బస్ సౌకర్యములు గలవు.

వేలము ప్రకటన

నమ్మకమైన సెల్‌బ్రోకర్, జనరల్ మర్చంట్, లైసెన్స్ నెం: 2/69. వీరు పట్టుబట్టి వాయిదాపడిన కుదువనగలను 15—12—76 న తేదీన ఉదయం 11 గంటలనుండి బహిరంగముగా వేలం వేయు జరుపుదురు (ప్రకటించినారు. కాని జరిగియేలను కొన్ని కారణములవల్ల 17—1—77 తేదీకి వాయిదాపడినది.

గమనిక:— అక్టు 24/1976 తాత్కాలిక ఋణవిమోచన చట్టము నమసరించి మీలో ఎవరికైనను నష్టపరచునెడల తగు నిదర్శనములతో యేలముతేదీలోపల చూపినచో పట్టుపడ్డులు వేలమునుండి మినహాయించబడును.

నటకల (రీరాములు చెట్టి,
ప్రభుత్వము అనుమతించిన వేలందారు,
నెం.12—6—144,బజారువీధి, చిత్తూరు.

ధర్మవరం మునిసిపాలిటీ
Roc. No. 4198/76c2

టెండరు నోటీసు

ధర్మవరం మునిసిపాలిటి ట్రాక్టరు ఏ. పి. ఏ. 5158 మరియు ట్రైలరు A. P. W. 1214 గల వాటిని రిపేర్లు చేయుటకు, రంగువేయుట మరియు టెండరు ఫారములో కనపరచిన సామానులు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు తేదీ: 10.1.77 సాయంత్రము 4.00 గంటల వరకు ధర్మవరం మునిసిపల్ అండ్ స్పెషలాఫీసరుగారిచే గాని వారి అనుమతి పొందినవారిచే గాని స్వీకరింపబడును. అదేరోజు సాయంత్రము 4.30 గంటలకు హాజరైనటెండరు దార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. టెండరుదార్లు ధరావత్తు రు. 150 మునిసిపల్ ఖజానాలో చెల్లించి రసీదు టెండరుతో జతపరచవలయును. టెండరు షెడ్యూలు, 9.1.77 వ తేదీవరకు రు. 2 మునిసిపల్ ఖజానాలో చెల్లించి ఆఫీసు పనివేయుకాలములో టెండరు ఫారములను మరియు యితర విషయములను తెలిసికొనవచ్చును.

ట్రాక్టరుపేరు:— జటారు ట్రాక్టరు.

(సం) ఏ. సాంబశివరావు,
కమీషనరు & స్పెషలాఫీసరు.

బహిరంగ వేలం

కాలపరిమితి గడచినప్పటికీ విడిపించనివడ్డులు:
యం. కృష్ణమూర్తి సిక్‌బ్రోకర్ 9/32 సమాజం వీధి, తిరువామూరు వారి తావున కుదువవుంచి కాలపరిమితి గడచినప్పటికి విడిపించని వడ్డులు వేలుపేటలాగులో నవ రిజిస్ట్రేషనువారం దేదీ 29.12.76 ఉ.9గం.కు 9/32 సమాజంవీధి, తిరువామూరులో బహిరంగముగా వేలము జరుపబడును.

గమనిక:—ఆంధ్రప్రదేశ్ నవ్యకారుల్రైతులు పాలములేని వ్యవసాయ కూలీలు, చేతివృత్తుల వారి [తాత్కాలిక] ఋణ సహకార బిల్లు అక్టు 24/1976 నిర్బంధ ఆసాములు తగు నిదర్శనము చూపిన తేదీల వారి వడ్డులు వేలము నుండి మినహాయించబడును.

కె.వి.కృష్ణారావు,ప్రభుత్వం అనుమతించిన వేలందారు,11.35 3బి,నంబోటు,నెల్లూరు.

ధర్మవరం మునిసిపాలిటి
R. C. No. 5333/76A1.

ప్రకటన

ధర్మవరము మునిసిపల్ కమ్యునిటీ 26—11—76 తేదీ గల 177 తీర్మానమునందు నీటి మరియు డ్రైనేజి పన్నులకు ఇంటి అద్దె విలువపై అర్ధ సంవత్సరమునకు ప్రస్తుతపు 3% నుండి 5% (4/5 నీటి మరియు 1/5 డ్రైనేజి)కు పన్ను, మూలధనపు విలువపై 1/4% నుండి 3/8 % (2/3 నీటి మరియు 1/3 డ్రైనేజి) కు పన్ను 1—4—1977 నుండి పెంచుటకు తీర్మానించడమైనది. నీటి మరియు డ్రైనేజి పన్ను వ్యయం పన్నుద్దిగా నుండుటకుగాను పెంచుట అవసరమైనది. కాన ఈ ప్రకటన తేదీ నుండి ఒక నెల రోజులలోపల ధర్మవరం మునిసిపాలిటీకి లేఖలగాన సలహాలు గాని, ఆక్షేపణలు గాని వ్రాతమూలకముగా సంధించవలెనని తెలియజేయడమైనది.

(సం) వి. సాంబశివరావు,
కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసర్
ధర్మవరం తేది 13.12.76

ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
(రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యం)

టెండరు నో

గోవా అంతటా 15వ స్వాతంత్ర్య ఉత్సవాలు

పణజీ, డిసెంబరు 20. పోర్చుగీసు పాలనుంచి విముక్తి పొందిన గోవా, డయ్యు, డమన్‌లలో ఆదివారంనాడు 15 వ వార్షిక విమోచన ఉత్సవాలు జరుపబడ్డాయి.

ముఖ్యమంత్రి శ్రీమతి శశికళ కాకోడ్కర్ జాతీయ పతాకం ఎగురవేసి పరేడ్‌ను, ఎన్. సి. సి. విద్యార్థులు తిలకించారు. పైగా వందనం స్వీకరించారు. 963 మందికి ఇండ్ల స్థలాలు, భూములు పట్టాలను పంపిణీ చేశారు. శ్రీమతి కకోడ్కర్ మాట్లాడుతూ 15 ఏండ్ల క్రితం స్వాతంత్ర్యయోధులు గావించిన పాటలేని త్యాగాల వలనే గోవా తిరిగి మాతృభూమి అంతర్భాగమయిందని చెప్పారు. 20 సూత్రాల కార్యక్రమం క్రింద తీసుకున్న చర్యలను పేర్కొన్నారు. నేటి సమస్యలు చికాకుపరుస్తున్నప్పటికీ స్వయంకృషి, ఆత్మ విశ్వాసంతో వాటిని పరిష్కరించుకుని లక్ష్య సాధించవచ్చని నూరి చారు. దివ్యేశ్వానికి భూమి అనే శాసనాన్ని కోర్టుల అధికారానికి లెబులవుంచవలసిందిగా తాము కేంద్రానికి సూచించామన్నారు.

నౌకాబల విమానాలు హాండని నదికై సాహస ప్రదర్శనలు గావించాయి. స్వాతంత్ర్య జ్యోతి'ని ధరించిన ప్రదర్శనలు మార్మగోవా నుంచి పణజీకి పూరేగింపుగా వచ్చారు. చరిత్రాత్మకమయిన ఆల్ హియా మైదాన్‌లో మార్మగోవా పురపాలక అధ్యక్షులు స్వాతంత్ర్య జ్యోతిని వెలిగించారు. సరిగా 30 ఏండ్ల క్రితం అక్కడే గోవా స్వాతంత్ర్య పోరాటం ప్రారంభమయింది.

రాష్ట్ర గవర్నరు శ్రీ వి. కె. బెవర్లీ, శ్రీమతి బెవర్లీ అతిథులకు విందు ఏర్పాటు చేశారు.

డెహ్రాడూన్, డిసెంబరు 20: ప్రపంచ ఖ్యాతి గాంచిన బంగ్లాదేశ్ జాతీయ పాపా భవుకిక యానికి 19 వ తేదీన ఇక్కడ వేదోక్తంగా అంత్యక్రియలు జరిగాయి. ఆయన కొద్దిరోజుల వ్యాధిగ్రస్తులై 18 వ తేదీన చనిపోయారు. వయస్సు 66 ఏండ్లు.

ఇంచుమించు అన్ని సాంస్కృతికేతరాలలోను ఆయన ప్రదర్శనలు ఇచ్చారు. ఆ పేదన జూన్ లో యుఎస్ ప్రాంతజీవనం గడుపుతూ వచ్చారు.

నగర గృహవసతి అభివృద్ధి సంస్థ అధిపతి

శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి

"పేరు గుర్తులేదు కాని ఒక ఆఫ్రికా దేశం అధ్యక్షుడి భార్యని ప్రధాన మంత్రి 'టీ'కిపిల్చారు. నమస్కారమన్నారు. 'అవిడకి ఇంగ్లీషురాదు, ఫ్రెంచిమాత్రమే. అయినా నేను అనువాదం చేసిపెడతాను'— అన్నారు. అంతకన్నా గౌరవం ఏమి ఉంటుందని వెళ్లాను. అన్నారు శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి ఈ విశేషరితో, ఆంధ్ర పత్రిక కార్యాలయానికి వచ్చినప్పుడు. ఆమె ఇంగ్లీషు, తెలుగు ధారాళంగా మాట్లాడుతారు, ఉర్దూ బాగా వచ్చునని తెలుస్తుంది. ఫ్రెంచి బాగా అర్థం అవుతుంది. కాని మాట్లాడే ధైర్యంలేదని ఆమె అన్నారు. అధునిక— సాంప్రదాయ పద్ధతులని కలిపి అలంకరణ చేసుకున్న శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి సికింద్రాబాదు మేయర్‌గా అందరికీ సుపరిచితులే. ఆ పదవిలో ఉండి మంచిపేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు ఆమె "హౌజా" లేక హౌసింగ్ ఎండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (నగర, గృహవసతి అభివృద్ధి సంస్థ)కి అధిపత్యం వహిస్తున్నారు.

నరూర్‌నగర్, ఇందిరా వనస్థలిపురం మొదలయిన కాలనీల అభివృద్ధికి చాలా ప్రచారమే వచ్చింది. దీనంతటికీ ఆమె చురుకుతనమే కారణం అంటే అతిశయోక్తి కాదనిపిస్తుంది.

"నిజం చెప్పాలంటే మాకు వచ్చే ప్రోత్సాహం అధికంగా ప్రధానమంత్రి, సంజయ్‌గాంధీలనే అనవచ్చు! డబ్బు చాలా వరకు మా ప్రయత్నాలతోనే సేకరించుకున్నాము. రు. 80 లక్షలు ఏ లాగో వచ్చాయి! ఇంకా చాలా రావాలి . . . ." అన్నారు ఆమె. "ఇక్కడ మాతో బాగా సహకరించినవారు శ్రీ వి. వి. రామారావు గారు. మొత్తం స్కీములు కొన్నివందల ఎకరాల వైశాల్యం కలవి. ప్రస్తుతం 170 స్థలాలు అమ్మాము. వీటికి 300 దరఖాస్తులు వచ్చాయి, లాటరీ వేసి అమ్మాము!"

— ఊరి బయటగాఉండే కాలనీలలో చదరపు మీటరుకి అధికంగా పుచ్చుకుంటున్నారేమిటన్న ఆరోపణ ఉన్నదని శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి అంగీకరించారు కాని అభివృద్ధిని దృష్టిలోకి తీసుకుంటే ఇది ఎక్కువ కాదన్నారు.

"మలక్‌పేట, రామచంద్రాపురం, నాచారం, జీడిమెట్ల ప్రాంతాలలోకూడా కాలనీలని అభివృద్ధి చెయ్యటానికి స్కీమ్‌లు ఉన్నాయి. పని జరుగుతోంది!" అని శ్రీమతి రెడ్డి చెప్పారు.

— స్థలాలు ఎక్కడ ఉన్నాయి, అన్న ప్రశ్నకి ఆమె:

"వీటిని కనుక్కునేందుకని ప్రత్యేకంగా 'టాస్క్‌ఫోర్స్' ఒకదానిని నడుపుతున్నాము! వాళ్ల వివరాలు తెలుసుకుని రిపోర్ట్‌చేస్తూ ఉంటారు!" అన్నారు.

మురికివాడల నిర్మూలన, బీదలకి ఇళ్లు కట్టించి ఇవ్వటం "హౌజా" సంస్థ చేస్తున్న మరొక పని.

"ఒక ఇల్లు రు. 5000 కి కట్టిస్తున్నామని తెలుసుకుని శ్రీ సంజయ్ గాంధి ఆశ్చర్యపోయారు. ఢిల్లీలో రు. 18000 ఖర్చు చేస్తున్నారు! ఒక్కొక్క ఇంటికి రెండు గదులు, ఒక పాయిఖానా, ఒక స్నానాల గది ఉంటాయి. వీటిని కట్టడంలో ఇళ్లు తీసుకునే వాళ్లు పాలు గొనటానికి అవకాశ ఏర్పాటుచేశాము. దీనివలన శ్రద్ధ ఎక్కువగానూఉంటుంది. ఖర్చూ తగ్గుతుంది! రెండు అంతస్థులకి తగిన పునాదులు వేయిస్తున్నాము.

"బీదవారి గృహాలు ఉండేచోట్ల కుటీర పరిశ్రమలకి ప్రోత్సాహం ఇచ్చి, ఆ పరిశ్రమల ఉత్పత్తి సూపర్‌బజార్‌లుకొనేట్లు చెయ్యటం ద్వారా రెండు మూడు సమస్యలు పరిష్కారం అవుతాయి" అని శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి వివరించారు.

వేరళలో శ్రీ బెర్లింగర్ ఆనే ఆర్కిటెక్ ఉన్నారు. ఆయన ఎంతో చవకగా ఇళ్లు కట్టించి ఇస్తున్నారు. యూనవ్‌గూడాలో ఒకచోట ఆయన సహాయాన్ని పొందటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి:— అని కూడా ఆమె చెప్పారు. అయిదు సంవత్సరాలలో రు. 10 కోట్లు కర్చు చెయ్యాలన్న పథకాలు ఉన్నాయిట.

శ్రీమతి సరోజినీపుల్లారెడ్డి మాట్లాడుతున్నప్పుడు పార్కులు, అందమయిన పరిసరాలు ఆమె దృష్టి లో ఎంతముఖ్యమో తెలుస్తుంది. న్యూఢిల్లీ, బెంగుళూరులలో పరిస్థితులని ఆమె జాగ్రత్తగా పరిశీలించి వాటిని తగినట్టుగా ఇక్కడి పథకాలలో అంశాలకింద వాడుకోవటానికి "హౌజా" ద్వారా ప్రయత్నిస్తున్నట్టు గ్రహించవచ్చు.

ఆంధ్రపత్రిక ప్రతినిధి

సమాచారం ఎలాగ తెలుస్తుంది మీకు? అన్న ప్రశ్నకి ఆమె:

"వీటిని కనుక్కునేందుకని ప్రత్యేకంగా 'టాస్క్‌ఫోర్స్' ఒకదానిని నడుపుతున్నాము! వాళ్ల వివరాలు తెలుసుకుని రిపోర్ట్‌చేస్తూ ఉంటారు!" అన్నారు.

మురికివాడల నిర్మూలన, బీదలకి ఇళ్లు కట్టించి ఇవ్వటం "హౌజా" సంస్థ చేస్తున్న మరొక పని.

"ఒక ఇల్లు రు. 5000 కి కట్టిస్తున్నామని తెలుసుకుని శ్రీ సంజయ్ గాంధి ఆశ్చర్యపోయారు. ఢిల్లీలో రు. 18000 ఖర్చు చేస్తున్నారు! ఒక్కొక్క ఇంటికి రెండు గదులు, ఒక పాయిఖానా, ఒక స్నానాల గది ఉంటాయి. వీటిని కట్టడంలో ఇళ్లు తీసుకునే వాళ్లు పాలు గొనటానికి అవకాశ ఏర్పాటుచేశాము. దీనివలన శ్రద్ధ ఎక్కువగానూఉంటుంది. ఖర్చూ తగ్గుతుంది! రెండు అంతస్థులకి తగిన పునాదులు వేయిస్తున్నాము.

"బీదవారి గృహాలు ఉండేచోట్ల కుటీర పరిశ్రమలకి ప్రోత్సాహం ఇచ్చి, ఆ పరిశ్రమల ఉత్పత్తి సూపర్‌బజార్‌లుకొనేట్లు చెయ్యటం ద్వారా రెండు మూడు సమస్యలు పరిష్కారం అవుతాయి" అని శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి వివరించారు.

వరంగల్లులో వైభవంగా గ్రంథాలయ వారోత్సవాలు

(స్వకీయ విలేఖరి)

వరంగల్లు, డిసెంబరు 20: వరంగల్లు జిల్లాలో గ్రంథాలయ వారోత్సవాలు, జిల్లా గ్రంథాలయసంస్థ ఆధ్వర్యాన హనుమకొండలోని కేంద్ర గ్రంథాలయంలోనూ, 14 శాఖా గ్రంథాలయాలలోను విస్తృత కార్యక్రమం ప్రకారం నిర్వహించబడినవి.

మొదటిరోజు సభకు ప్రముఖ న్యాయవాది శ్రీ కాళోజి రామేశ్వరరావు అధ్యక్షత వహించారు. సభలో స్వాగతోపన్యాసంచేస్తూ శ్రీ బి.దేవసుదేవరెడ్డి— "5000 జనాభా ఉన్న ప్రతిగ్రామంలో గ్రంథాలయాలు, తెరవబడ్డ ప్రయత్నంతో ముందుకు సాగుతున్నప్పటికీ, 14 గలు మాత్రమే తెరవగలుగటానికి, కేంద్ర గ్రంథాలయానికీ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయానికీ సరిపడేంత స్థలాన్ని విరాళంగా పొంది కంటిమేర భవనం నిర్మించుకోగలగటానికీ పరిమిత ఆదాయం, పరిమిత ప్రభుత్వ సహాయం కారణాలనీ, కంపౌండుగోడతో సహా విస్తృత సౌకర్యములుగల సమగ్రభవనం నిర్మాణం కొసం ప్రభుత్వం వారి ఆర్థిక సహాయం కొసం కృషిచేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

"విద్యాబడ్జెటు నుండి గ్రంథాలయజెటును కేటాయించి, గ్రామీణ ప్రాంతాలలో గ్రంథాలయాలు నెలకొల్పటానికీ, గ్రంథాలయ భవనాల నిర్మాణానికి, గ్రంథాలయ సంగతులకు ప్రభుత్వం విధిగా నిధులను విడుదల చేయాలన్నారు, సభాధ్యక్షులు శ్రీ కాళోజీ రామేశ్వరరావు.

హనుమకొండ నివాసి— మహేంద్ర కపూర్ అనువారు సంస్థకు రు. 1045 విలువ గల రిఫరెన్సు గ్రంథాలను విరాళంగ ఇచ్చినందుకు గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ పి. జనార్దనరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు ప్రకటించారు.

ఈ సప్తాహంలో వరసగా హైదరాబాదుకు చెందిన శివరాం పార్టీచే పల్నాటియుద్ధం, బుర్రకథ, శ్రీ ఎ. సురేందర్ న్యాయ విశ్లేషణ శ్రీ సోర్వారం జగన్నాథం అధ్యక్షులుగా 'విద్యార్థి కవి సమ్మేళనం', శ్రీ కె. చిరంజీవరావు అధ్యక్షతన, శ్రీ పి. జనార్దన్‌రెడ్డి స్వాగతించగా, డా. శేషవరపు రామకోటిశాస్త్రి, డా. సుబ్రహ్మణ్యాచార్యులుగార్లచే "శబ్దతత్వం" ఆను అంశంపై ప్రసంగం, "గ్రంథాలయాలు నాని ప్రాముఖ్యత" అంశంపై జానియర్ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీ, మసి లాడినము, విద్యాసంచబడి అశరు రోజున విశ్వేశ్వర సంస్కృతాంధ్ర కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. వెంకటాచార్య, ఇండియన్ హోజరీస్ బ్యాంకు మేనేజర్ శ్రీ కె. కె. రామానుజాచార్య, శ్రీ ఎన్. లక్ష్మణమూర్తి, శ్రీ డి. సోమేశ్వరరావుగార్ల ఉపన్యాసాలు— ఉద్గ్రామ్యాషాయిలాలు జరిగినవి. శ్రీ వి సుదేవరెడ్డి అధ్యక్షత, శ్రీ పి. జనార్దన్‌రెడ్డి స్వాగతము, శ్రీ చంద్రమౌళి వందనంతో కార్యక్రమాలు ముగిసినవి.

వాసవీ గ్రంథాలయం

వరంగల్లు వైశ్య విద్యార్థుల— యువకుల చొరవతో ప్రారంభింపబడి, వందలాది వదాన్య పాటక పోషకులచే ఎదిగి, ప్రస్తుత కార్యదర్శి శ్రీ వోముల జ్వాలా నరసింహారావుగారి కృషితో గత రెండు సంవత్సరాలలో రు. 37,000 లను శాశ్వత సభ్యత్వం లభ్యపరచుకొన్న, "వాసవీ గ్రంథాలయం" స్వంత భవనంలో, విస్తృత సాహితీ కార్యక్రమాలతో జాతీయ గ్రంథాలయ సప్తాహం జరుపుకున్నది.

ఈ గ్రంథాలయం నిర్వహించిన సభల్లో ఆంధ్ర గ్రంథాలయ సంఘం కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణం, సాహిత్య అకాడెమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు, కలెక్టర్ సతీమణి శ్రీమతి నందితారే, గ్రంథాలయంలో మహిళా విభాగాన్ని ప్రారంభించటం ముఖ్యవిశేషాలు.

కడపలో ఇ. ఎస్. ఐ. ఆస్పత్రి నిర్మాణం: అంజయ్య ప్రకటన

(స్వకీయ విశేఖరి)

కడప, డిసెంబరు 20: కడపలో ఇ.ఎస్. ఐ. ఆస్పత్రిని నిర్మించే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నదని కార్మికశాఖామంత్రి శ్రీ టి. అంజయ్య ప్రకటించారు. ఆయన ఇక్కడ [illegible] పెడ్‌క్యాట్రర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు స్వాతంత్ర్య జ్యోతిని వెలిగించారు. సరిగా 30 ఏండ్ల క్రితం అక్కడే గోవా స్వాతంత్ర్య పోరాటం ప్రారంభమయింది.

శాసనసభ్యులు శ్రీ వి. కె. బెవర్లీ, శ్రీమతి బెవర్లీ అతిథులకు విందు ఏర్పాటు చేశారు.

కార్మికులకు [illegible] పి. ఎల్. సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సల విషయంలో కడపజిల్లా, అక్కడ్నుంచి అధిగమించిందని అన్నారు. అక్కడ్నుంచి పైగా 6311 శస్త్రచికిత్సలు జరిపబడ్డాయని ఆయన చెప్పారు. కుటుంబనియంత్రణ శస్త్రచికిత్సలు చేయించుకునే కార్మికులకు ట్రాన్స్‌పిస్టర్లు, బహుకరించడానికి పరిశ్రమల యాజమాన్య వర్గాలు అంగీకరించినట్టు ఆయన తెల్పారు. కడపలో కొత్త ఆస్పత్రి నిర్మాణానికి గ్రాంటు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి సహాయనిధికి వెయ్యి రూపాయల చెక్కును ఆయన అందజేశారు. కార్మికులకు పారిశ్రామిక సంబంధాల అధికారి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలన్న ఐ. ఎన్. టి. యు. సి. జిల్లా విభాగం కోర్కెను అమోదిస్తూ ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలిస్తుందని మంత్రి చెప్పారు. కొత్త కార్మిక చట్టాలను చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని మరిని పంపవలసిఉన్నదనీ, కొన్ని ముఖ్యమైన సందర్భాలలో కేంద్రంతో సంబంధాలను నడపించాలని అయన కోరారు. కార్మిక చట్టాలలో మార్పులు తెవాలని ప్రభుత్వం గట్టిగా ఆలోచిస్తున్నదని ఆయన చెప్పారు. సబ్‌డివిజన్ కార్మిక సమీక్షా సంఘం సమావేశంలో మాట్లాడుతూ తెల్పారు. కడపలో పారిశ్రామిక సంబంధాల అధికారి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలన్న ఐ. ఎన్. టి. యు. సి. జిల్లా విభాగం కోర్కెను అమోదిస్తూ ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలిస్తుందని మంత్రి చెప్పారు. కొత్త కార్మిక చట్టాలను చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని మరిని పంపవలసిఉన్నదనీ, కొన్ని ముఖ్యమైన సందర్భాలలో కేంద్రంతో సంబంధాలను నడపించాలని అయన కోరారు. కార్మిక చట్టాలలో మార్పులు తెవాలని ప్రభుత్వం గట్టిగా ఆలోచిస్తున్నదని ఆయన చెప్పారు. సబ్‌డివిజన్ కార్మిక సమీక్షా సంఘం సమావేశంలో మాట్లాడుతూ తెల్పారు. కడపలో పారిశ్రామిక సంబంధాల అధికారి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలన్న ఐ. ఎన్. టి. యు. సి. జిల్లా విభాగం కోర్కెను అమోదిస్తూ ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలిస్తుందని మంత్రి చెప్పారు. కొత్త కార్మిక చట్టాలను చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని మరిని పంపవలసిఉన్నదనీ, కొన్ని ముఖ్యమైన సందర్భాలలో కేంద్రంతో సంబంధాలను నడపించాలని అయన కోరారు. కార్మిక చట్టాలలో మార్పులు తెవాలని ప్రభుత్వం గట్టిగా ఆలోచిస్తున్నదని ఆయన చెప్పారు. సబ్‌డివిజన్ కార్మిక సమీక్షా సంఘం సమావేశంలో

ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం పునరుద్ధరణ

హైదరాబాదు, డిసెంబరు 20: ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం పునరుద్ధరణ కోసం శ్రీ ఎ.ఆర్. కృష్ణ అధ్యక్షతన ప్రముఖులతో ఒక సంఘం ఏర్పాటయింది.

త్వరలోనే, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో సాంస్కృతిక సభలు జరపడాని ఈ సంఘం సంకల్పించింది.

శ్రీ పి. గోవింద పాణ్డరి, శ్రీ డి. సీతారామయ్య ఈ సంఘానికి ప్రధాన కార్యదర్శి. కోశాధికారిగా ఎన్నికయ్యారు. ప్రముఖులు బి. కృష్ణంరాజు, వి. వారాయణరావు, డి.కె. రావు, సి. బయ్యపరెడ్డి (ఎం.పి), బి. చంద్రశేఖరం, డా. వి. భద్రభరరావు ఎం ఎల్ ఏ, పి, పద్మనాభం (ఎం ఎల్ ఏ , ఎం.వి. సుబ్బారావు, ముమ్మకాని సుబ్బారావు ఉపాధ్యక్షులు

శ్రీ బి. ఇంద్రసేనరెడ్డి నిర్వాహక కార్యదర్శిగా, ఇ. సీతారామయ్య, ప్రసాద, డా. శంకరం, అత్తి, కృష్ణారావు, పి. ఆదినారాయణ, ఎన్. వి. ఎన్. రాజు, ఎం. ఎస్. మూర్తి, ఎ. వై. సంపత్కుమార్, వి డి యాల చంద్రశేఖరరావు సంయుక్త కార్యదర్శులుగా వుంటారు.

బాంకులు పేదల అవసరాలు తీర్చాలని రంగారెడ్డి ఉద్బోధ

(స్వకీయ విశేఖరి)

కర్నూలు, డిసెంబరు 20 : బాంకులు ధనికులకు సేవ చేయడానికి బదులు సామాన్యుల అవసరాలను తీర్చే ప్రజాసంస్థలుగా పని చేయాలని రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ పేదల రంగారెడ్డి ఆదివారం ఇక్కడ కరూరు వైశ్యా బాంకు 92వ బ్రాంచికి పారంభోత్సవం చేస్తూ తెల్పారు. కొత్త బ్రాంచిలను పట్టణాలు, నగరాలలో కాకుండా గ్రామీణ ప్రాంతాలలో ప్రారంభించాలని, గ్రామాలలో రైతులు ఎనభై శాతం మంది నివసిస్తున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో బాంకు బ్రాంచిలను ప్రారంభించడానికి 945 కేంద్రాలను గుర్తించినట్టు ఆయన తెలియజేశారు. సన్నకారు, పేద రైతులకు సాయం చేయడానికి రాష్ట్రములో మరో రెండు ప్రాంతీయ గ్రామీణ బాంకులను ప్రారంభించడం అవసరమని ఆయన వాక్కొ చెప్పారు. ఇరవై అంశాల ఆర్థిక కార్యక్రమంలోని పన్నెండు అంశాలు ప్రజలకు బాంకులు చేయవలసిన సహాయానికి సంబంధించినవే.

1969 లో ఆంధ్రప్రదేశ్‌లో 75000 మందికి బాంకు సేవలు లభిస్తూ ఉండేవి. అప్పుడు 578 బ్రాంచిలు ఉండగా ఇప్పుడు 1572 ఉన్నాయి. ప్రస్తుతం కేరళలో 14000 మందికి, కర్నాటకలో 15000 మందికి, తమిళనాడులో 19000 మందికి, ఆంధ్రప్రదేశ్‌లో 28000 మందికి ఒక బాంకు ఉన్నది. దేశం మొత్తంమీద సగటున 25000 మందికి ఒక బ్రాంచి ఉన్నది. నల్లగొండ జిల్లాలో 55000 మందికి, కరీంనగర్ జిల్లాలో 52000 మందికి ఒక బ్రాంచి చొప్పున ఉన్నది. ఈ అసమానతలను తొలగించి రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలలో మరికొన్ని బ్రాంచిలను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. సహకారోద్యమం పటిష్టంగా లేని ప్రాంతాలలో గ్రామీణ బాంకులను నెలకొల్పాలని ఆయన కోరారు. కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పై మాటలను ఉదహరిస్తూ ఆయన బాంకుల నుండి తీసుకున్న అప్పును తిరిగి చెల్లించడంలో ధనికుల కన్న పేదవర్గాలే శ్రద్ధ చూపిస్తున్నారని, ఈ విషయంలో పేదలు చిత్తశుద్ధితో, నీతి నియమాలతో వ్యవహరిస్తున్నారని చెప్పారు. కోస్తా జిల్లాలలో ఇటీవల తుఫానుల వల్ల, పంటలు మునుగుట వాటికి కలిగిన నష్టం రెండు వందల కోట్ల రూపాయిలు మొదలుకుని మూడు వందల కోట్ల రూపాయిల దాకా ఉన్నదని, ప్రభుత్వ అస్తికి కలిగిన నష్టం నలభై ఐదు కోట్ల రూపాయిలని ఆయన తెల్పారు. కర్నూలు జిల్లాలో అనావృష్టి ఫలితంగా అమ్మకంపన్ను రాబడి ఆదాయం బాగా తగ్గిపోయిందని ఆయన చెప్పారు.

శాసనసభ్యుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. బాంకు అధ్యక్షుడు, కార్యనిర్వాహకాధికారి శ్రీ పి. జి. శరణ్యన్ స్వాగత వచనాలు పల్కారు. అభివృద్ధి విషయాల అధికారి శ్రీ కె. నరసింహులు సందేశాలు చదివి వినిపించారు. వ్యవసాయ పరిణామ సంమార్యక్షుడు శ్రీ పాలాది రామయ్య సౌభాగ్య త్యోతిని వెలిగించారు. జిల్లా రైతు సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. రమురామిరెడ్డి, శ్రీ కె. వి. సత్యనారాయణ ప్రసంగించారు. శ్రీ పేదల రంగారెడ్డిని శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, శ్రీ పాలాది రామయ్య శాలువాలతో సన్మానించారు. మేనేజరు శ్రీ కె. బాలసుబ్రహ్మణ్యం వందన సమర్పణ కావించారు.

జిల్లాలో ఏర్పడ్డ దుర్భిక్షాన్ని గురించి మంత్రి జిల్లాకలెక్టరు శ్రీ బి. నాగేశ్వరరావు, జిల్లా రెవిన్యూ శాఖాధికారి శ్రీ టి. ఎస్. ఎస్. స్వామితో చర్చించారు. తర్వాత పత్రికా విలేఖరులు ఆలూరు తాలూకాలోని దుర్భిక్ష పరిస్థితిని గురించి, అక్కడ ఏర్పడ్డ మంచి నీటి కొరతను గురించి మంత్రికి తెలియచేశారు. పత్రికా విలేఖరులు ఇటీవల ఆలూరు తాలూకాను సందర్శించారు.

ప్రజా, సమాచార శాఖకు చెందిన ఆంధ్రప్రదేశ్ సినీ ఆపరేటర్ల సంఘం కర్నూలు జిల్లా విభాగం తమ వేతన స్కేళ్ళను పెంచవలసిందిగా కోరుతూ ఆర్థికమంత్రికి ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు. విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించిన వారిలో జిల్లా విభాగం అధ్యక్షుడు శ్రీ కృష్ణయ్యసెట్టి, శ్రీయుతులు శ్రీరాములు, బ్రహ్మం, యుగంధరుడు ఉన్నారు.

వడ్డీ వ్యాపారి హత్య కేసులో నిందితుల విడుదల

(స్వకీయ విశేఖరి)

ఏలూరు, డిశంబరు 19: తాడేపల్లిగూడెంకు చెందిన వడ్డీ వ్యాపారి మహ్మద్ యూసిఫ్‌సాహెబును హత్య చేశారనే ఆరోపణ బుజావు కానందున నిందితులు అడ్డాల సీతారామయ్య, పేక్ మరాబీలను విడుదల చేస్తూ జిల్లా జడ్జి శ్రీ పి.వి. రంగారెడ్డి తీర్పు చెప్పారు. అయితే దొంగసొత్తు కల్గి వున్నారనే నేరంపై వారికి ఒక ఏడాది కఠిన కారాగారశిక్ష విధించారు.

ప్రాసిక్యూషన్‌వారి కథనం ప్రకారం తాడేపల్లిగూడెంకు చెందిన వడ్డీ వ్యాపారి మహమ్మద్ యూసిఫ్‌సాహెబుకు స్త్రీ వ్యామోహం, మద్యపానం అలవాటు వుంది.

పోలీసు ఉద్యోగం నుండి బర్తరఫ్‌అయి, వ్యభిచార గృహం నడుపుతున్న అడ్డాల సీతారామయ్య, యూసిఫ్‌కు స్త్రీలను సరఫరా చేస్తూ, ప్రోనోటుపై అప్పు తీసుకుంటూ వుండేవాడు. పాలకొల్లుకు చెందిన షేక్‌మీరు బీబీ, యూసిఫ్‌తో అక్రమ సంబంధం ఏర్పరచుకొన్నది.

కస్పాపెంటపాడుకు చెందిన ఎరుబండి రాయుడుకు, సీతారామయ్యతో గల రిచయం పురస్కరించుకొని, యూసిఫ్ వద్ద అప్పు తీసుకుంటూ వుండేవాడు.

1976 జూలై 10 రాత్రి పై ముగ్గురు షేక్‌మీరాబీబీ ఇంట్లో సమావేశమై, యూసిఫ్‌ను హత్యచేసి, అతనివద్దగల నగలు, సొమ్ము అపహరించాలని కుట్రపన్నారు. దాని ప్రకారం ఎరుబండి రాయుడు, అడ్డాల సీతారామయ్య మీరాబీబి 14వ రాత్రి యూసిఫ్ ఇంటికి వెళ్ళి అతణ్ణి బాగా తాగించారు. తర్వాత అతను పడిపోయినప్పుడు అతని గొంతుకు గుడ్డకట్టి బిగించి ప్రాణంతీశారు. తర్వాత అతని శవాన్ని గోనె సంచిలో కట్టి ఏలూరు కాలవలో పడవేశారు.

షేక్‌మీరాబీబి యూసిఫ్ ఇంట్లోని నగలు, లొఖ్కం అపహరించి పారిపోయింది.

మహ్మద్ యూసిఫ్ పెద్ద కుమార్తు మహ్మద్‌షాజహాన్ చేసిన రిపోర్టు ననుసరించి అప్పటి సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరరావు దర్యాప్తు చేశారు.

యూసిఫ్ శవంమూట ఏలూరు సమీపాన పోతుమూరు వంటకాల్వలో జూలై 31వ ఏలూరు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

అయితే ఎరుబండి రాయుడు అప్రూవర్‌గా మారాడు.

ప్రాసిక్యూషన్ తరపున శ్రీ మాగంటి వేంకటేశ్వరరావు, ముద్దాయిల తరపున శ్రీ త్యోశ్యుల వెంకటేశ్వరరావు, శ్రీ వై. ఎస్. కృష్ణమూర్తి వాదించారు.

8 మాసాలుగా జీతాలులేని ఉపాధ్యాయులు

బందరు, డిసెంబరు 19: కృష్ణాజిల్లాలో సమారు వందమంది ఉపాధ్యాయులకు ఈ ఏడాది మార్చి ప్రారంభం నుండి టీచింగ్ గ్రాంటు విడుదల కానందున వివిధ ఎయిడెడ్ సెకండరీ పాఠశాలల్లోని వారు ఆర్థికబాధల్లో సతమత మవుతున్నారు. ఈ విషయంకృష్ణాజిల్లా బ్రాంచి ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ సెకండరీ స్కూల్స్ స్టాఫ్ అసోసియేషను కార్యదర్శి శ్రీ పి.వి. రాఘవయ్య, విద్యాశాఖ మంత్రికి వినతి పత్రం అందజేస్తూ వెంటనే టీచింగ్ గ్రాంటు విడుదల చేసి ఉపాధ్యాయులకు సహాయ పడాల్సిందిగా కోరారు.

మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధికి ఈ ప్రణాళికలో రు. 7 కోట్లు కేటాయింపు

మహబూబ్‌నగర్, డిసెంబరు 20: ఈ ప్రణాళికాకాలంలో మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధికి ఆరు సూత్రాల పథకం క్రింద రు. 6,67 కోట్లు కేటాయించినట్టు పంచాయతీరాజ్య కార్యదర్శి శ్రీ ఎస్. కె. పేట్ వెల్లడించారు.

జిల్లా పరిషత్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఇలా అన్నారు: ఈ మొత్తం ఇంతవరకు 1.58 కోట్లు, ఖర్చు పెట్టారు, రు. 109 లక్షల మేరకు పథకాలు చేపట్టడం జరిగింది. పాఠశాల భవనాలు, లోడ్లు మరమ్మతులకోసం ఈ మధ్య రు. 10 లక్షలు మంజూరు చేశారు. నీటి పారుదల సౌకర్యానికి, వ్యవసాయ అభివృద్ధికి కార్యక్రమాలు విరివిగా కొనసాగుతున్నాయి' అని వివరించారు.

క్రిస్టంపర్తి గొట్టపు బావిని ఆయన ప్రారంభించారు. మంగళకుంట తాండాలో కుటుంబ నియంత్రణ బిరాన్ని దర్శించారు. పరిషత్ హాలులో జరిగిన సమావేశానికి కలెక్టరు శ్రీ వి. ఆనందరావు అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ బి. సర సింగరావు నివేది సమర్పించారు.

సత్వర ట్రంక్ టెలిఫోన్

తంతి తపాలాశాఖ వారోత్సవాలను పురస్కరించుకుని మహబూబ్‌నగర్—హైదరాబాదుల మధ్య సత్వర ట్రంక్ టెలిఫోన్ సౌకర్యాన్ని రెవిన్యూ అధికారి శ్రీ ఎం. వారాయణరావు ప్రారంభించారు. ఇక్కడ నుండి గుంతకల్లు కూడా ఇటువంటి సదుపాయం కలగజేస్తున్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో శ్రీ ఎస్. విజయ రాఘవన్ స్వాగతం చెప్పారు.

తుఫాను బాధితుల నిధికి విరాళం

నీటి పారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం సిబ్బంది తు

గంటల పంచాంగం

1976 డిసెంబరు 21 మంగళవారం శ్రీ నలనామ సం. మార్గశిర బహుళ అమావాస్య ఉ. 7.38 ఏప్యా శుద్ధ పాడ్యమి తె. 4.39 మూల సా. 7.52 శేషవర్జ్యం 6.54 కు. వర్జ్యం సా.6.26ల 7.52 కు, వర్జ్యం తె.4.39ల 6.07కు 1976 డిసెంబరు 22 బుధవారం పుష్య మాసం శుద్ధ విదియ రా. 2.06, పూర్వాషాడ సా. 5.50, వర్జ్యం రా. 1.30 ల 2.50 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

ఆంధ్రపత్రిక

ఒరులే యివి యొసరించిన
పరవర యప్రియము తన మనంబు నమర్చు దా
నొరులకు నవిసేయుకునికి
పరాయణము పరమ ధర్మపథము శిల్పన్.
[మిహోధారతము.]

శ్రీ నలనామ సం. మార్గశిర బహుళఅమావాస్య
మంగళవారం

గృహ నిర్మాణం

భారతదేశంలో గృహ నిర్మాణాన్ని గురించి ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకోవటానికి మొదటి నుంచి ప్రయత్నిస్తూనే ఉంది. ఇళ్లు లేని సమాజాలు ఉండకూడదని అనిపించదు. అయితే, వాతావరణాన్నిబట్టి గృహనిర్మాణం మారక తప్పదు. ఈ రకం మార్పులో నిర్మాణ వస్తువుల పాత్ర అధికంగా ఉంటుంది. సాంఘిక భారాలనిబట్టి కూడా కట్టడాలు మారుతూ ఉంటాయి. వీటి విషయంలో నిర్మాణ వస్తువులు అవసరాన్ని మించిన పాత్రని నిర్వహిస్తూ ఉంటాయి. భారతదేశం అంతా ఒకే రకం వాతావరణం లేదు. వాడవచ్చునేమో కనుక్కోవాలి.

ఎండ, చలి, వాన–వీటిని దృష్టిలో ఉంచుకుని తగిన విధంగా గృహ నిర్మాణాలు జరగాలి. నగరాలలో చోటుకి ఇబ్బందిగా ఉంటుంది. కనుక విస్తీర్ణంకన్నా నిలువు ముఖ్యంగా ఉంటుంది. విత్తు పెరిగిన కొద్దీ నిర్మాణ వస్తువులలో వైవిధ్యం తగ్గుతూ ఉంటుంది. కలకత్తాలో రాష్ట్ర గృహనిర్మాణ మంత్రుల సమావేశంలో ఇళ్ళు కట్టటానికి కావలసినంతగా వనరులు లభించటం లేదేమోనన్న ఆందోళన వ్యక్తం అయింది. ఈ రంగంలో అభివృద్ధి అధికం కావటానికి కొన్ని విధానాలు అవలంబించాలన్న సూచనలు వెలువడ్డాయి. గ్రామ, ప్రాంతాలలో గృహ నిర్మాణాన్ని గురించి నిక్కచ్చగా శ్రద్ధ తీసుకోవాలన్న సూచనకూడా వెలువడింది. అభివృద్ధి కార్యక్రమాలకి తోడుపడే కేంద్ర గృహనిర్మాణసంస్థ ఏర్పాటు కావాలని సమావేశంలో ప్రాల గొన్న వారు సిఫారసు చేశారు. వల్లెటూర్లలో నిక్కచ్చగా కర్చుఅయ్యే వస్తువులతో పెద్దవిత్తున ఇళ్ళు కట్టటం వీలుకాదు. చవుకగా ఇళ్ళు నిర్మించటంకోసం ప్రయత్నాలు ప్రయోగాలు, పరిశోధనలు చాలా కాలంగా జరుగుతూనే ఉన్నాయి. ఇవి అంతగా ఫలితాలని ఇచ్చినట్లు తోచదు. పెద్దనగరాలలో స్థలాల మీద పన్ను పెంచి తగ్గించటానికి కొంతకాలంకింద చట్టాలు అమలు అయ్యాయి కాని ఇంతవరకు జరిగినది ఏమిటో స్పష్టంగా తెలియటం లేదు. వాస్తుశాస్త్రవేత్తలు గృహ నిర్మాణంలో పాశ్చాత్యదేశాల అనుకరణని తగ్గించుకోవటం అవసరం అనిపిస్తుంది. ఏ ప్రాంతంలో కట్టే ఇళ్లు ఆ ప్రాంతంలో జీవించేవారి సాంఘికాచారాలకి కూడా కొంత సరిపడేట్టుగా ఉండాలి. వస్తుతం ఉక్కుని అధికంగావాడే సిమెంట్ కాంక్రీట్ నిర్మాణం బాగా ప్రచారంలో ఉంది. దీని బదులు ఇతర నిర్మాణ పద్ధతులని వేటినయినా వాడవచ్చునేమో కనుక్కోవాలి.

నీటి కాలుష్య నివారణకు చట్టబద్ధమైన వ్యవస్థ

సేవ గ్రాం, డిసెంబరు 20: నీటి కాలుష్యం సమస్యను పరిశీలించి స్థానిక అధికార వ్యవస్థల ద్వారా తగు అదుపు ఆజ్ఞాయిపికి వీలుగా ఒక చట్టబద్ధమయిన వ్యవస్థను ఏర్పాటు చేయాలనిందిగా కేంద్ర ప్రభుత్వానికి అంటువ్యాధుల విషయాల ఆరవ జాతీయ సమావేశం విజ్ఞప్తి చేసింది.

"దేశంలో క్షయ వివరణ కార్యక్రమం సంతృప్తికరంగా సాగడం లేదు. 20 ఏండ్ల క్రితం సర్వే జరుపబడింది. కనుక మళ్లీ ఒకసారి దేశవ్యాప్తంగా ఈ వ్యాధి గురించిన వివరాలు సేకరించాలి. దానిని పునఃసమీక్షించి తగిన పద్ధతుల ద్వారా మరింత శ్రద్ధగా జరిపించే ఏర్పాట్లు చేయాలి. టి. సి. జి. టీకాలు చాలా ప్రయోజనకరం గనుక నిర్ణీత గడువులో అవసరం జరుపబడగల కార్యక్రమం రూపొందించి ఈ వ్యాధి సోకే వారికి సేవలు అందజేయాలి. క్షయ నిరోధక మందులను రోగులకు సురక్షితంగా లభించేలా చేయాలి. వారికి ఈ వ్యాధి గురించి విపులంగా బోధించాలి. వ్యాధికి సంబంధించి విధిగా అధికార ప్రకటన జరగాలి.

"స్కూళ్లలో దశలో పిల్లలకు క్షయ, మశూచి నిరోధక టీకాలు వేసేటట్లు తగు అధికార చర్యలు చూపాలని ఆదేశించాలి. పరిశుభ్రత టీకాలు ప్రజారక్షణ సందర్భంగా దీని ఇంకా శీఘ్రంగా వ్యాప్తిలోకి తీసుకురావాలి.

"మందులు, టీకాలు క్రమబద్ధం ఉన్నవి మంచివిగా ఉండేట్లు చూడాలి. మహారాష్ట్రంలో ఒక పట్టణంలో 11 వేలమందికి స్మాల్పాక్స్ సోకింది.. ఒక పట్టణం జనాభా 60 వేలు. ఏటా ఇలాంటి అంటువ్యాధుల సంభవిస్తూనే ఉంటాయి.

"మలేరియా అదుపు చెయడంలో మానవ కృషి లోపం కనబడుతుంది. వ్యాధి నిర్మూలన జరగలేదని చికిత్సలో లోపిస్తే పడరాదు. అవరోధాలు ఏవయినా ఉంటే తొలగించాలి.

"కుష్ఠువ్యాధి అదుపు కార్యక్రమాన్ని మరింత శ్రద్ధతో సాగించాలి. ఈ వ్యాధి తగ్గుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ప్రచారం ఎక్కువ చెయడం, వ్యాధి సోకిన వారిని గుర్తించడం బాగా సాగుతున్నందున ఇది సాధ్యమయింది.

"ప్రజారోగ్య రక్షణ గురించి ప్రజలకు బాగా బోధించాలంటే గ్రామీణ ప్రాంతాలలో ప్రజల అలవాట్లు, సంప్రదాయాలు గురించి విపులంగా తెలుసుకోవాలి. ఇందుకు గాను స్థానిక ఉపాధ్యాయులను, నాయకులను, వైద్యులను ఈ కార్యక్రమంలో సంబంధం పెట్టవలసి వస్తుంది.

"వైద్య విద్యార్థులు అంటువ్యాధుల గురించి కనీసం మూడు నెలల పాటు క్షుణ్ణంగా తెలుసుకోవాలి. ప్రతి అనుపత్రిలోను విడిగా ఇలాంటి వార్డు ఒకటి ఉండాలి. ఇది జరుగని పక్షంలో వైద్య విద్యార్థులకు వ్యాధిని గుర్తించడం, నిరోధక చర్యలు, అదుపు, గురించి సరిగా అవగాహన కాజాలదు.

కేంద్ర ప్రభుత్వానికి తమిళనాడు యువజన కాంగ్రెసు అభ్యర్థన

మద్రాసు, డిసెంబరు 20 : ధరల పెరుగుదలను అరికట్టే చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర గవర్నరుకు, కేంద్ర ప్రభుత్వానికి తమిళనాడు యువజన కాంగ్రెస కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. సరకు దిగుమతి చేసే వారి పైన, ఇతర సంఘ వ్యతిరేకుల పైన తీవ్ర చర్యలు గైకొనాలని తమ ఆర్థిక తీర్మానంలో పేర్కొన్నది. కార్యవర్గ సమావేశం 17వ తేదీన ఇక్కడ జరిగింది.

ఉత్పత్తి పెరుగుతూ, పారిశ్రామికశాంతి నెలకొన్న కూడ కొన్ని రకాల సరకులు ధరలు పెరగటం పట్ల ఆందోళన వెలిబుచ్చింది. ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను క్రమ పద్ధతిలో పెట్టాలని, మారు మూల గ్రామాలలో పున్న వారికి కూడ చవక దుకాణాల ద్వారా సరకులను అందజేయాలని సూచించింది.

కేరళ మిశ్రమ మంత్రివర్గం పనికి కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల పేచీ అడ్డు రాదు

కోజికోడ్, డిసెంబరు 20 : జాతీయ స్థాయిలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల మధ్య బయలుదేరిన విభేదాలు కేరళలో మిశ్రమ మంత్రివర్గానికి ఏ విధంగాను ఆటంకం కావని కేరళ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. కె. ఆంటోనీ ఆదివారంనాడు ఇక్కడ పత్రికలవారితో అన్నారు.

కేరళ మిశ్రమ మంత్రివర్గం కాలబద్ధమైన కనీస కార్యక్రమం ప్రాతిపదికన పని చేస్తోంది. ఈ మంత్రివర్గంలోని రెండు పార్టీల మధ్య అఖిలభారత స్థాయిలో వచ్చిన భిన్నాభిప్రాయం ఇక్కడ మంత్రివర్గం పని చేయడానికి ఆటంకం కాబోదు అని వివరించారు.

కొత్తగూడెం, డిసెంబరు 20: జన్నారం గ్రామంలో ఎస్సైయిజ అధికారులు దాడిచేసారు. 3లక్షల ఖరీదు చేసే సారాయిని స్వాధీనం చేసుకున్నారు.

స్త్రీలతో సహా మొత్తం 33 మందిని ఈ సందర్భంగా అరెస్టు చేశారు.

పూవుల పూత పగలు: రాత్రి

ఆదివారంనుండి మొక్కల వ్యాపకతకు కారణమైన పూలకు, ప్రాధాన్యతనిచ్చి అవినాభావ సంబంధమున్నది. పగలుసాయంత్రం ముఖ్యవృత్తిగాగల అధిక సంఖ్యాకులగు మన ప్రజకు పూలపై వున్న ఆసక్తి వాటి ద్వారా లభించు ధాన్యము వల్ల మొదలగునవి కాగా, ఒకే తరగతికి చెందిన మొక్కలు వున్నట్లుండి ఒకే కాలములో పూతకు వచ్చుట శాస్త్ర పరిశోధన దృష్ట్యా ఆసక్తికరమైన విషయము. ఎంతకాలం తరువాత, ఏ వేళలో పూయాలి అనేది మొక్కజొన్నకు 'జీన్స్' వాటి అది పెరుగు కాలావరణం మీద ఆధారపడి వుంటుంది. అట్టి వాతావరణ పరిస్థితులలో 1) పగలు, రాత్రులు కాలపరిమితి 2) ఉష్ణతుండ్యమైనవి.

పగలు - రాత్రుల కాలపరిమితి పూలు పూయడం పై ప్రభావాన్ని కలిగి వున్నదని విషయాన్ని గుర్తించి దానికి సహకారం పడిన వారిలో మొక్కజొన్న పరి (1898), ఇన్స్ (1918) అను వారిద్దరూ ఆ విషయాన్ని ప్రకటించారని తెలియజేసినది గార్డనర్ మరియు ఆల్లార్డ్ అనే అమెరికా వ్యవసాయ సంస్థకు చెందిన శాస్త్రవేత్తలు. వారు అంతా విషయంపై 1920 లో కృషి చేయగా క్రమశోధన జరిపి, 24 గంటలలో పగలు - రాత్రుల కాలపరిమితి మొక్కజొన్న పెరుగుదల–ముఖ్యంగా పూలు పూయడంపై తూలే ప్రభావాన్ని 'పొటో పీరియాడిజం' అనే పేరుతో వివరించారు. మొక్కలలో అధిక సంఖ్యలో పూలు పూయడానికి రాత్రి పగలు రాత్రుల కాలపరిమితుల పై ఆధారపడి పుష్పించే ప్రక్రియం నిర్విఘ్నంగా జరుగుతుంది. ఇక్కడ 'పగలు' కిరణజన్య సంయోగ క్రియకై సూర్యరశ్మి తీవ్రత లేక తగ్గుదల ద్వారా కాక, 24 గంటలలో జరిగేటట్లు (లేక దీర్ఘమైన) కాలపరిమితి అనగా రాత్రి పొడవు తగ్గించడం ద్వారా పూలు పూయడాన్ని నిర్ణయిస్తుంది. ఆసక్తి తెలుసుకోదగిన విషయం. అట్టి లక్షణ స్వభావానికి అవకాశమైన సూర్యరశ్మి కాలము.

డాక్టర్ జి.ఎస్.ఆర్. మూర్తి
(ఇంటర్ పొటాటో రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ విజయవాడ)

అయినప్పటికీ ఏ రకంగా విభజించినా, అందులో చాలా మొక్కలు ఒకే క్రింది పేర్కొనబడిన మూడు రకాలకు సమీపం చెందుతాయి.

1) పగలు తక్కువగా వున్నప్పుడు పూలు పూచే మొక్కలు.

ఈ మొక్కలు పూలు అనేవి పూయడానికి కాని లేక తొందరగా పూయడానికి గాని మనకి ప్రాముఖ్యత తక్కువగా గుర్తించబడుతూ పెద్దవిగానూ వుండాలి. అట్టి వారిలో ముఖ్యమైనవి వరి, చిక్కుళ్లు జాతికి చెందిన కొన్ని మొక్కలు. వరి పగలు ప్రాముఖ్యత తక్కువగా వున్నప్పుడు పూయడం తాడవడం కనబడుతూనే శెలవిన విషయమే. అలా గాక రాత్రి తక్కువగానూ, పగలు ఎక్కువగానూవుంటే పూయడం తాడవడం ఆలస్యం అవ్వవచ్చును లేక ఆకులు పూయక పోవచ్చును.

2) పగలు ఎక్కువగా వున్నప్పుడు పూలు పూచే మొక్కలు.

ఇవి పై రకానికి పూర్తిగా భిన్నమైన పరిస్థితి. అనగా పగలు విక్కువ, రాత్రి తక్కువగా వున్నప్పుడు పూలుపూయునవి. ఇట్టివానిలో గోధుమ, బంగాళదుంప మొదలగునవి కలవు.

3) పగలు రాత్రుల కాలపరిమితిచే పూలు పూచే కాలంలో సహకరించని మొక్కలు.

ఈ మొక్కలకు పూల పూయడానికి నిర్దిష్టమైన పగలు రాత్రుల అవసరం లేదు. అనగా వాటి కాలపరిమితి లేదా మొక్కలు పూలు పూచే సమయం పై ఎట్టి ప్రభావాన్ని కలిగి లేదు. ఇట్టివానిలో టొమాటో, బటాని మొక్కలు ముఖ్యమైనవి.

పైన పేర్కొనబడిన మొదటి రెండు రకాలలో పగలు కాలపరిమితికన్నా ముఖ్యమైనది రాత్రి కాలపరిమితి అని పరిశోధకుల్లు అభిప్రాయపడినది. అనగా 24 గంటల కాలంలో రాత్రి (నిశి) సమయం పూలు పూయడంపై అధిక ప్రభావాన్ని కలిగి వున్నది. అందువల్ల మొదటి తరగతి మొక్కలకు కొన్ని గంటలకు మించిన రాత్రి సమయం పూలు పూయడానికి అవసరం.

రెండవ తరగతి మొక్కలలో రాత్రి కొన్ని గంటలను మించితే పూలు పూయకుండా పోయడం గాని లేక ఆలస్యంగా పూయడం గాని చేస్తుంది. ఈ పగలు రాత్రుల కాలం నిర్దిష్టమైన పుష్కలత పరిధి సూర్యుని చుట్టడం కనుక్కోవలంలో ఏ ఒక్క రోజును తీసుకున్నా అది ఆ క్రితం సంవత్సరాలలో అదే రోజు ఎంత వున్నదో అంతే వుంటుంది. అందువలనే ఒకే రకమైన మొక్కలు సహజంగా సంవత్సరంలోని ఒకే కాలంలో పూలు పూయడం గమనార్హం.

పగలు రాత్రులను మొక్క ఏ విధంగా తెలుసుకోగలదు అనే ప్రశ్న సహజంగా కలుగుతుంది. వీటిని తెలుసుకోగల శక్తి ఆకులలో వున్నదని అని దీనిని గ్రహించి కొన్ని హార్మోన్లు మొక్కలలోగల పదార్థాలను తయారు చేసి కాండము ఆగ్ర భాగానికి పంపడం వల్ల అది మార్పు చెంది పూలుపూస్తుందని భావింపబడుతూనే వున్నది. ఆ విధంగా పగలు రాత్రుల కాలాన్ని గణించి ఆకులలోని పదార్థానికి ఫైటోక్రోమ్ అనే పేరు నిర్ణయం జరిగినది. ఈ ఫైటోక్రోమ్ ఆకులలో వున్నదన్న విషయాన్ని నిరూపించబడే గాక దాని వుండి విడదీసి చూపడం కూడా జరిగింది.

వ్యవసాయంలో పగలు రాత్రుల ప్రభావాన్ని గురించిన విజ్ఞానాన్ని పలు రకాలుగా వినియోగించుకోనవచ్చును. పూలు త్వరగా పూయడానికి పగటి కాలాన్ని కల్పిత క్రియం ద్వారా తగ్గించడం లేక పెంచడం, అలా అవసరం లేని మొక్కల (లక్ష కణాలలో) లో పూలు రాకుండా చేయడానికి లేదా పరిజ్ఞానాన్ని వినియోగించుకోవచ్చును. అలాగే పైన చెప్పబడిన తరగతులలో మధ్యగల తరగతికి చెందిన మొక్కలు - అనగా పగలు రాత్రుల పరిమితులచే ప్రభావితం కాని రకాలను తయారుచేయడానికి కృషి జరుగుతూ వున్నది. అట్టి రకాలు ఒకే ప్రదేశంలో పరివత్సరంలో ఏ బుతువులోనైనా వ్యవసాయానికి పనికి వచ్చును. రాత్రి పగలు అనేవి కేవలం మొక్కలు పూలు పూయడం పైనే కాక, చెట్లు, ఆకులు రాల్చడం, దుంపల మొక్కలలో దుంపలు ఊరడం ఆదిగా గల అనేకమైన ప్రక్రియలను ప్రభావితం చెయ్యగలవు.

విద్యార్థులకు మేలు

ఆర్యా, టైప్‌రైటింగ్ (హయ్యర్) పాసయినవారూ, కొంతమంది మెకానికల్ ఇంజన్లలో తప్పుతున్నారు. ఎందువలననగా, ఆ పరీక్ష వ్రాత పూర్వముగా జేనందున కొందరు భయస్థులు. శాఖవారు అడిగిన ప్రశ్నలకు తత్తరపాటుతో సరైన జవాబులు చెప్పలేకపోతున్నారు. రు. 50 ఫీజుకట్టి టైప్‌రైటింగ్ పాసై, మరో యాభై రూపాయలు మెకానికల్ పరీక్షకు కట్టి, డబ్బు వృధాయే కాకుండా, కాలాన్ని కూడా వృధా చేసుకోవలసి వస్తుంది. కాబట్టి సాంకేతిక విద్యాశాఖవారు మెకానికల్ పరీక్షను వ్రాత పూర్వకముగా చేసిన యెడల ఎందరో విద్యార్థులకు మేలు జరుగగలదని ఆశిస్తున్నాను.

వెలగలేటి రామలింగావారి, ఇంటర్మీడియట్, ఏ. ఎస్. ఏ. ఎల్. కళాశాల, ఆనకాపల్లి—531001.

తుమ్మపాలలో ...

ఆర్యా, అనకాపల్లి తాలూకా అయిన తుమ్మపాల గ్రామము పేజర్ వందాయితీ అయినప్పటికి ఈ గ్రామములో ఆసుపత్రి లేనందున ఇచ్చట ప్రజలు చాలమంది వ్యాధులంగు గురి అగుచున్నారు.

పట్నాల రమణ, తుమ్మపాల.

కరెంటు కొరత

ఆర్యా, మా నందికొట్కూరు తాలూకాలో గత కొంచెం రోజులుగా కరెంటు పోవుచున్నది. ప్రతిరోజు రాత్రి భోజనము చేయు సమయములో, చదువుకొను సమయములలో పోవుచున్నది. దీనివలన పల్లెకు పరీక్షలు వ్రాయు విద్యార్థులగు మాకు చాల అసౌకర్యముగా యున్నది. కరెంటు పోవుటవలన ఎన్నో పనులకు కూడ ఆటంకములు గలుగుచున్నది.

పి.ఎ. రమణప్రసాదు, రెండవ సంవత్సరము ఇంటర్మీడియట్, గవర్నమెంటు జూనియర్ కళాశాల, నందికొట్కూరు తాలూకా, (కర్నూలు)

తర్జనభర్జన అవాంఛనీయం

అయ్యా, ఆస్థానకవి నియామకంపట్ల మహాశయులు తీరని ఆవేశాలతో సూచించవలు కవుల వారి నవిషయములు యుక్తాయుక్తమే. కాని అవి రాను రాను కొన్ని ఆదారములనుబట్టి రాతిలో నందన చందనముగా రస్సెక్కుట హేమంత సమయముకాదు. ఇటువంటి అనర్థకాలు సహించి దీర్ఘాయువరులు అనలు అస్థానపీటం రద్దు కోరటం కవుల ప్రసక్తి యుత్తేకే అపారహేతు భంగం.

అస్థానపీటంకు కవిసార్వభౌమ విశ్వనాథ అస్థానమునకు ఆయనే సంభూతుడని జ్ఞాన సంపదగలవారు సహితము సంభోదించుట కవి ప్రసంనలకు వెన్నుపోటులాంటిదని ప్రతిఒకరికి అవగాహన మవుతుంది. ఇక్కడ దారాళములేని విమర్శలు యే ఒక్క రాజకార్యము అందే యిమిడియున్నవి. కాని రాజ ప్రజల మేద శక్తికి తోడుగా నిలిపి కవి సార్వభౌములకు ఎంతమాత్రము వర్తించదు.

అది ప్రారంభ దశనుండి పెళ్ళగిల్లి మన్నున రాజకార్యముల సారద్యమునందేమి! కవి చాతుర్య పాండిత్యమునందేమి! కళాభిమానుల నైపుణ్యమునందేమి! సంగీత సాహిత్య లక్షణకల గాన మాదుర్యమునందేమి! కాలచక్రము తిరుగాడినకొద్ది రాను రాను ఒకరు మిన్న మరొకరు నల్గిన మహాద్భుత నయనాలు మన ముక్కోటి ఆంధ్రుల పేరట విజయ శంఖనాదాలు వింకను మారుమ్రోగుతూనే ఉన్నాయ్. మనం వింటూనేయున్నాం.

అట్టి వారిలో మనకాలికుడైన కార్య దర్శికుడు ప్రజాభిమానుడు రాష్ట్ర ప్రగతికిలుడని పలువోట్ల ప్రసంచించబడుతున్న ముఖ్యమంత్రి జలగం వెంగళ రావుగారికి స్థానకవి యెన్నికవట్లు ఆయన కొక సమస్య కానేరదు. ఇందు నిమిత్తమై ఒక కవిరత్నాని సకాలములో వెలుగులోనికి తేగలరని నేను మిక్కిలిగా ప్రార్థించుచున్నాను.

డి. బెంజమిన్ ఫ్రాంక్లిన్, తోట్లవల్లూరు, కృష్ణాజిల్లా.

సమస్యల వలయంలో వేములవాడ

ఆర్యా! మా వేములవాడ జనాభా రావు 15 వేలయినా ఇచ్చట కూరగాయల మార్కెట్టులేక, నడివీధిలో కూరగాయలు పెట్టుకొని అమ్మవలసి వస్తున్నది. వివిధ రాకపోకల ఇబ్బందులవలన అమ్మేవారికి ఇటు కొనేవారికి కష్టమై వుంది. వస్త్రులు దినాలు చేసే గ్రామ పంచాయితీకి ఈ విషయంపై నిర్ణయం పెట్టించవేలేదు.

ప్రైవేటు డాక్టర్లవద్ద ఫీజులు దండించే స్థోమతలేని పేద ప్రజానీకపు ఆరోగ్య విషయంపై ఇచ్చట ఇంతవరకు ప్రభుత్వ ఆస్పత్రిలేదు. రెండు దశాబ్దాలనుంచి నడుపబడుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు స్వంత భవనం లేనందున వూరిపాకలో— సగం మిగతా సగం కూలిన పాత బంగళాలో లద్దెకు నడుపుచున్నారు. పై రెంటి నిర్మాణానికై నిధులు వసూలుచేసినా ఇంతవరకు నిర్మాణ పనులు లేవు.

వీధి మధ్యలోని పెద్ద దుర్గంధమైన ఒక మురుగుకాలువ, వీధులన్నియు చిత్తా చారం ఇనుకపేస్తే రాలని సొంతంతో అవరిశుభ్రమయమై ఉన్నా గ్రామ పంచాయితీకేగాని, పంచాయితీ సమితికి పట్టించుటకు వోచు కొలేక వివసులు అనేక అవలోక్య బధలకు గురియై గుచున్నారు.

ఇది క్షేత్రమహాత్మ్యమవలన వచ్చిపోయే ప్రయాణికుల సంఖ్య వివరీతంగా ఉంటుంది. ఆర్. టి. సి. వారి దయకు కనుక సరైన బస్‌స్టాండులేక విలువ నీడకు లగిన షెడ్డులేక ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురియగుచున్నారు. విలువేడు గోతులతో నిండియున్న ఈ బస్‌స్టాండులోని గోతులు పూడ్చి సరళం చేయడం చొప్పించుకు కంచర్ల సంవత్సరంలో దేవాలయం వారికిగాని, గ్రామ పంచాయితీకిగాని, ఆర్. టి. సి. వారికిగాని విమాత్రం శ్రద్ధ కట్టించుటలేదు.

ఇక బస్‌స్టాండ్‌నుంచి దేవాలయం వరకువేసిన 'తారురోడ్డు' ఇది కచ్చా రోడ్డు అని చెప్పకూడ వీలులేదు. గజం గజం గోతులు, చెల్లా చెదరం, ఇరుప్రక్కల మురుగు కాలువలతో ఆ రోడ్డు చెడిపోలేక ఒక బస్ నిలవలేక గగనమైపోయున్నది.

ఈ మధ్యలోనే గ్రామ పంచాయితీవారు పన్నులన్నియు రెట్టింపు చేశారు. 65 శాతంవరకు పురాతన ఇండ్లలో నివసిస్తున్న పేద ప్రజానీకానికి ఈ ఇండ్ల పన్నులు తలకు మించిన భారమైంది.

ఇక్కడి గ్రంథాలయానికి స్వంత భవనంలేదు. పుస్తకాల కొరత, పత్రికల కొరతతో వరమంతా మూతబడే ఉంటుంది. పోస్టాఫీసుకు స్వంత భవనం లేదు.

ఎస్. ఎస్. శర్మ, పత్రికా పాటకుల సంఘం కార్యదర్శి, పత్రికా పాటకుల సంఘం వేములవాడ—505302.

కడప-తిరుపతి బస్సులు

ఆర్యా! కడపనుండి తిరుపతికి, బస్సులు సరిగా నడపటలేదు. ఎక్స్‌ప్రెస్ ఆఫీసులో వచ్చే వేళ ఒకటి, బోర్డులోవున్న వేళ ఒకటి. బస్సులు వచ్చే వేళ ఒకటి బోర్డులో చూపించిన సమయానికి ఏవూరి బస్సులుకూడ. బస్సులు ఉన్న సమయంలో బోర్డులో వుండవు. బోర్డులోవున్న కొన్ని నడియాలలో బస్సులురావు ఇచ్చటనుంచి తిరుపతి యూనివర్శిటీలో చదువుకొను విద్యార్థులకు ఈ బోర్డు, ఎక్స్‌ప్రెస్ ఆఫీసు చాల కష్టాన్ని కలిగిస్తున్నాయి. కర్నూలుకుబస్సులురెండు విధాలుగా వున్నాయి (1)(ఫిక్స్డ్ పాసింజరు (2) ఎక్స్‌ప్రెస్). రెండోరకి గమ్యస్థానం చేరడానికి పట్టేకాలం ఒకటే. రెండూ ఒకే స్టాపులో ఆగుతాయి. కానీ రెండిటి చార్జీలలో వ్యత్యాసం మూడు రూపాయల అరవై పైసలు విజయవాడ, హైదరాబాదు మొదలైన రాత్రి సర్వీసు బస్సులలో సీట్లు నెంబర్ల ప్రకారం రిజర్వు చేసుకొంటారు. కొన్ని బస్సులలో సీట్లు నెంబర్లు వుండవు. ఆఫీసులో అడిగితే కండక్టరు చెబుతాడు కొమ్మంటాడు. దీనివల్ల చార్జీ చూసి రిజర్వు చేసే కొన్నవారికి ఇబ్బంది కలుగుతోంది. అనంతవురానికి ప్రొద్దున్న రెండు, మధ్యాహ్నం రెండు బస్సులున్నాయి. అన్నీ ప్యాసింజరు బస్సులే రెండు ఎక్స్‌ప్రెస్‌లుగా మారిస్తే బాగుంటుంది.

ఈ అవక తవకలన్నీ సరిదిద్దాలని ఆర్టీసీ అధికారులను కోరుతున్నాను.

టి. వి. బదరీ నారాయణరావు 51196
బల్లారిసేతూరావువీధి కడప—516001

సిరియా-ఈజిప్టు అధ్యక్షుల చర్చలు

కెయిరో, డిసెంబరు 20 : పశ్చిమాసియా సమస్య పరిష్కారానికి అనుసరించదగు దీర్ఘకాలిక విధానం గురించి ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్, సిరియా అధ్యక్షుడు హఫెజ్ అల్ అసద్‌ల మధ్య మొదటి విడత సంప్రదింపులు ఆదివారంనాడిక్కడ ప్రారంభమైనాయి.

కుబే రివల్లికన్ భవనంలో ప్రారంభమైన సంప్రదింపులకు ఉభయదేశాల విదేశాంగ శాఖా మంత్రులు, ఈజిప్టు యుద్ధ మంత్రి జనరల్ అజ్జెల్ ఘనీ గమసీ హాజరయినారు. గమసీ ఇటీవలే సిరియా—ఈజిప్టు సాయుధబలాల సేనానిగా నియమించబడ్డారు.

శనివారంనాడు శ్రీ అసద్ ఇక్కడికి వచ్చారు. ఈయన ఇక్కడ బుధవారం దాకా ఉండవచ్చునని అభిజ్ఞవర్గాలవారు తెలియచేశారు.

నీటిపారుదల శాఖ మంత్రి

హైదరాబాదు, డిసెంబరు 20 : మధ్యతరగతి నీటిపారుదల శాఖామంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు 25వ తేదీన హైదరాబాదులో బయలుదేరి కడప, నెల్లూరు వెళ్లారు. నెల్లూరు నీటిపారుదల పథకానికి శంకుస్థాపన చేసి బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఆ తరువాత తిరోబాన ఆయనలపైమల లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి, అదోనిలో ఎస్. జి. ఒ. గృహ కాంప్లెక్స్ శంకుస్థాపన చేసి, అదేరోజు రాత్రి రాజధానికి తిరిగివస్తారు.

పొన్నాలలో...
(10 రు. బహుమతి పొందిన లేఖ)

మా వూరి బస్టాండులో కూర్చునేందుకు బెంచీలు కూడా లేవు.

యం. హరికిషన్, పొన్నాల, సిద్దిపేట తాలూకా (మెదక్)

ఇరువారం సమస్య

మా వూరి గ్రంథాలయంలో పుస్తకాల కొరత ఏర్పడింది.

సి. నటరాజన్, 2—21 ఎ రవుండ్ రింగ్ వీధి, ఇరువారం (చిత్తూరు)

దినపత్రిక కొరత

పంచాయతీబోర్డు వారు దినపత్రిక తెప్పించటం లేదు.

యండాల వెంకటరంగయ్య, సి. వెంకటాపురం, వయాపిటికాయగుళ్ళ (ప్రకాశం)—523346.



అయోధ్యకాండ

యాబిజాల పద్మనాభస్వామి

55 వ సర్గ
ప్రయాణం

ఉపాధ్యాయేనే లక్ష్మణ
రామో లక్ష్మణ మబ్రవీత్
కృతపుణ్యాస్స్మ సౌమిత్రే!
మునిర్యన్నో నుకంపతే 11

ముగ్గురూ బయలుదేరారు ముని మరలి పోయిన తరువాత రాముడు లక్ష్మణుని చూసి సౌమిత్రీ! భరద్వాజ మహామునిని మనలనెంతో ఆప్యాయముగా లతిథి సత్కారంచేసి విడిది కల్పించాడు. ఏ లేదద లేక వివసించడానికి లగిన ప్రదేశం చెప్పాడు. అంతవరకు ఇంత దయగా మనలను చూశాడంటే మనం ఎంత పుణ్యాత్ములమని అనుకోవాలి అని అన్నాడు.

ఇతితోపురుషవ్యాఘ్రౌ
మంత్రయిత్వా సమస్వినౌ
సీతా మేవాగ్రతః కృత్వా
కాళిందీం జగ్మతుర్నదీమ్ 12

ఆ అన్నదమ్ములిరువురు మునిని గురించి చర్చిస్తూ పరంగా అనుకుని ఆతరాత్రి ఏమేమో అలోచించుకుంటూ సీతను ముందు నడిపిస్తూ యమునానది వద్దకి చేరారు.

లథాసాద్యరుం కాళిందీం
శీఘ్రస్రోతోపలాం నదీం
చింతయానౌ పదిరేసర్వే
నదీ పూర్ణ జలతీర వ: 13

యమున మహావేగముతో ప్రవహిస్తూంది. ముగ్గురూ దగ్గరకు వెళ్ళారు. ఇంత పడిగ పారుతూన్న యీ నదిని ఏ విధంగా దాటగలమని విచారించారు.

(సశేషం)



"ప్రేమ గుడ్డిది"

'ప్రేమకు లేవు సంకెళ్లు, మనసుకులేవు వాకిళ్లు' అన్న నారాయణరెడ్డిగారి మాటలు నూటికి నూరుపాళ్లు నిజం. ప్రేమించేమనసు బాహ్యసౌందర్యానికన్నా, హృదయ సౌందర్యానికే ప్రాధాన్యతనిస్తుంది. అంద చందాలు, అంతస్తులు, గుణగణాలు పీటమ్మింటితో నిమిత్తం లేకుండానే కొన్ని కొన్ని హృదయాలు మమతలు పెంచుకుంటాయి. వరసలు కలుపుకోవాలని కలలు కంటాయి. అలాంటి కోవకు చెందిన స్త్రీమణి కల్పన (జయచిత్ర) అనుకోని పరిస్థితులలో మురళీమ

బాలభటసంఘాల వైశిష్ట్యం: మంత్రి దేవానందరావు ప్రశంస

సంగారెడ్డి, డిసెంబరు 20: బాలబాలికలు శారీరక, బుద్ధి వికాసాలకు బాలభట సంఘాలు తోడ్పడతాయని టూరిజం లైబ్రరీ శాఖ మంత్రి డా॥ పి. హెచ్. దేవానందరావు ఉద్ఘాటించారు.

మెదక్‌జిల్లా భారత్ స్కౌట్స్—గైడ్స్ జిల్లా ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఇలా ప్రకటించారు.

ఈ రాష్ట్ర సమారు: వెయ్యిమంది బాలభటులు పాల్గొన్నారని జిల్లా కలెక్టరు శ్రీ వి. వాంగ్‌చిన్ వెల్లడించారు. ఈ బాలభట సంఘాలు వివిధ ప్రదేశాలలోని 95 విద్యాసంస్థలను చెందినట్టు ఆయన తెలియజేశారు.

శ్రీమతి హెచ్. గ్రేసీ వాంగ్‌చిన్ ఆధ్వర్యంలో ఆకర్షణీయమైన సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

ఈ సందర్భంగా జిల్లా భారత్ స్కౌట్స్—గైడ్స్ భవనాన్ని రాష్ట్ర కమీషనర్ శ్రీమతి బళ్లయ్య ప్రారంభించారు.

శ్రీమతి సుమర్ధ దేవానందరావు వివిధ కార్యక్రమంలో పాల్గొన్న 60 మంది బాలభటులకు పతకాలు పంచిపెట్టారు.

కలెక్టరు వి. వాంగ్‌చిన్ ఎగ్జిబిషన్ను ప్రారంభించారు. జిల్లా డిప్యూటీ అధికారి శ్రీ ఎస్.ఎస్. పరిహార్, శ్రీయుతులు జి.వి. రామారావు (జహీరాబాద్), నారాయణ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ ఎస్. ఎల్. ప్రసాదరావు సినిమా సమర్పించారు. శ్రీ ఎ. వి. సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

గ్రంథాలయంలో సమావేశం

స్థానిక జిల్లా గ్రంథాలయ కేంద్రంలో ఏర్పాటుచేసిన జిల్లా కలెక్టరు వి. వాంగ్‌చిన్ అధ్యక్షత వహించారు. మంత్రి పి. హెచ్. దేవానందరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు.

గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు శ్రీమతి సుమర్ధ దేవానందరావు బహుమతులు పంచిపెట్టారు.

జిల్లా లైబ్రరీ చైర్మన్ శ్రీ ఎస్. సరోజింగరావు స్వాగతం చెప్పారు. క్యూరేటర్ శ్రీ జ్ఞాన్ మంజూర్ వందన సమర్పణ గావించారు.



ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఈ నెల 14న నిజామాబాదు సమావేశంలో మాట్లాడుతున్నారు. (ఎం. ఎల్. ఏ.) గానంలో జిల్లా బంజారా మహాసభని ప్రారంభించినప్పటి చిత్రం. (ఎం. ఎల్. ఏ.) శ్రీయుతులు జి. రాజారాం, శ్రీనివాసరావు (ఎం. ఎల్. ఏ.) ముఖ్యమంత్రి, రాజారావు మహారాజు (జంబరాం గురువు), డా. చక్రధర్ (ఎం. ఎల్. ఏ.), అమర్‌సింగ్ రాథోడ్ (ఎం. ఎల్. సి), మోజీరాం నాయక్ మొదలైనవారు చిత్రంలో వున్నారు.

నల్గొండ జిల్లా సైన్సు ఎగ్జిబిషన్ ప్రారంభం

(స్వకీయ విలేఖరి)

మిర్యాలగూడెం, డిసెంబరు 20: నల్గొండ జిల్లా అన్నివిధాలా కంటె వెనుకబడి వుంది. ఇక్కడ ఆక రాష్ట్రపు చాలా తక్కువగా వుంది. నూటికి 11 మంది చదువుకొని వున్నారు. ఏ, బి జిల్లాలలో నూటికి 252 వంతు లున్నారు. జిల్లాలో ఆక రాష్ట్రపులను పెంపొందించే విమిత్తం భువనగిరిలో 14 జర్మన్ సిటకాలను ఏర్పాటు చేశాము. ఈ జిల్లాలో 10వ తరగతి ఫలితాలు 14 శాతం మాత్రమే వచ్చాయి. ఇంకా ఎక్కువ ఫలితాలను తీసుకురావడానికి కృషి చేయాలని ఇక్కడ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సైన్సు ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తూ విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు తెలియజేశారు.

మనదేశం పల్లెలలోను, పెద్దజిల్లాలలోను ముందడుగు వేసింది. ప్రగతి పథంలో పయనిస్తోంది. అందుకు ఈ ప్రగతి మన పిల్లల మనస్తత్వాలే మారి, వారి పేరాశక్తి మారి అభివృద్ధి పురోగమిస్తున్నారు.

టెలి కమ్యూనికేషన్స్ ప్రదర్శనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 20: టెలిఫోన్ వినియోగదారుడ్ని కుక్కగాను, ఆపరేటర్‌ను పక్షిగాను చిత్రీకరించిన ఒక చిత్రం ఇక్కడ ఏర్పాటు చేసిన టెలి కమ్యూనికేషన్స్ ఎగ్జిబిషన్‌లో చూపరులను బాగా ఆకర్షించింది.

'ఇదే విషయం'ని పబ్లిక్గా—'ఇది అందరు వినియోగదారులకు వర్తించేది. కేవలం మొరిగే వాళ్లకు మా తమే' అని సవ్యమైన సమాధాన మిచ్చారు ఒక రేడియో ఆపరేటర్.

ఈ ఎగ్జిబిషన్ టెలిఫోన్ ఉపయోగించే ప్రతి పౌరుడూ చూసి తీరవలసిందిగా అనిపించింది. 'టెలిఫోన్ పని చేసే విధం, వినియోగించడంలో ప్రజలు వహించవలసిన జాగ్రత్తలు సవివరంగా ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు.

కేవలం టెలిఫోన్స్‌కు సంబంధించిన పరికరాలు మాత్రమే కాకుండా అపరేటర్లు స్వయంగా తయారు చేసిన బొమ్మలు, వేసిన చిత్రాలు కూడా ఈ ప్రదర్శనలో వుండటం ఒక విశేష ఆకర్షణ. అఖిలభారత తంతి తపాలాశాఖ ప్రదర్శనలో పాల్గొని పతకం పొందిన శ్రీమతి టి. పద్మావతి గాంధీజీ పర్ణచిత్రంతోపాటు, శ్రీమతి కె. మాధవీ విశ్వనాథం, ఆర్. లక్ష్మీకుమారి, కుమారి వి. యోగం (శ్రీయుతులు శ్రీనివాస్, ప్రేమానంద్, ఎమ్. వెంకటేశ్వరరావు మొదలైనవారి కృషి ఈ ప్రదర్శనలో హైలైట్‌గా వుంది.

శ్రీ పి. ఎల్. నరసింహాచారి అదనపు బాధ్యతలు

హైదరాబాద్, డిసెంబరు 20: పోస్టల్ అండ్ టెలిగ్రాఫ్స్ డైరక్టరు శ్రీ పి. ఎల్. నరసింహాచారిని రాష్ట్రపూలు పరిశ్రమల సంస్థకు సంచాలకుడిగా హైదరాబాద్ నిధిగాని వర్సిటీ ఇన్‌చార్జిగా నియమించారు. ఆయన రాష్ట్ర టెక్స్‌టైల్ కార్పొరేషన్స్ కో ఆపరేటివ్ సొసైటీ మేనేజింగ్ డైరక్టరు పదవితో పాటు ఈ పదవులు కూడా నిర్వహిస్తారు.

అర్థికకార్యక్రమం అమలులో యువజనకాంగ్రెస్ సాహసం

(స్వకీయ విలేఖరి)

విర్యాలగూడా, డిసెంబరు 19: హరిజనుల భూమిని స్వంతం చేసుకుని మకుటం లేని మహారాజులుగా ఏలుతున్న భూస్వాముల నుండి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నిజాయితీగా పోరాడి అనేకగ్రామాల పుంది. అక్కడి పేదలు వెట్టి చాకిరీకి వ్యతిరేకులు. అక్కడున్నభూస్వాముల అత్యవసర పరిస్థితిని లెక్కచేయకుండా 20 సూత్రాల పథకం వెలుగు ప్రజలపై ప్రచారంచేయడం మీసంమీద చేలువేసి పెత్తనం సాగిస్తున్నారు.

హరిజనులకు చెందిన బంచరాయి భూమి పలు గురు పెత్తందార్లు హస్తగతం చేసుకున్నారు. భూమిని దున్నుకోడానికి పోయిన హరిజనులను కాళ్ళు, చేతులు విరగగొట్టి ప్రతాపం చూపించారు.

అక్కడి ప్రజలు అన్యాయాలను కళ్లతో చూడటమేతప్ప, నోటితో చెప్పుకోలేని అమాయకులు, అనక్షరులు.

ఈ విషయం యువజన కాంగ్రెస్ వారికి చూచాయగా తెలిసింది. శాసన సభ్యుడు శ్రీ తిప్పన కృష్ణారెడ్డి నాయకత్వంలో వెంటనే రంగంలోకి దుముకారు.

భూమి పుట్టుపూర్వోత్తరాలు తెలుసుకున్నారు. భూస్వాములనుండి భూమి స్వాధీనం చేసుకుని, న్యాయంగా చెందవలసిన వారికి అప్పగించారు. దగ్గరవుండి భూమిని దున్నించి వారికి పెత్తందార్లవల్ల కలిగే హాని ఏదీ వుండదని హామీ చ్చారు.

విర్యాలగూడా యువజన కాంగ్రెస్, అన్నారం సర్పంచ్—యువజన కాంగ్రెస్ సంఘాలకు చెందిన కార్యకర్తలు శ్రీయుతులు ఎం. డి. ఖాసిం డి. దాగా నాయక్, జి. గోపాలరెడ్డి, హుస్సేన్ ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం గావించారు.

సంజయ్ పర్యటన: స్వాగత సత్కారాలు

ఖమ్మం, డిసెంబరు 19: శ్రీ సంజయ్ గాంధీ ఈ నెల 25 న ఖమ్మం జిల్లాలో పర్యటించుచున్న సందర్భంగా వారికి ఘనమైన స్వాగత సత్కారాలు నివ్వడానికి ఏర్పాట్లు జిల్లా యువజ కాంగ్రెసు అధ్యక్షులు బి. జలగం ప్రసాదరావు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వై. రంగారెడ్డి ప్రత్యేకంగా చూసున్నారు.

కొత్తగూడెంలో జరిగే బహిరంగ సభకు రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే ప్రజలకు తగిన వసతి సౌకర్యాలు, తదితర ఏర్పాట్లు చూచేందుకు జిల్లాలో సుమారు 5 వేలకు తక్కువగా గాకుండా వలంటీర్ దళాలను జిల్లా యువజ కాంగ్రెసు సమీకరిస్తున్నదని, ఆ సంస్థ అధ్యక్షులు శ్రీ ఎం. ప్రసాదరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

స్వ. వి.

పారిశ్రామిక కార్మికులకు సంజయ్‌గాంధీ హెచ్చరిక

బంగెడ్పూరు, డిసెంబరు 20: సంకుచిత స్వార్థ పరులకు తమ స్వప్రయోజనాలు సాధించు కునేందుకు సమ్మెలను రెచ్చగొట్టకుండా జాగ్రత్తగా ఉండండి అని పారిశ్రామిక కార్మికులను శ్రీ సంజయ్‌గాంధీ శనివారంనాడు హెచ్చరించారు.

ఇక్కడ జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, ఇప్పుడు సామ్రాజ్య వాద వ్యతిరేకత చలామణి అవుతున్న వారే 1942లో కాంగ్రెస్ స్వాతంత్ర్య పోరాటం జరపుతుండగా బ్రిటిష్ వారితో కుమ్మక్కు అయినవారన్నది గుర్తించుకోవాలి అని ఆయన అన్నారు.

ఇటీవల వారు కాంగ్రెస్ సామాజిక వాదులతో చేతులు కలుపుతోందని ఆరోపిస్తున్నారని చెప్పారు.

ప్రమోషన్లలో కూడా రిజర్వేషన్ల నిబంధన పాటించాలని షెడ్యూల్డ్ తెగల విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు 20: ప్రముఖులు బి. పి. రమణనాయక్, గవరాం, పి. హెచ్. గోపయ్య నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సిబ్బంది సంక్షేమ సంఘ ప్రతినిధి వర్గం పోయిన గురువారంనాడు షెడ్యూల్డ్ కులాలు, తెగల సంక్షేమానికి సంబంధించిన పార్లమెంటరీ సంఘాన్ని కలుసుకుని విపులంగా చర్చలు జరిపినట్టు సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. హెచ్. గోపయ్య వెల్లడించారు.

ప్రతినిధివర్గం ప్రభుత్వోద్యోగాలలో నియామకాలు, ప్రమోషన్ల విషయంలో, ప్రమోషన్ దశలో కేటాయింపుల నిబంధనను పాటించకపోవడం వల్ల గిరిజన ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వివరించారు. విపులమైన, సమగ్రమైన విజ్ఞప్తిపత్రాన్ని సమర్పించింది. పార్లమెంటరీ సంఘం వారి విజ్ఞప్తిని సావధానంగా విని తగు చర్య తీసుకోవడానికి హామీ ఇచ్చింది.

విజ్ఞప్తిపత్రంలోని విషయాలు—

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ తెగలకు ఉద్యోగాల కేటాయింపు నిబంధనను మొట్టమొదట వారిని ఉద్యోగంలో చేర్చుకునేటప్పుడు మాత్రమే పాటిస్తున్నది. కాని ఒక తరగతి నుండి మరో తరగతికి ప్రమోషన్ ఇచ్చేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిబంధనను ఎంతమాత్రం పాటించడంలేదు. పు అందువల్ల షెడ్యూల్డ్ తెగలవారు ఎన్నాళ్లయినా ఆ ఉద్యోగంలోనే ఉండిపోతున్నారు. అందువల్ల ప్రమోషన్ల లాలూకు ప్రతి ఘట్టంలో అన్ని తరగతుల ఉద్యోగాలలో ఈ నిబంధనకు విధిగా పాటించేట్టు రాష్ట్ర ప్రభుత్వానికు ఆదేశాలు జారీ అయ్యేట్టు చూడాలి.

కేంద్ర పబ్లిక్ సర్వీసు కమీషన్, ప్రభుత్వ రంగ సంస్థలు, రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషన్లు ప్రకటించే ఉద్యోగాలకు సాధారణంగా అనుభవం ఉండాలని కోరారు. ఉద్యోగం చేరే అవకాశం ఇవ్వకపోతే అనుభవం సంపాదించడం సాధ్యంకాదు కాబట్టి షెడ్యూల్ తెగల అభ్యర్థుల విషయంలో ఈ నిబంధనను సడలించడం గురించి ఆలోచించాలి.

రాష్ట్ర ప్రభుత్వంలోని ఇంచు మించు అన్ని శాఖలలో, ప్రభుత్వరంగ సంస్థలలో, చట్టబద్ధమైన సంస్థలలో కంపెనీలలో గిరిజన ప్రాతినిధ్యం పూర్తిస్థాయిలో లేదు. ఇదివరలో జరిగిన అన్యాయాన్ని తొలగించడానికి వెనకటి ఖాళీలన్నిటినీ భర్తీ చేసేందుకు ప్రత్యేకంగా షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు ప్రత్యేక నియామకాలు జరపడం అవసరం.

ఏటా షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు కేటాయింపబడిన ఖాళీలు కొన్ని మురిగిపోతున్నాయి. ఇందుకు తగు అర్హతలుకల అభ్యర్థులు లేరన్న సాకు చెబుతున్నారు. మొదట అభ్యర్థులను ఎంపికచేసే వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తే వారు సమర్థంగా పని చేయగలరు.

ఇటీవల తెలంగాణా ప్రాంతానికి చెందిన బంజారాలు, యానాదులు, ఎరుకలను షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చారు. అందువల్ల కేటాయింపుల శాతాన్ని నాలుగు శాతం నుండి ఏడు శాతానికి పెంచడం అవసరం.

షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు ఉద్యోగాలలో చేరడానికి వయోపరిమితి ఐదు సంవత్సరాలు పెంచుతున్నారు. అంటే వారి సర్వీసు కాలం ఐదు సంవత్సరాలు తగ్గిపోతున్నది. కాబట్టి వారి సరవీ విరమణ వయస్సును ఆ మంత్రి పెంచాలి.

నాన్ షెడ్యూల్డ్ తెగలకు కూడా చదువు, ఉద్యోగాలలో కేటాయింపులు జరగాలి.

రాష్ట్ర పబ్లిక్ సర్వీసుకమీషన్‌లో షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్యానికి తక్షణావకాశాన్ని కలిగించాలి.

షెడ్యూల్డ్ తెగల సిబ్బంది సంఘాలను గుర్తించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సిఫార్సు చేయాలని ప్రతినిధివర్గం పార్లమెంటరీ సంఘాన్ని కోరింది.

బ్రెజ్నెవ్‌కు ఆర్డర్ ఆఫ్ లెనిన్ బహూకరణ

మాస్కో, డిశంబరు 20: పార్టీకి, దేశానికి చేసిన సేవలకు గుర్తింపుగా రష్యన్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి లియొనిడ్ బ్రెజ్నెవ్‌ను ఆదివారంనాడు అత్యున్నతమంగా గౌరవించడం జరిగింది. ఆయన 70 వ జన్మదినోత్సవ సందర్భంగా ఈ సన్మానం ఏర్పాటైంది.

ఆర్డర్ ఆఫ్ లెనిన్ బిరుదును, సోవియట్ వీరుడుగా "గోల్డ్ స్టార్"ను, బంగారు ఖడ్గాన్ని ఆయనకు రష్యన్ అధ్యక్షుడు శ్రీ నికోలాయ్ పొడ్గార్నీ యంగా బహూకరించారు.

ఈ సన్మానసభకు సోవియట్ నాయకులు, సోషలిస్టు దేశాల ప్రభుత్వాల, పార్టీల అధినేతలు హాజరైనారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 20: ఒరిస్సాలో క్షామానికి గురయిన ప్రజలకు సహాయ కార్యక్రమాలు చేపట్టవలానికాను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రు. 5 లక్షలు మంజూరు చేశారు.

అనంతపురం జిల్లాలో బావులకు రు. 25 లక్షలు

అనంతపురం, డిసెంబరు 19: ఈజిల్లాలో కరువు పనుల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వము కే ఇంతవరకు రూ. 68 వేల రక్షలలో 25 లక్షలు మంచినీటి బావులకు, కమ్యూనిటి బావులకు, 25 లక్షలు తక్కువ బుణాలకు విడుదలచేసామని జిల్లా కలెక్టర్ కె. యస్. శర్మ చెబిపారు. భైరవ విలిప్ప (సాకెట్టు క్రింద కాలువలను రిపేరు చేయుటకు 3 వేలరక్షలు, మెరక నీటి పనులకు 15 లక్షలు ముందే విడుదల చేసామన్నారు.

స్వ. వి.

బొంబాయి, డిసెంబరు 20: హర్యానాలో ఎమర్జెన్సీ ప్రకటించాక ఇప్పటి వరకు ఒక్క వర్తకుడు కూడా 'మీసా' క్రింద అరెస్టు కాలేదని ముఖ్యమంత్రి శ్రీ బనారసీ దాస్ గుప్త చెప్పారు.

భారత్ వాణిజ్య మండలి స్థాగతానికి సమాధాన మిస్తూ తమ రాష్ట్రంలో ప్రభుత్వానికి వాణిజ్య పరిశ్రమల వర్గాలకు సద్భావ చాలావరకు సద్భావ సంబంధాలు ఏర్పడివున్నవని చెబిపారు. వర్తకులు పీలయంతవరకు ప్రభుత్వానికి సహకారం ఇస్తూనే వున్నట్టు స్పష్టం చేశారు.

అని ఆయన అన్నారు. పుడు వారు కాంగ్రెస్ సామాజిక వాదులతో చేతులు కలుపుతోందని ఆరోపిస్తున్నారని చెప్పారు.

అమెరికన్ నాయకులకు, అధికార్లకు దక్షిణకొరియా రాయబారి లంచాలు

ఉద్యోగాలు పోయిన తాత్కాలిక సిబ్బంది: ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

కర్నూలు, డిశంబరు 19: కర్నూలు జిల్లాలో ఒక ఏడాది మొదలుకొని ఆరేళ్లవరకు పనిచేస్తున్న 246 మంది తాత్కాలికోద్యోగులకు ఉద్యోగాలు పోయాయని తెలుపుతూ కర్నూలుజిల్లా ఎస్. జి. ఒ. ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ జి.ఎం. కాశీవిశ్వనాథం ముఖ్యమంత్రికి ఒక దరఖాస్తు పెట్టుకున్నారు. మొత్తం 595 ఖాళీలున్నాయని, కాని వీరు ఎంపిక కాలేదని ఆయన తెలియజేశారు. వీరిలో కొందరికి ఇబ్బందులు బ్లిక్ సర్వీసుకమీషన్ చేసే పెక్షన్లకు వయస్సు దాటిపోయిందని, ఎక్కువ అర్హతలు వున్న, అంగవికలురైన మాజీ సైనికులు ఎంపిక కాలేదని ఆయన చెప్పారు. వీరికి పెళ్లిళ్లు జరిగాయి. పిల్లలు కూడా వున్నారు. ఆఫీసు పనివీరికి కుటుంబంగా తెలుసు. తూర్పుగోదావరి, కృష్ణా, నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాలలో తాత్కాలికోద్యోగులను ఎంపికచేయడం జరిగింది. సెలక్షన్‌కు నిర్ణయించబడిన గడువును నవంబరు నుండి జనవరికి పొడిగించాలని, తాత్కాలికోద్యోగులను పర్మనెంటు చేయాలని ఆయన తెలియజేశారు.

"కవర్లు జేబులోనా, చేతిపెట్టెలోనా పెట్టుకుంటాడని వేనుచూశాను. ఏం చేస్తున్నారని అడిగాను. పరుగు రాజధానిలో అందజేయాల్సి వుందని ఆయన జవాబిచ్చారు. దక్షిణ కొరియా కేంద్ర గూఢచారి వ్యవస్థ అధికారులు అమెరికా ప్రభుత్వ అధికారుల వద్ద వలుకుబడి సంపాదించేందుకుగాను దౌత్య కార్యాలయ సిబ్బందికి సహకరిస్తేనే కూడా గమనించాను".

"అమెరికన్ నాయకులను ముఖ్యంగా కాంగ్రెసు సభ్యులను లోబరచుకోవడానికి కొన్నియ్యడానికి పథకాలు రూపొందించబడ్డాయి"

కాంగ్రెసు సభ్యులు ఇలా రకరకాలుగా లంచాలు పుచ్చుకుంటున్నారంటూ చేయబడిన ఆరోపణలపై క్షుణ్ణమయిన దర్యాప్తును అమోదించే విషయమై కాంగ్రెసు వచ్చే నెలలో నిర్ణయం చేస్తుంది.

కాంగ్రెసు ప్రముఖులు లంచాలిచ్చి ఘనంగా వారికి విందులు, వినోదాలు ఏర్పాటు చేయించినట్టు చెప్పబడుతున్న పార్క్ టాంగ్‌సన్ అనే కొరియన్ వర్తకుని ప్రస్తావనగల ఒక లేఖను తమ రాయబారి తమకు చూపినట్టు కూడా శ్రీ శీ చెప్పారు. అది దక్షిణ కొరియా అధ్యక్షుని స్వదస్తూరీలో వున్నదేనన్నారు.

"పోయాడండి. పూర్తి సహకారం పార్క్ టాంగ్—నన్ను క్షమించండి" అని అందులో వ్రాయబడినట్టు చెప్పడించారు.

వెంకటాపురంలో సెటిల్మెంట్ కార్యాలయం

కొత్తగూడెం, డిశంబరు 19: సమాజాలాలాకాలు (కొత్తగా భూమి సెటిల్మెంటు కార్యాలయాన్ని వెంకటాపురంలో ప్రారంభించారు. డిప్యూటీ కలెక్టరు సౌదాగాం సెటిల్మెంట్ అధికారిగా శ్రీ సి. నారాయణ నియమించబడినారు. ఒక తహశీల్దారు, ఇద్దరు డిప్యూటీ తహశీల్దార్లు, 20మంది యు. డి. ఎల్. డి. క్లర్కులు, 28 మంది అటెండర్లు, రికార్డులు కలిసి మొత్తం 66 మంది సిబ్బందితో ఈ కార్యాలయం తెరవబడింది.

సెటిల్మెంటు పని త్వరలో తెలుగులు యిపుడు సుదీర్ఘపరుచుండని శ్రీ సి. నారాయణ చెప్పారు.

(స్వ. వి.)

పట్టాలు తప్పిన గూడ్సువాగను

వెల్దుర్తి, డిసెంబర్ 20: ఇక్కడకు 10 కిలోమీటర్ల దూరంలో గల బోగోల.—దోణాచలం రైల్వేస్టేషన్లమధ్య వెల్దుర్తి నుండి దోణాచలం వెళ్లే నం. 805 గూడ్సుబండి వాగను ఒకటి పట్టాలు తప్పింది.

ఈ అంతరాయం వల్ల 17 వ తేదీ ఉదయం దోణాచలం పోవలసిన రైళ్లకు ఆరుగంటలు ఆలస్యమైంది. ప్రయాణీకులు బస్సులో పయాణం చెయ్యవలసి వచ్చింది.

రైల్వే అస్తికి ఎక్కువ నష్టం వాటిల్లలేదు అధికారులు వెంటనే రైలు మార్గాన్ని సరిచేశారు.

స్వ. వి.

నగర వార్తలు

నగరంలోని వార్తా పత్రికల సిబ్బంది హైదరాబాద్ జిల్లా కేంద్ర సహకారబాంకు రు. 2,58,280 రూపాయల మేరకు మంజూరు చేసిన రుణాలను బాంకు వర్సస్ ఎస్‌వార్తి శ్రీ సి. నరసింహారెడ్డి మంగళవారం పంపిణీ చేస్తారు. విశాల హైదరాబాద్ వార్తా పత్రికా సిబ్బంది హక్కుల సంఘం అధ్యక్షుడు సాయంత్రం 5—30 గంటలకు సంఘ కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమానికి బాంకు కార్యదర్శి శ్రీ రామకృష్ణారెడ్డి హాజరవుతారు. శ్రీ బి. నాగేశ్వరరావు సభకు అధ్యక్షత వహిస్తారు.

★

లాల్ బహదూర్ స్టేడియంలో జరుగుతున్న తంతి, తపాల ఉద్యోగుల అథ్లెటిక్ క్రీడలు ఈ రోజుతో ముగుస్తాయి. సాయంత్రం 5 గంటలకు రాష్ట్ర ప్రభుత్వ ఆంతరంగిక కార్యదర్శి శ్రీ ఎం. వి. నారాయణ రావు విజేతలకు బహుమతులు పంచి పెడతారు. టెలి కమ్యూనికేషన్స్ జనరల్ మేనేజరు శ్రీ వి. కామేశ్వరరావు సభకు అధ్యక్షత వహిస్తారు.

★ ★ ★

గోషామహల్ స్టేడియంలో జరుగుతున్న 16వ రాష్ట్ర పోలీసు క్రీడోత్సవాలు మంగళవారంతో ముగుస్తాయి.

★ ★ ★

విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ వై. బి. చవాన్ రేపు ఉదయం 10.35 కు ఢిల్లీ నుంచి రాజధానికి విమానంలో వస్తున్నారు. 11.05 కు బెంగుళూరు వెడతారు. మళ్లీ తిరుగు ప్రయాణంలో సాయంత్రం 7 గంటలకు వచ్చి 7.30 కి ఢిల్లీ వెడతారు.

ఇంధన వాయువు రవాణావినియోగం

ప్రణాళికా సంఘం సలహా

న్యూఢిల్లీ, డిసెంబరు 20: బొంబాయి తీరం ప్రాంతాలలో ఇంకా దేశంలోని ఇతర ప్రాంతాలు ఉత్పత్తి అయ్యే అదనపు ఇంధన వాయువు రవాణా, వినియోగం నిమిత్తం స్వల్ప, దీర్ఘకాలిక పథకాలను రూపొందించడానికి ఉన్నతస్థాయి సంస్థ ఏర్పాటు చేయాలని ప్రణాళికా సంఘం సూచించింది

1976 ఆఖరుకు దేశంలో 2328.8 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఇంధన వాయువును ఉత్పత్తి చేయవచ్చని పరిశీలనలో తేలినట్టు ప్రణాళిక సంఘం పేర్కొంది. చమురు, ఇంధనవాయువు అభివృద్ధి సమీప ఉన్నత స్థాయిలో సాగుతున్నదనీ, రాబోయే కొద్ది సంవత్సరాలలో ఇంధన వాయువు ఉత్పత్తి బాగా పెరుగుతుంది.

ఈ ఉన్నత స్థాయి సంఘం తీర ప్రాంతపు చమురు, ఇంధన వాయువుల ఎరువులు, సెట్రో—కెమికల్ పరిశ్రమలకు ఉపయోగించే అవకాశాలకూడా పరిశీలించాలని ప్రణాళికా సంఘం కోరింది. సద్యోదర్పత్తి, పరిశ్రమల, నివాస ప్రదేశాల అవసరాలకు వాడాలని చేసే ఆలోచనలు కూడా ఆ సంఘం క్రమగుణపరచవలసి వుంటుంది.

జాతి ప్రగతిలో కార్మికుల బాధ్యత

బి.ఎన్.టి.యు.సి. సభలో శ్రీ వెంకటస్వామి ప్రసంగం

హైదరాబాదు, డిసెంబరు 20: జాతీయ ప్రగతికి దోహదం చేయడంలో కార్మికుల బాధ్యతగొప్పదని కేంద్రసహకార మరియు ఉపమంత్రి శ్రీ జె. వెంకటస్వామి జాతీయ కార్మిక కాంగ్రెసు అధ్యక్షుడు 16 రాష్ట్రాలకు జరిగిన పెద్ద సమావేశంలో చెప్పారు. 20 సూత్రాల కార్యక్రమం అమలు బలపరిచేందుకు, కార్మికుల స్థితిగతి బాగుచేసి లప్పటికీ పేరోకాదని పక్షాల చేశారు. పరిశ్రమల యాజమాన్యంలో కార్మికులు పాల్గొంటేనే పారిశ్రామిక శాంతి నెలకొనగలదని తెలిపారు.

చేనేతశాఖామంత్రి శ్రీ కేశవులు మాట్లాడుతూ స్వాతంత్ర్యహితులు, దీక్షాబద్ధులు అయిన నాయకులు మాత్రమే దేశాభివృద్ధికి, పారిశ్రామిక రంగంలో శాంతికి దోహదం చేయగలరని చెప్పారు.

కార్మికమంత్రి శ్రీ అంజయ్య మాట్లాడుతూ 20 సూత్రాల కార్యక్రమం అధారంగా కార్మికుల క్షేమం మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం పెక్కు శాసనాలు తీసుకురావాలని సంకల్పించిందన్నారు.

కార్మికులను నేరుగా యజమానులపై జరిగిన చర్య కొనబడగలదని హెచ్చరించారు. కార్మికుల శాంతియుత పద్ధతులద్వారా వివాదాలు పరిష్కరించుకోవాలి కోరారు.

ఎం. ఎల్. ఏ. శ్రీ బి. తుక్కర్ అదితర వారు.

గ్రామాల్లో ఆరోగ్యసదనాలు: వైద్యులకు భావే సలహా

పౌనార్, డిశంబరు 20 దేశంలోని గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళి అక్కడ ప్రజలకు వైద్య సౌకర్యాలను కల్పించవలసిందిగా 'ఆరోగ్య సదనాలు' నెలకొల్పాలని ఆచార్య వినోబా భావే వైద్యులకు సూచించారు.

ఆయన ఇక్కడ ఆటంబోగాలపై ఏర్పాటైన ఆరవ జాతీయ సమావేశాన్ని ప్రారంభోత్సవం చేస్తూ వైద్యులు 'యోగ' సాధారణంగా పనిచేయాలని, వైద్యులు 'యోగి'ల ప్రవర్తించి పోతే ఆతడిని 'రోగి'గా భావించవలసి ఉంటుందని చెప్పారు.

ఆయన వివిధ వైద్యవిధానాలను గురించి మాట్లాడుతూ లోగో వైద్య డి నుండి సాధ్యమైనంత మేరకు ఆరోగ్యవంతులుగా ఆశిస్తాడని, వీటిలోని ఉన్నతమైన జబ్బు నయం కావలసినదే అతడి లక్ష్యమని తెల్పారు.

దేశంలో మళ్ళీ మలేరియా తలెత్తిన విషయాన్ని గురించి ప్రస్తావిస్తూ ఆయన ఏం చేసినా చాలకుండా దండుమాదిరి కనబడిన తెలివి లేటులు రేపటి దినమల్ చ్చాడని హెచ్చరిస్తూ అన్నారు. పేదవారికి పిప్పి కాపరం లోపించడం, గొప్పవారికి తిండికుక్కలకు దేవ్యాధులు రావడానికి ముఖ కారణమని, ధనికులు తమ మలినే బలవర్థకమైన ఆహారాన్ని పేదలతోనే కలపకుంటే తగాలు కావని ఆయన తెల్పారు.

ప్రారంభంలో మాజీ కేంద్ర ఆరోగ్య మంత్రి, ఆహ్వాన సంఘాధ్యక్షురాలు డాక్టర్ సుశీలా నయ్యర్ స్వాగతవచనాలు పలుకుతూ వ్యాధుల రాకుండా జరగకుండేటట్లు అవసరాన్ని గూర్చి నొక్కి చెప్పారు.

నాయకులు సమావేశం ఆధ్యక్షులు నవాబ్‌ఖాన్ అధ్యక్షత వహించారు.

పథకాలు తప్పిన గూడ్సువాగను

ఈ అంతరాయం వల్ల 17 వ తేదీ ఉదయం దోణాచలం పోవలసిన రైళ్లకు ఆరుగంటలు ఆలస్యమైంది. ప్రయాణీకులు బస్సులో పయాణం చెయ్యవలసి వచ్చింది.

రైల్వే అస్తికి ఎక్కువ నష్టం వాటిల్లలేదు అధికారులు వెంటనే రైలు మార్గాన్ని సరిచేశారు.

స్వ. వి.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు :—

రాజా—శాంతి, కమల్, శోభన్, అలంకార్, శృంగార లీల— వెంకటేశ, రీగల్, చిత్రాలి, సుందరి మరోపేర:—జనంత్, రాజేశ్వర్, ప్రేమలీలలు— దీపక్ ప్రచండవీరుడు—మీరా, అంజలి. దేవుడే గెలిచాడు—ప్రభాత్, ఆజంతా, తూర్పు పడమర— సంగం, సెలెక్ట్, భలేదొంగలు— సుదర్శన్ 35 మొనగాడు—జగత్ చదువు సంస్కారం— శారద, అమెరికా అమ్మాయి— సుదర్శన్

ముఖ్యమంత్రి వరద సహాయ నిధికి వాడవాడల నుంచి అందిన విరాళాలు

హైదరాబాదు, డిసెంబరు 20 : ముఖ్యమంత్రి వరద సహాయ నిధికి 18—వతేదీకి మొత్తం రూ. 34,57,970—83 అందాయి. 16, 17 18 తేదీలలో అందిన కొన్ని మొత్తాలు :

మెడికల్ ఆఫీసర్ ఇ. ఎస్. ఐ. ఆసుపత్రి, హర్కాపూర్, రు. 110. యువజనకాంగ్రెస్ సంస వారాయణపూర్, నల్గొండ జిల్లా రు. 216. శ్రీ పి. పరమేశ్వరరావు, సీనియర్ అడ్వకేట్, సుప్రీంకోర్టు, సీనియర్ లాయర్, ఆంధ్రప్రదేశ్ కొత్త ఢిల్లీ, రు. 1, 101. శ్రీ ఎ. ప్రభాత్ కుమార్, ప్రిన్సిపాల్, యు. యు. ఆర్ట్సు కళాశాల, జోగిపేట రు. 550. ప్రసిడెంట్, జ్యోతిజగ్ కాలనీ యువజన క్లబ్, రు. 370. శ్రీ కె. గోపాలనాయుడు (ఎం. ఎల్. ఏ. పగిరి) రు. 1.116 ప్రసిడెంట్, యాకుత్ పురా సహకారస్టోర్సు మహిళ సూపర్ బజార్, యాకుత్ పురా రు. 5000. శ్రీ పి. రామచంద్ర పార్య, లింగం కల్లి, హైదరాబాదు రు. 200 శ్రీ పి. శాంత కుమార్, ప్రొప్రైటర్, శాంతి మహల్ టాకీస్, తాండూరు—థియోటరు సిబ్బంది రు. 26.

ప్రెసిడెంట్, రిక్రియేషన్ క్లబ్, పైన్ తియాంజీ, హైదరాబాదు రు. 235 శ్రీ ఎమ్. వి. రమణ్, డ్రగ్ కంట్రోలు అధికారి, హైదరాబాదు సిబ్బంది తరపున రు. 755. శ్రీ టి. కృష్ణారెడ్డి (ఎమ్. ఎల్. ఏ.) రు. 8,589—10. శ్రీ ఎస్. వెంకటయ్య ఎం. ఎల్. ఏ. రు. 300, శ్రీ చిట్టిబోయిన వీరప్ప యాదవ్, ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ యాదవ మహాసభ రు. 125. విజాబాదు జిల్లా గజెటెడ్ అధికారులు నాన్ గజెటెడ్ అధికారులు, వల్లభ తరగతి ఉద్యోగులు (ఒకరోజు వేతనం) రు. 71,000 ప్రెసిడెంట్ విజాబాద్ మర్చెంట్ సంఘం, విజాబాదు రు. 10,033, ప్రెసిడెంట్ విజాబాద్ కండసారి తయారు దరుల సంఘం విజాబాదు, రు, 9,000 పర్సన్ ఇన్‌చార్జి, విజాబాదు సహకార చక్కెర ఫ్యాక్టరీ, విజాబాదు, రు, 8,000, ఎక్సైజ్ కాంట్రాక్టర్ విజాబాదు జిల్లా రు. 6, 617, గ్రామాధికారులు, విజాబాదు జిల్లా రు. 5, 541. విజాబాద్ గిడల్ జనరల్ మర్చెంట్స్ సంఘం, విజాబాదు రు. 1116. విజాబాద్ గిడ్ అయిరిడీలర్స్ సంఘం, రు. 1, 500 మర్చంట్ సంఘం, విజాబాదు జిల్లా రు. 5,500 క్లాత్ మర్చంట్ సంఘం, విజాబాదు రు. 1, 151. విజాబాదు తాలూకా దుకధర దుకాణం డీలర్లు రు. 1,016. ఆర్మూరు తాలూకా ప్రజలు రు. 9,667. లయన్స్ క్లబ్, బన్స్‌వాడ, విజాబాదు జిల్లా రు. 555. చర్చి ఆఫ్ సౌత్ ఇండియా విజాబాదు రు. 225. విజాబాదు జిల్లా ప్రజలు రు. 1,423. 25. శ్రీ జి. మధుసూధన రెడ్డి ప్రెసిడెంట్, ఆర్మూరు సహకార భూమిలేఖా బ్యాంకు రు. 139.90 శ్రీ జి. మధు సూదనరెడ్డి, ప్రెసిడెంట్ ఆర్మూరు సహకార భూమిలేఖా బ్యాంకు సొసాయిటీ డైరెక్టర్ ఆంధ్ర ఉద్యోగుల ఒకరోజు జీతం, రు. 283. పేపర్ మిల్సు అశోక్ నగర్, హైదరాబాదు శ్రీ జి. మధుసూధన్ రెడ్డి, ప్రెసిడెంట్, బాదు రు. 50,000. శ్రీ ఎస్. లక్ష్మణ్ ఆర్మూరు సహకార బ్యాంకు (ఆర్మూరు చారి, సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ అర్కాలజీ సహకార వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు) రు. మ్యూజియం ఉద్యోగుల సహకార పరపతిసంఘం 500. కోటిక, (ఆర్మూరు తాలూకా (సంఘం తరపున) రు. 101, శ్రీ ఎస్. ఎస్. గ్రామసుతు రు. 116. శ్రీ ఎ. గంగారాం జయప్రకాశ్ వాలాయుణ అండ్ బ్రదర్స్, గాంధీరోడ్, ఆర్మూరు రు. 500.

శ్రీ ఎ. రాజేశ్వర్, చైర్మన్ ఆర్మూరు సహకార మార్కెటింగ్ సంఘం, ఆర్మూరు రు. 101. గ్రామ పంచాయితీల సిబ్బంది పంచాయితీ సమితి ఆర్మూరు (ఒకరోజు జీతం) రు. 351. శ్రీ ఎ. రాజ్యేశ్వరరావు, ఆర్మూరు రు. 505, కేబీ యూత్ క్లబ్, ఆర్మూరు. రు. 275. 61, పాబజ్‌వారా కోడ గ్రామసులు, ఆర్మూరు తాలూకా, రు. 501, వెలుపూర్ గ్రామ సర్పంచ్ ఆర్మూరు తాలూకా, రు. 1500 లయన్స్ క్లబ్, ఆర్మూరు, రు. 301. శ్రీ ఆర్. డి. పటేల్ బీడీ ఫాక్టరీ ఆర్మూరు రు. 101. శ్రీ ఉమర్ ఖాజీ నూర్ మహమ్మద్, ఆర్మూరు రు. 101. మెసర్స్ దేశాయ్ బ్రదర్స్ ఆర్మూరు. రు. 101. సి. జె. పటేల్ అండ్ కో., బీడీ ఫాక్టరీ ఆర్మూరు రు.151, శ్రీ టి. చంద్రశేఖరయ్య ఆర్మూరు రు.101. బ్రకమ్ బీడీ వర్క్స్, ఆర్మూరు రు. 201. జానకంపేట గ్రామస్థులు, ఆర్మూరు తాలూకా రు. 216. శ్రీ జి. గంగారామ్, చైర్మన్, మార్కెట్ కమిటీ ఆర్మూరు రు. 116. గ్రామ సర్పంచ్ ఉపేనగర్, రు. 116. సర్పంచ్ పలగోట కలాన్, ఆర్మూరు తాలూకా, రు. 100. గ్రామసర్పంచ్ పోతన్నూరు ఆర్మూరు తాలూకా రు. 100. సర్పంచ్ ఖుర్దు రు. 101. సర్పంచ్ న్యావనంది రు. 316. వాడి గ్రామస్థులు, రు. 101. దేవదాసు శర్మ, సర్పంచ్, ఆర్మూరు రు. 1, 111. సంతనారాయణ రెడ్డి గ్రామస్థులు ఆర్మూరు తాలూకా, రు. 116. మహేంద్ర గ్రామస్థులు,—ఆర్మూరు తాలూకా, రు. 116. కొమ్మన పల్లి గ్రామస్థులు, ఆర్మూరు తాలూకా, రు. 116. దేగాన్ సర్పంచ్ గ్రామస్థులు రు. 1, 016. జడ్. పి. సి. యస్. విద్యా సంఘం, ఆర్మూరు రు. 150 చేపూర్ గ్రామస్థులు, ఆర్మూరు తాలూకా, రూ. 516. తాల్వాడ గ్రామస్థులు, ఆర్మూరు తాలూకా, రు. 101. గంగారెడ్డి కిసాన్ సాగర్ గ్రామస్థులు రు. 116, లోకేశ్వర్ గ్రామసర్పంచ్ రు. 116. నికల్ పూర్ గ్రామ సర్పంచ్ రు. 116, వెంకటాపురం గ్రామ సర్పంచ్, రైతులు రు. 200. శ్రీ ఎ. గంగారామ్ అండ్ జయప్రకాశ్ ఆర్మూరు, రు. 500. పాలెం సర్పంచ్ ఆర్మూరు తాలూకా రు. 416 క్రిష్ణ యింజనీర్స్, నవత్ నగర్, హైదరాబాదు రు. 12,000. ప్రిన్సిపాల్ న్యూ గవర్నమెంట్ కాలేజి, కైరతాబాద్ హైదరాబాదు రు. 1228—50. శ్రీ పి. కె. రామయ్య కంట్రాక్టర్ జమ్మల మడుగు, కడప జిల్లా రు. 10, 116 శ్రీ కె. ఆర్. సర్వారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్, బోర్డ్ ఆఫ్ రెవిన్యూ హైదరాబాదు, రు. 116. శ్రీ పి. సీతారామశర్మ ఐ. ఎస్. టి. యు. సి. (దక్షిణమధ్య రైల్వే ఉద్యోగుల సంఘం సికింద్రాబాదు తరపున రు. 1,001 శ్రీ ఎస్. ఎస్. సోమాని, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆంధ్ర ఉద్యోగుల ఒకరోజు జీతం, రు. 283. పేపర్ మిల్సు అశోక్ నగర్, హైదరాబాదు శ్రీ జి. మధుసూధన్ రెడ్డి, ప్రెసిడెంట్, బాదు రు. 50,000. శ్రీ ఎస్. లక్ష్మణ్ ఆర్మూరు సహకార బ్యాంకు (ఆర్మూరు చారి, సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ అర్కాలజీ సహకార వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు) రు. మ్యూజియం ఉద్యోగుల సహకార పరపతిసంఘం 500. కోటిక, (ఆర్మూరు తాలూకా (సంఘం తరపున) రు. 101, శ్రీ ఎస్. ఎస్. మాథుర్ డైరెక్టర్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తరపున రు. 1600. ఉస్మానియా వైద్యకళాశాల అధికారులు, సిబ్బంది రు. 1, 918. టి. బి. ఆసుపత్రి (అధికారులు, సిబ్బంది) ఎర్రమంజిల్ రు. 754. జ్వర ఆసుపత్రి, అధికారులు, సిబ్బంది, రు. 398. నిలోఫర్ ఆసుపత్రి, అధికారులు సిబ్బంది రు. 780. ఇ. ఎస్. ఐ. ఆసుపత్రి అధికారులు, సిబ్బంది రు. 351. ఎస్. హెచ్. టి. ఒ. అధికారులు, సిబ్బంది రు. 161, ఉస్మానియా జనరల్ ఆసుపత్రి, అధికారులు, సిబ్బంది, రు. 11,116. రాష్ట్ర టి. బి. సెంటర్, అధికారులు, సిబ్బంది, హైదరాబాదు రు. 429.58.

శ్రీ కె. సోమేశ్వరరావు, ప్రొప్రైటర్, శ్రీ సాయిబాబ కెమికల్ ఇండస్ట్రీస్, నవత్ నగర్ రు. 58. శ్రీ డి. ఎస్. వర్మ, ఐ. ఎ. ఎస్. కమిషనర్ అండ్ లేబర్ రు. 60, కార్యదర్శి వ్యవసాయ మార్కెట్ సంఘం, ఎల్లారెడ్డి రు. 84, ది యంగ్‌మెన్స్ సాంస్కృతిక సంఘం, దోర్నకల్ రు. 205., అధ్యక్షుడు పద్మశాలి యువకుల సంఘం, చెట్టుపల్లి రామన్నపేట తాలూకా రు. 51.21, శ్రీ ఎస్. మోహన్‌సింగ్ ముఖ్యమంత్రి ప్రైవేటు సెక్రటరీ కొలిపాక సీయస్, బొంబాయి తరపున రు. 101, శ్రీ భగవత్ పాటిల్, అదాయంగ్రమ్ సంస్థారు, తిలక్‌నగర్, హైదరాబాదు రు. 100, శ్రీ కిరణదేవి లాయిదను, (గోవిందరావుపేట గ్రామస్థుల తరపున) ములుగు తాలూకా, వరంగల్ జిల్లా రు. 1051, శ్రీ ఆర్. ఎస్. సి. సోడియా, ప్రిన్సిపాల్, సహకార శిక్షణ. కళాశాల, రాజేంద్రనగర్, హైదరాబాదు (సిబ్బంది శిక్షణాధికారుల తరపున (రు. 575.)

రు. 8 వేలు విరాళం

కర్నూలు, డిసెంబరు 19 : ఇక్కడి ప్రభుత్వ ముద్రణాలయంలో పని చేసే 600 మంది ఈరోజు నోవర్‌టైమ్ పని చేసి, ఆరోజు వచ్చే రు. 8000—లను ముఖ్యమంత్రి వరదనిధికి సంపుతున్నట్లు సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. భాస్కర్‌రెడ్డి ప్రకటించారు.

పెద్యోల్లుకు లాలు, తెగల కమీషనరుగా శ్రీ శిశిర్ కుమార్ నియామకం

న్యూఢిల్లీ, డిసెంబర్ 20: ప్రముఖ సంఘ సేవకుడు, కార్యకర్తలయిన శ్రీ శిశిర్ కుమార్ పెద్యోల్లు కులాలు, పెద్యోల్లు తెగల కమీషనరుగా నియమించ బడ్డారు. శ్రీ కుమార్ ఈ పదవీ బాధ్యతలను స్వీకరించారు.

మిర్యాలగూడలో యువకులు స్థానిక "మిని రిక్రియేషన్ క్లబ్" ఏర్పాటుచేసుకున్నారు. సిబ్బన్నవారు క్లబ్ సభ్యులు. కూర్చున్నవారు కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు వకుమార్, పాండురంగారావు, కృష్ణ, కృష్ణశాస్త్రి, సాయిబాబా, సంపూర్ణ, సురేష్, కనీసర్, పి. మధు.

జానపదుల హృదయాలను దోచుకున్న రామాయణం: యువభారతి సభలో ప్రసంగాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 20: వేదాలు, ప్రస్థానత్రయం, తరువాత రామాయణ భారత భాగవతాలు పవిత్రగ్రంథాలని చిన్నప్పుడు మాట. కాని జానపదులకు రామాయణమే అత్యంత పవిత్ర గ్రంథం. వనవాసం చేసిన కాలంలో శ్రీ సీతారాములు గోదావరి తటాన చాలాకాలం గడిపారు. గోదావరి గుండెల్లో ఆ ఇరువురి కథల నెన్నిటినో దాచుకుంది. దాని ప్రవాహపు గలగల ధ్వనిలో తెలుగు జానపదులకు ఆ సీతారాముల కథలే వినిపిస్తాయి అని యువభారతి ఏర్పాటుచేసిన "రామాయణ సుధాలహరి" 4వ కార్యక్రమంలో ఆదివారం సాయంత్రం ప్రసంగిస్తూ డా. బి. రామరాజు తెలియచేశారు.

జానపదులకు తెలిసినంతగా రామాయణం గురించి పండితులకు తెలియదు. వారు రామాయణ గాథలను అందలి వివిధ ఘట్టాలను పాటలుగా పాడుకుంటూ ఆనందించి తరిస్తారు. కేవలం సీతమ్మ గురించి పాడుకునే పాటలే వందలు. మగబిడ్డ పుడితే "రామా లాలి మేఘ శ్యామా లాలి, తామరసాదళనయినా దశరథ తనయా లాలి" అని, ఆడబిడ్డ పుడితే "లాలి బంగరు బొమ్మ, లాలి ముద్దులగుమ్మ, లాలిసీతమ్మ" అని మన ఆంధ్రవరుల్ధులు జోలపాడటం పరిపాటి. సీతమ్మ గడియ, సీతారాముల వసంతలీల, వామనగుంటలాట. మున్నగునవి మన స్త్రీలు పాడుకోడం పరిపాటి. వాటికి సీతారాములపై అంతటిభక్తి అని శ్రీ రాజా తెలుగు జానపద సాహిత్యంలో రామాయణ గాథలు పెక్కింటిని సోదాహరణంగా వివరించి జానపద రామాయణాల వైశిష్ట్యం తెలియ చేశారు.

తెలుగు రామాయణాలు గూర్చి కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి ప్రసంగిస్తూ గోనబుద్ధారెడ్డి రచించిన రంగనాథ రామాయణం లోని తెలుగు రామాయణం అన్నారు. ఇది ద్విపదకావ్యమని, తరువాత మార్గపద్ధతిలో వచ్చింది భాస్కర రామాయణమని చెప్పారు. తెలుగులో అయ్యలరాజు రామభద్రుడు 'రామాభ్యుదయం', కట్టాసరద రాజు 'వరదరాజ రామాయణం' రఘునాథ రాయలు, రఘునాథ రామాయణం కూచి మంచి తిమ్మకవి 'అచ్చ తెలుగు రామాయణం', గోపీనాథం వెంకటపతి 'గోపీనాథ రామాయణం' వావిలకొలను సుబ్బారావు 'వాసుదాస రామాయణం, దానిపైన 'మందరం' అనే వ్యాఖ్య, జనమంచి శేషాద్రిశర్మ, 'శ్రీమద్రామాయణం', 'ధర్మసార రామాయణం, తాడేపల్లి వెంకటప్పయ్యశాస్త్రి 'రామకథామృతము' శ్రీ పాద కృష్ణమూర్తిశాస్త్రి 'శ్రీకృష్ణ రామాయణం', శీలం సుభద్ర 'సుభద్రా రామాయణం, చేబ్రోలు సరస్వతి 'సరస్వతీ రామాయణం', మానికొండ సత్యనారాయణ, 'మానికొండ రామాయణం, చిల్లర యోగానందకవి 'యోగానంద రామాయణం, తంగిరాల జగన్నాథ శర్మ 'జగన్నాథ రామాయణం, కొత్తపల్లి అచ్చయ్య 'దాశరథీ విలాసం, విశ్వనాథ సత్యనారాయణ 'శ్రీమద్రామాయణ కల్పవృక్షం అనుపేర్లతో రామకథను పలు రకాల కల్పనలతో రచించారని అన్నారు. 'మొల్ల రామాయణం మరొకటి, తిక్కన రచించిన నిర్వచనోత్తర రామాయణం, కంకంటి పాపరాజు రచించిన 'ఉత్తర రామాయణం' కూడా ఉన్నాయన్నారు.

ఇవిగాక గోస్వామి తులసీదాసు రామాయణానికి, కంబరామాయణానికిఅనువాదాలు, ఎన్నో వచ్చాయని, వస్తున్నాయని ఆయన చెప్పారు. ఆయాకవుల రచనలలో కొన్ని ఉదాహరణలు వినిపించి వాటి ప్రాశస్త్యాన్ని రసస్ఫూర్తిని వివరించారు.

ఈ సందర్భంగా యువభారతి వెలువరించిన 'కాళిదాసు కవితా వైభవం 'సూరదాసు కవితా వైభవం' అను గ్రంథాలను ఇ. వి. రాంరెడ్డి ఆవిష్కరించి ప్రసంగిస్తూ రామాయణం చరిత్రాసమం, కల్పనా అనే మీమాంస ఉందన్నారు. వైష్ణవ సంప్రదాయం విస్తృతమయాకనే రామ, కృష్ణులు అవతార పురుషులుగా గుర్తింపబడ్డారని భావిస్తున్నామన్నారు. అవతారాలు జె. బి. ఎస్. హాల్డేన్ పరిణామవాదాన్ని నిరూపిస్తున్నాయన్నారు.

'రామాయణ సుధాలహరి' అను గ్రంథాన్ని శ్రీ గొల్లపూడి వేంకట రామశాస్త్రి ఆవిష్కరించారు. రాముడు విష్ణువు అవతారం అని భావిస్తానని చెప్పారు. ఢిల్లీలో యువభారతి శాఖ నారంభించి అక్కడి 50 వేల మంది తెలుగువారికి ఇలాంటి కార్యక్రమాల ద్వారా తెలుగు సాహిత్య వైశిష్ట్యం తెలుసుకునే అవకాశం కల్పించాలని సభలో ఇచ్చారు. ఆవిష్కరించిన 3 గ్రంథాలను గురించి శ్రీ జి. వి. సుబ్రమణ్యం పరిచయవాక్యాలు పలికారు.

డా. పుల్లెల రామచంద్రుడు సభకు అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ దేశ ప్రజలకు ఏ కావ్యం ఎల్లకాలం ప్రభావితంచేస్తుందో అలాంటి కావ్యం మహాకావ్యంగా పరిగణించబడుతుందన్నారు.

శ్రీ సుధాసబాబు ప్రస్తావనతో సభ ప్రారంభమైంది. యువభారతి కార్యకలాపాలను దాని అధ్యక్షుడు శ్రీ భరిదెంటి కృష్ణమూర్తి వివరించారు. శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

చమురుధర పెంపువల్ల భారత్‌కు గట్టి దెబ్బ: మాలవీయ వ్యాఖ్య

బెంగుళూరు, డిసెంబరు 19 : చమురు ధర పెంపుదలవల్ల తమకు గట్టి దెబ్బ తగిలినట్లు భారత్ భావిస్తున్నదని, పెట్రోలియం మంత్రి శ్రీ కె. డి. మాలవ్యా నే డిక్కడ చెప్పారు.

జయంట్స్ ఇంటర్ నేషనల్ సంస్థ మూడవ వార్షిక మహాసభలో ప్రసంగిస్తూ, చమురుధర పెంచడానికి నిశ్చయించుకుని ఓపెక్ సభ్య దేశాలు మన సమ్మతిని అడిగినట్లయితే మేము కోరాలని ఆయన అన్నారు. కాని పెట్రోలు ధర పెంపుదల వల్ల భారత్‌కు గట్టి దెబ్బతగులుతున్నదని తెలిసినందుకే మన భావాలను వారికి తెలియచేస్తామని ఆయన పేర్కొన్నారు.

పెట్రోలియం ధర పెంపుదలపై ఓపెక్ సభ్య దేశాలలో అభిప్రాయ భేదాలున్నాయి. తాము వ్యాఖ్యానించాలిగింద్దేమీలేదని ఆయన అన్నారు.

ప్రభుత్వ అభిప్రాయం

చమురును దిగుమతి చేసుకొనే వర్ధమాన దేశాల ప్రయోజనాలను పరిరక్షించడానికి ఓపెక్ ప్రత్యేక చర్యలు తీసుకోకపోతే, చమురు ధరల పెంపుదల భారత ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయగలదని పదేపదే హెచ్చరికలను మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఇందుకు కొన్ని చర్యలను గురించి భారత్‌లో ఓపెక్ దేశాలు చర్చించాయని, కొన్ని నిర్ణయాలు జరిగాయని ఆయన అన్నారు.

చమురు ధర పెంపుపై తాంజానియా వ్యాఖ్యానించడానికి ఈ నిర్ణయాల వివరాలకోసం ఎదురు చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

'సి. పి. ఐ. మాటలకు అర్థాలే వేరులే'

న్యూఢిల్లీ, డిసెంబరు 19 : మితవాద కమ్యూనిస్టుపార్టి ఉపయోగించే 'సామ్రాజ్యవాద వ్యతిరేకులు, అభివృద్ధి నిరోధకులు, పాసిస్టు వ్యతిరేకులు, పాసిజిస్టులు' అన్న పదాలకు అర్థాలను వివరిస్తూ కొందరు మేధావులు నిన్న ఇక్కడ ఒక ప్రకటన చేశారు. ఆ అర్థాలు అవి :

"సామ్రాజ్యవాద వ్యతిరేకులు" అంటే 1942లో బ్రిటిష్‌వారికి తోడ్పడిన వారు, "పాసిస్టు వ్యతిరేకులు" అంటే 1967లో జనసంఘంతో కలిసి మిశ్రమ ప్రభుత్వాల్లో పాల్గొన్నవారు. "అభివృద్ధి నిరోధకులు" అంటే శ్రీ రాజేశ్వరరావు కీర్తి రోజులలో చేసిన పనులు ఒకటి చెప్పడం, దాని మీద ఇతరుల అభిప్రాయాలు (ఇంప్రెషన్) కోసం ఎదురు చూడడం, ఆ తరువాత స్థిరమైన నిర్ణయం తీసుకోవడం చేసేవారు. "సమతిష్ఠ" అంటే ప్రకటనలను గురించి, శ్రమజీవులను గురించి మాట్లాడుతూ, పనీ చెయ్యకుండా, సంపాదన శక్తుండా, శ్రమజీవుల కష్టంపై బతికేవారు.

మితవాద కమ్యూనిస్టు పార్టీ అనాజా పనులాన్ని వివరిస్తూ, సమంటుపునకు ప్రచురిస్తే తమలాంటి మేధావులు అజా తాజాగా విషయాలు తెలుసుకొనగలుగుతారని ప్రకటనకర్తలు పేర్కొన్నారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల సంఘం తాత్కాలిక అధ్యక్షుడు ప్రొఫెసర్ దేవేంద్రకుమార్, విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల కాంగ్రెస్ కన్వీనరు ప్రొఫెసర్ పురుషోత్తమలాల్ గోయల్ పత్రికలకు ఈ ప్రకటనపై సంతకాలు చేశారు.

సమితి సిబ్బంది పింఛన్ నిధి వర్ధమాన దేశాలకు బదిలీకై సిఫార్సు

ఐక్యరాజ్యసమితి, డిసెంబరు 19 : ప్రస్తుతం అంతర్జాతీయ కంపెనీలలో పెట్టుబడి పెట్టబడిన ఐక్యరాజ్యసమితి సిబ్బంది పింఛన్ నిధిని వర్ధమాన దేశాలకు బదిలీ చేయాలని సమితి బడ్జెట్ విషయాల సంఘం కోరింది.

బడ్జెట్ విషయాల సంఘం ఆదివారం నిన్న రాత్రి జరిగింది. అంతర్జాతీయ కంపెనీలలో సమితి నిధిని పెట్టబడి పెట్టడం సమితి లక్ష్యాలకు విరుద్ధమని శ్యామా చేసిన ప్రతిపాదనను సంఘం ఆమోదించింది.

సమితి సంస్థలన్నింటికీ సంబంధించిన ఈ నిధి వనరులను ఉపయోగించుకోవడానికి న్యూయార్క్‌లోని వర్ధమాన దేశాల నిధి వర్ధమాన దేశాలకు బదిలీ చేయాలని ప్రయత్నిస్తున్నాయి.

అంతర్జాతీయ కంపెనీల బాటాలలో పెట్టబడి పెట్టబడిన నిధులను, మరక్షిత నిధులను లాభసాటి అయిన వరతులపై వర్ధమాన దేశాలలో మేలుగా పెట్టబడి పెట్టబడేటట్లు చూడాలసిందిగా ఈ సంఘం సమితి ప్రధాన కార్యదర్శి కుర్ట్ వాల్డ్‌హెయిమ్‌ను కోరుతూ తీర్మానం చేసింది. ఈ తీర్మానం సమితి సర్వసభ్యనిధి వద్దకు సమర్పించబడుతుంది.

అయితే నిధి నిర్వాహకులు ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించవచ్చునని భావించబడుతున్నది. ఈ నిధి అమ్ముడుపోని కొద్ది డాలర్లకు పైగా ఉంటూండడం నిధికి సన్నిహితులయిన వారిలో పెట్టుబడి ఇది ఇంత డబ్బుతో గురించిన వత్తిడి కలుగక పాశ్చాత్య దేశాలు ఈ సిఫారసును తిరస్కరించడానికి యావచ్ఛక్తితో కృషి చేస్తాయని భావించబడుతున్నది.

ఢిల్లీకి బెంగాల్ నాయకుల రాక

న్యూఢిల్లీ, డిసెంబరు 20: కేంద్ర నాయకులతో చర్చలకు నలుగురు పశ్చిమబెంగాల్ నాయకులు ఆదివారం యిక్కడకు వచ్చారు. వారిలో పి. సి. సి. అధ్యక్షులు శ్రీ అరుణ్ కుమార్ మైత్రా, పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ నూరుల్ ఇస్లామ్, రాష్ట్ర మంత్రులు డా. జాయినాల్ అబేదిన్, శ్రీ తరుణ్‌కాంతిఘోష్, శ్రీ ఫణిభూషణ్ వౌదతి వున్నారు.

సమితి సమావేశం వాయిదా

సమితి సర్వసభ్యసమితి నిన్న మూడోరోజు వచ్చే మంగళవారంలో సమావేశపరిచేందుకు నిర్ణయించబడినప్పటికీ, ఆర్థిక సంబంధమయిన అభ్యర్థనలు చాలా ఉన్నందున సమావేశం కనీసం మంగళ లేదా బుధవారం జరుగుతుందని.

కాగా ప్రపంచ ఆర్థిక పరిస్థితిని గురించి చర్చించడానికి సమితి సర్వ ప్రతినిధి సభను వచ్చే మార్చిలో తిరిగి సమావేశపర్చాలని వర్ధమాన దేశాలు వచ్చేవారం కోరనున్నవని సమితికి సంబంధించిన వర్గాలు తెలిపారు.

సమితిలో మొత్తం నూరు వర్ధమాన దేశాలున్నాయి. సమితి సభ్యత్వంలో అయిదు మూడింట రెండు వంతులు ఉంటుంది. సర్వ ప్రతినిధి సభను తిరిగి సమావేశపరచడానికి పిలుగా ప్రస్తుతానికి నిరాహారం మాత్రమే ప్రకటించాలని, వాయిదా వేయరాదని గత వారం ఈ దేశాలు అభిప్రాయపడుతున్నాయి.

వేమరాజు భానుమూర్తికి పద్మ విభూషణ అవార్డుకు సిఫార్సు

జలంధర్, డిసెంబరు 20: తెలుగు రచయిత శ్రీ వేమరాజు భానుమూర్తి కి పద్మభూషణ అవార్డు బహూకరించాలని పంజాబు సాహిత్య సమితి సమాజం ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. సిక్కుల మత గ్రంథమైన 'ఆది (గ్రంథాన్ని' (గురుగ్రంథ సాహెబ్) శ్రీ భానుమూర్తి తెలుగులిపిలో వ్రాసినందుకు ఈ సిఫార్సు జరిగింది.

అంతేగాక శ్రీ భానుమూర్తి యొక్క ఉత్తమ సాహితీ సృష్టికి పరిణామ సూచకంగా గౌరవ డాక్టరేట్‌ను బహూకరించవలసిందిగా గూడా ఈ మండలి గురునానక్‌దేవ్ విశ్వవిద్యాలయాన్ని కోరింది.

ఢిల్లీలో మంత్రి వరదరాజన్ మీడియా సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 20: కేంద్ర పర్యాటక శాఖ మంత్రి వరదరాజన్ ఇక్కడ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. ఆ సమావేశంలో ఆయన చెప్పిన విషయాలు ఆయన మాటలలోనే ఇవి :

పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఫలితాలు ఇస్తున్నాయి. 1976 జనవరి నుంచి అక్టోబరు వరకు 1,227 ఆపరేషన్లు జరిగాయని, అస్పత్రికి చెందిన సంక్షేమ సంఘం బహుమతుల పెట్టాన్ని సమీకరించింది అని ఆయన తెలియచేశారు.

కుటుంబ నియంత్రణకు ప్రోత్సాహకరంగా వున్నందున ఈ పథకం ఇంకా కొనసాగిస్తున్నట్లు, సహకార కుమారి జాజిక్రిష్ణ మూర్తి నిర్ణయించారు. ఈ పథకానికి రూ. 500 చొప్పున వ్యయం.

మార్కెట్ కమిటీ

కడప కేంద్రంగా 14 మంది సభ్యులతో ఒకప్రధానమైన మార్కెట్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

ఈ కమిటీ అధ్యక్షుడు శ్రీ మండ్ల సుధాకరరెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. వెంకటసుబ్బారెడ్డి. (స్వ. వి.)

పల్లినూనె బియ్యం ధరలు తేజీ; మిరప, బెల్లం తగ్గుముఖం

హైదరాబాదులో పసుపు కొమ్ముల ధర నిలకడగా వున్నది

ఉలిపాయల ధర రు. 85, ధనియాలు రు.840, చింతపండు (గింజ లేని రకం) రు. 480

బెల్లం ధర హైదరాబాదులో రు. 240 నుంచి రు. 200 లకు (తాడేపల్లి గూడెం రకం) రు.185 నుంచి రు. 176 లకు మెదక్ రకం) రు.205 నుంచి 185లకు (నిజామాబాద్ రకం) పడిపోయింది. నిజామాబాదులో మొటి రకం ధర రు. 183—75 నుంచి రు. 150—75 లకు, రెండవ రకం ధర రు. 179—25 నుంచి రు. 140.75 లకు పడిపోయింది.

నూనెలు : హైదరాబాదులో పల్లి (వేరుశనగ) నూనె ధర రు. 730 నుంచి రు. 750 లకు పెరిగింది. ఆముదం ధర రు. 590 నుంచి రు. 610 లకు పెరిగింది. నువ్వుల నూనె ధర రు. 900 నుంచి రు. 940 లకు పెరిగింది.

నిజామాబాదు వద్ద మిచ్చులు ధర రు. 88 నుంచి రు. 91 లకు పెరిగింది. అక్కుల్లు ధర నిలకడగా వున్నది.

బియ్యం: హైదరాబాదులో కిలికి మొదటి రకంధర రు. 5 రెండవ రకం ధర రు. 7 పెరిగింది. మసూరి ధర రు. 6, రు. 12 చొప్పున పెరిగింది. అవగా రు. 227 నుంచి రు. 233 లకు, రు. 220 నుంచి రు. 232 లకు పెరిగింది.

జొన్న: హైదరాబాదుల తెల్లజొన్న ధర రు. 175 నుంచి రు. 177 లకు పెరిగింది. పసుపురంగు జొన్న ధర రు. 118 నుంచి రు. 115 లకు తగ్గింది. నిజామాబాదువద్ద తెల్లజొన్న ధర రు. 183 నుంచి రు. 178 లకు తగ్గింది.

సజ్జ: హైదరాబాదు మార్కెట్‌లో ఇంచు మించు నిలకడగా రు 1(9 వున్నది.

గోధుమ హైదరాబాదు మార్కెట్‌లో బన్సిధర రు. 220 నుంచి రు. 210లకు షర్బతి ధర రు. 205 నుంచి రు. 200లకు తగ్గింది.

కాయధాన్యాలు: కందుల ధర హైదరాబాదు రు.165 వున్నది. నిజామాబాదులో రు.160—25 నుంచి రు. 168 లకు పెరిగింది వరంగల్లులో రు. 155 నుంచి రు. 160 లకు పెరిగింది.

హైదరాబాదులో మినుముల ధర రు 225 వున్నది.

పెసలు ధర హైదరాబాదులో రు.170, వరంగల్లులో రు.141 వున్నది. నిజామాబాదులో రు. 160 నుంచి రు 139 లకు పడిపోయింది.

శనగలు ధర హైదరాబాదులో రు. 150 వున్నది. నిజామాబాదులో రు. 140 నుంచి రు. 123 లకు వరంగల్లులో రు. 152 నుంచి రు. 146 లకు పడిపోయింది.

నూనె విత్తులు : హైదరాబాదులో వేరుశనగ ధర రు. 240 నుంచి రు 260 లకు, వరంగల్లులో రు. 254 నుంచి రు. 273 లకు పెరిగింది.

ఆముదపు విత్తుల ధర హైదరాబాదులో రు. 256 నుంచి రు. 264 కు పెరిగింది.

నువ్వుల ధర హైదరాబాదులో రు. 480 నుంచి రు. 400 కు, వరంగల్లులో రు. 430 నుంచి రు. 419 లకు తగ్గింది.